# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

# పదమూడవ కాండము

[ తెలుగు ]

## ترجمة معاني القرآن الكريم - الجزء 13

[اللغة التلغو ]

రబువ జాలియాత్

الجاليات بالربوة


అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: ـ إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430



islamhouse.com

13

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

قَالَ رَسُوۡلُ اللّٰہ: خَیۡرُکُمۡ مَنۡ تَعَلَّمَ الۡقُرۡآنَ وَ عَلَّمَہٗ' (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను
అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు'' (బుఖారీ)

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

# పదమూడవ భాగం - వమా ఉబ్రిఉ

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ ముక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

ప్రకాశకులు :

## ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

Contact Address :
**MOULANA ABDUL SALAM UMRI**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
**Phone : 94407 24403**

13

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

قَالَ رُسُوۡلُ اللّٰه: خَيۡرُكُمۡ مَنۡ تَعَلَّمَ الۡقُرۡآنَ وَ عَلَّمَه‘ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్ను
అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు'' (బుఖారీ)

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం
# పదమూడవ భాగం - వమా ఉబర్రిఉ

ఇందులో ఖుర్ఆన్తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్ పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కాముకర్రమహ్ సౌదీ అరబ్లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

ప్రకాశకులు :


## ఇ దా ర ఫి క్రె ఆ ఖి ర త్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు



Contact Address :
**MOULANA ABDUL SALAM UMRI**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
**Phone : 94407 24403**

53-68 వాక్యాల అనువాదం

(53) నేను నా మనస్సును నిర్దోషత్వాన్ని చాటుకోవటం లేదు. నిస్సందేహంగా మనస్సు చెడుకే ప్రేరేపిస్తూ ఉంటుంది. నా ప్రభువు కరుణించిన వారిని తప్ప. నిస్సందేహంగా నా ప్రభువు క్షమించేవాడూ, కరుణించేవాడూను. (54) రాజు ఇలా అన్నాడు ''అతనిని నా వద్దకు తీసుకురండి. నేను అతన్ని నా కోసం ప్రత్యేకించుకుంటాను. యూసుఫ్ అతనితో మాట్లాడినపుడు అతను ఇలా అన్నాడు. ''ఈనాడు మీకు మా వద్ద గౌరవ ప్రదమైన స్థానం ఉంది. మీరు విశ్వసనీయులు'' (55) యూసుఫ్ ఇలా అన్నాడు ''దేశంలోని ధాన్యాగారాల బాధ్యత నాకు అప్పగించండి. వాటిని నేను రక్షించగలను. దానికి తగిన జ్ఞానం నాకు ఉంది'' (56) ఈ విధంగా మేము ఆ భూభాగం పై యూసుఫ్ కొరకు అధికార మార్గాన్ని సుగమం చేసాము. ఎక్కడ కోరితే అక్కడ ఉండేవారు. మేము కోరిన వారికి మా కారుణ్యం ప్రసాదిస్తాము. సజ్జనుల ప్రతిఫలం మేము వృధాచేయము. (57) విశ్వసించి భయభక్తులతో వ్యవహరించేవారికి పరలోక ప్రతిఫలమే ఎంతో ఉత్తమమయినది. (58) యూసుఫ్ సోదరులు ఈజిప్టుకు వచ్చారు. అతని సమక్షంలో హాజరయ్యారు. అతను వారిని గుర్తుపట్టాడు. కాని వారు అతన్ని గుర్తుపట్టలేదు. (59) తరువాత అతను వారి సామాను సిద్ధం చేయించి, వారు బయలు దేరుతుండగా వారితో ఇలా అన్నాడు. ''మీ మారు సోదరుడ్ని నా వద్దకు తీసుకురండి. నేను ఎలా కొలపాత్రను నింపి ఇస్తున్నానో, అతిధులను ఎంత చక్కగా సత్కరిస్తున్నానో మీరు చూడటం లేదా ! (60) ఒక వేళ మీరు అతన్ని తీసుకురాకపోతే, మీకు నా వద్ద ధాన్యం లభించదు. మీరు నా దరిదాపులకు కూడా రాకండి. (61) వారు ఇలా అన్నారు. ''తండ్రిగారు అతన్ని పంపేలా మేము ప్రయత్నిస్తాము. తప్పకుండా చేస్తాము'' (62) యూసుఫ్ తన నౌకర్లకు ఇలా సంజ్ఞ చేసాడు. ''వారు ధాన్యానికి బదులుగా ఇచ్చిన సొమ్మును మెల్లగా వాళ్ళ సామానులోనే పెట్టేయండి.'' వారు ఇంటికి చేరి, తిరిగి పొందిన తమ సొమ్మును గుర్తిస్తారనీ, తిరిగి రానూ రావచ్చుననీ. (63) వారు తమ తండ్రి వద్దకు పోయి ఇలా అన్నారు. ''నాన్నా ! ఇక ముందు మనకు ధాన్యమివ్వటానికి తిరస్కరించారు. అందువల్ల ధాన్యం తెచ్చేందుకు మీరు మా తమ్ముణ్ణి మాతో పాటూ పంపండి. అతన్ని రక్షించే బాధ్యత

وَمَآ أُبَرِّئُ نَفْسِيٓ ۚ إِنَّ ٱلنَّفْسَ لَأَمَّارَةٌۢ بِٱلسُّوٓءِ
إِلَّا مَا رَحِمَ رَبِّيٓ ۚ إِنَّ رَبِّي غَفُورٌ رَّحِيمٌ ﴿٥٣﴾ وَقَالَ
ٱلْمَلِكُ ٱئْتُونِي بِهِۦٓ أَسْتَخْلِصْهُ لِنَفْسِي ۖ فَلَمَّا كَلَّمَهُۥ
قَالَ إِنَّكَ ٱلْيَوْمَ لَدَيْنَا مَكِينٌ أَمِينٌ ﴿٥٤﴾ قَالَ
ٱجْعَلْنِي عَلَىٰ خَزَآئِنِ ٱلْأَرْضِ ۖ إِنِّي حَفِيظٌ عَلِيمٌ ﴿٥٥﴾
وَكَذَٰلِكَ مَكَّنَّا لِيُوسُفَ فِي ٱلْأَرْضِ يَتَبَوَّأُ مِنْهَا
حَيْثُ يَشَآءُ ۚ نُصِيبُ بِرَحْمَتِنَا مَن نَّشَآءُ ۖ وَلَا نُضِيعُ
أَجْرَ ٱلْمُحْسِنِينَ ﴿٥٦﴾ وَلَأَجْرُ ٱلْـَٔاخِرَةِ خَيْرٌ لِّلَّذِينَ
ءَامَنُوا۟ وَكَانُوا۟ يَتَّقُونَ ﴿٥٧﴾ وَجَآءَ إِخْوَةُ يُوسُفَ
فَدَخَلُوا۟ عَلَيْهِ فَعَرَفَهُمْ وَهُمْ لَهُۥ مُنكِرُونَ ﴿٥٨﴾ وَلَمَّا
جَهَّزَهُم بِجَهَازِهِمْ قَالَ ٱئْتُونِي بِأَخٍ لَّكُم مِّنْ
أَبِيكُمْ ۚ أَلَا تَرَوْنَ أَنِّيٓ أُوفِي ٱلْكَيْلَ وَأَنَا۠ خَيْرُ
ٱلْمُنزِلِينَ ﴿٥٩﴾ فَإِن لَّمْ تَأْتُونِي بِهِۦ فَلَا كَيْلَ لَكُمْ
عِندِي وَلَا تَقْرَبُونِ ﴿٦٠﴾ قَالُوا۟ سَنُرَٰوِدُ عَنْهُ
أَبَاهُ وَإِنَّا لَفَٰعِلُونَ ﴿٦١﴾ وَقَالَ لِفِتْيَٰنِهِ ٱجْعَلُوا۟
بِضَٰعَتَهُمْ فِي رِحَالِهِمْ لَعَلَّهُمْ يَعْرِفُونَهَآ إِذَا ٱنقَلَبُوٓا۟
إِلَىٰٓ أَهْلِهِمْ لَعَلَّهُمْ يَرْجِعُونَ ﴿٦٢﴾ فَلَمَّا رَجَعُوٓا۟
إِلَىٰٓ أَبِيهِمْ قَالُوا۟ يَٰٓأَبَانَا مُنِعَ مِنَّا ٱلْكَيْلُ فَأَرْسِلْ
مَعَنَآ أَخَانَا نَكْتَلْ وَإِنَّا لَهُۥ لَحَٰفِظُونَ

۝ قَالَ هَلْ
اٰمَنُكُمْ عَلَيْهِ اِلَّا كَمَآ اَمِنْتُكُمْ عَلٰٓى اَخِيْهِ مِنْ قَبْلُ ؕ
فَاللّٰهُ خَيْرٌ حِفْظًا ۪ وَّهُوَ اَرْحَمُ الرّٰحِمِيْنَ ۝ وَلَمَّا
فَتَحُوْا مَتَاعَهُمْ وَجَدُوْا بِضَاعَتَهُمْ رُدَّتْ اِلَيْهِمْ ؕ
قَالُوْا يٰٓاَبَانَا مَا نَبْغِيْ ؕ هٰذِهٖ بِضَاعَتُنَا رُدَّتْ اِلَيْنَا ۚ
وَنَمِيْرُ اَهْلَنَا وَنَحْفَظُ اَخَانَا وَنَزْدَادُ كَيْلَ بَعِيْرٍ ؕ
ذٰلِكَ كَيْلٌ يَّسِيْرٌ ۝ قَالَ لَنْ اُرْسِلَهٗ مَعَكُمْ حَتّٰى
تُؤْتُوْنِ مَوْثِقًا مِّنَ اللّٰهِ لَتَاْتُنَّنِيْ بِهٖٓ اِلَّآ اَنْ
يُّحَاطَ بِكُمْ ۚ فَلَمَّآ اٰتَوْهُ مَوْثِقَهُمْ قَالَ اللّٰهُ عَلٰى
مَا نَقُوْلُ وَكِيْلٌ ۝ وَقَالَ يٰبَنِيَّ لَا تَدْخُلُوْا
مِنْ بَابٍ وَّاحِدٍ وَّادْخُلُوْا مِنْ اَبْوَابٍ مُّتَفَرِّقَةٍ ؕ
وَمَآ اُغْنِيْ عَنْكُمْ مِّنَ اللّٰهِ مِنْ شَيْءٍ ؕ اِنِ الْحُكْمُ اِلَّا
لِلّٰهِ ؕ عَلَيْهِ تَوَكَّلْتُ ۚ وَعَلَيْهِ فَلْيَتَوَكَّلِ الْمُتَوَكِّلُوْنَ ۝
وَلَمَّا دَخَلُوْا مِنْ حَيْثُ اَمَرَهُمْ اَبُوْهُمْ ؕ مَا كَانَ
يُغْنِيْ عَنْهُمْ مِّنَ اللّٰهِ مِنْ شَيْءٍ اِلَّا حَاجَةً فِيْ
نَفْسِ يَعْقُوْبَ قَضٰىهَا ؕ وَاِنَّهٗ لَذُوْ عِلْمٍ لِّمَا عَلَّمْنٰهُ
وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُوْنَ ۝ ع

మాది. (64) తండ్రి ఇలా అన్నాడు. ''నేను అతని విషయంలో మిమ్మల్ని ఇంతకు ముందు అతని సోదరుని విషయంలో నమ్మినట్లుగానే నమ్మాలా ? అల్లాహ్‌యే ఉత్తమ రక్షకుడు. ఆయనే అందరికంటే అధికంగా కరుణించేవాడు. (65) తరువాత వారు తమ సంచులు విప్పగా, వారి సొమ్ము వారికి తిరిగి ఇవ్వబడినట్లు గమనించారు. అది చూచి వారు ఇలా అరిచారు. ''నాన్నా ! మనకింకేం కావాలి. చూడండి. ! మన సొమ్ము కూడా మనకు తిరిగి ఇవ్వబడింది. కనుక ఇక మేము వెళతాము. మా భార్యాబిడ్డల కొరకు ఆహార పదార్థాల్ని తీసుకు వస్తాము. మా సోదరున్ని కాపాడుతాము. అదనంగా ఒక ఒంటె మోసేబరువు ధాన్యాన్ని కూడా తీసుకు వస్తాము. ఇంత ధాన్యం తేలికగా లభిస్తుంది. (66) వారి తండ్రి ఇలా అన్నాడు. నేను అతన్ని మీ వెంట ఎంత మాత్రం పంపను. అతన్ని తప్పకుండా తిరిగి నా వద్దకు తీసుకు వస్తామని అల్లాహ్ పై ప్రమాణం చేస్తే తప్ప. మీరు దోపిడీకి గురయితే అది వేరే విషయం. వారు అతని ముందు ప్రమాణం చేసినప్పుడు అతను ఇలా అన్నాడు. ''చూడండి ! మన ఈ మాటలను అల్లాహ్ గమనిస్తున్నాడు.'' (67) అతను ఇలా అన్నాడు. ''కుమారులారా ! ఒకే ద్వారం గుండా ప్రవేశించకండి వివిధ ద్వారాల ద్వారా ప్రవేశించండి. కాని నేను అల్లాహ్ సంకల్పం నుండి మిమ్మల్ని కాపాడలేను. ఆయన ఆజ్ఞ తప్ప మరెవరిది చెల్లదు. ఆయన్నే నేను నమ్ముకున్నాను. నమ్మదలచుకున్నవారు ఆయన్నే నమ్ముకోవాలి. (68) వారు తమ తండ్రి ఆజ్ఞానుసారం ప్రవేశించినపుడు, అతని ఈ ముందు జాగ్రత్త చర్య అల్లాహ్ సంకల్పం ముందు దేనికీ పనికి రాకుండా పోయింది. యాఖూబ్ తన మనస్సులో ఉన్న సందేహాన్ని నివృత్తి చేసుకోవటానికి తన కృషి తాను చేసాడు. నిస్సందేహంగా అతన్ని మేము నేర్పిన విద్య వల్ల జ్ఞాని అయ్యాడు. కాని చాలా మంది యదార్థాన్ని ఎరుగరు.

**వాక్యాల సంబంధం :-**

వెనుకటి వాక్యాల్లో యూసుఫ్ (అ) తన సోదరులతో ఇక ముందు ఆహార ధాన్యాల కొరకు వచ్చినపుడు మీ చిన్న సోదరుడు బిన్ యమీన్ ని కూడా తీసుకురండనీ, లేకపోతే ఆహార ధాన్యాలు లభించవని అన్నారు. యూసుఫ్ సోదరులు బిన్‌యమీన్‌ని తీసుకు వస్తామని వాగ్దానం చేసి వెళ్ళారు. ఇపుడు ఈ వాక్యాల్లో యూసుఫ్ సోదరులు బిన్ యమీన్‌ను కూడా తీసుకువచ్చారు. అతను యూసుఫ్‌కి సొంత తమ్ముడు, యూసుఫ్ అతన్ని తన వద్ద

ఉంచుకోవాలని నిశ్చయించుకున్నాడు. ఒక పథకం ప్రకారం రాజవంశకొలపాత్రను బిన్ యమీన్ సామాన్లలో పెట్టించాడు. ఇంకా ఎవరి వద్ద రాజవంశ కొలపాత్ర దొరికితే అతన్ని బంధించండని ప్రకటించాడు. ఆ తరువాత అందరి సామాన్లు తనిఖీ చేయబడ్డాయి. అయితే బిన్ యమీన్ సామానుల్లో ఆ కొలపాత్ర దొరికింది. బిన్ యమీన్‌ను ఆపడం జరిగింది. అతను తన సోదరుడు యూసుఫ్‌తో హాయిగా ఉండసాగారు.

<u>53-68 వాక్యాల వ్యాఖ్యానం :</u>

53- యూసుఫ్(అ) అల్లాహ్ ముందు తన వినయవిధేయతలను ప్రకటిస్తూ నన్ను నేను నిర్దోషినని చాటుకోవటం లేదని, మనసు చెడు కొరకు ప్రేరేపిస్తూనే ఉంటుందని అయితే అల్లాహ్ కరుణించిన వారు తప్ప అందువల్లే వారు చెడును ఆదేశించరు. నా ప్రభువు క్షమించే వాడనీ, కరుణించేవాడనీ అన్నారు.

54- మహారాజా యూసుఫ్ నిర్దోషి అని తెలియగానే యూసుఫ్‌ని తన వద్దకు తెమ్మని, నేను అతన్ని నా ఆస్థానంలో మంచి గౌరవస్థానాన్ని ఇస్తానని అన్నాడు.

55- ధాన్యాగారం అంటే ఆహార ధాన్యాలు నిలువ చేయబడి ఉండే ప్రదేశం ఒక పరిమాణంలో ఆహార ధాన్యాలను ఖర్చు చేయడం రాబోయే కరువు పరిస్థితులను ఎదుర్కోనే ఏర్పాట్లు చేయడం కోసం వాటి బాధ్యతలు తనకు అప్పగించమని అన్నాడు. సామాన్య పరిస్థితుల్లో ఉన్నత స్థానాలు కోరడం ధర్మం కాదు. అయితే దేశాన్ని, ప్రజలను రక్షించే నిమిత్తం తనలో ఆ యోగ్యత, సమర్ధత ఉందని భావించినపుడు కోరవచ్చును. మహారాజా కోరిక పై ఆ శాఖ బాధ్యతను యూసుఫ్ (అ) స్వీకరించారు. హఫీజ్ అంటే నేను దాన్ని కాపాడుతాను. సరైన విధంగా ఖర్చు చేస్తాను. అలీమ్ అంటే దాన్ని భద్రపరచటం దానికి సంబంధించిన జ్ఞానం గలవాడు.

యూసుఫ్ (అ) వారిని చూడగానే తండ్రి, సోదరుడు అతనికి గుర్తుకొచ్చారు. ఇంటి పరిస్థితులన్నీ వారిని అడిగి తెలుసుకున్నారు. వారు తిరిగి వెళ్ళినపుడు ఇలా అన్నారు. మీ ప్రాంతంలో కరువు వ్యాపించింది. మీరు ఆహార ధాన్యాల కోసం ఈసారి వచ్చినపుడు గుర్తుంచుకోండి బిన్‌యామీన్‌ను తెస్తేనే ఆహార ధాన్యాలు ఇస్తాను అని అన్నారు.

---

69-93 వాక్యాల అనువాదం :-

69- వారు యూసుఫ్ వద్దకు వెళ్ళినపుడు అతను తన సొంత తమ్ముణ్ణి ప్రత్యేకంగా పిలిపించుకున్నాడు. అతనితో ఇలా అన్నాడు : నేనే నీ అన్నయ్యను వారు చేస్తు ఉండిన కుట్రలకు నీవు ఏమాత్రం విచారించకు. 70. తన సోదరుల సామాను బస్తాలను ఎత్తించే ఏర్పాట్లు చేస్తూ, యూసుఫే తన సొంత సోదరుని సామానులో కొలపాత్రను పెట్టాడు. తరువాత ప్రకటించేవాడు ఇలా ప్రకటించాడు. ''జనులారా! యదార్థంగా మీరు దొంగలు.

وَلَمَّا دَخَلُوا
عَلٰى يُوسُفَ اٰوٰٓى اِلَيْهِ اَخَاهُ قَالَ اِنِّيْٓ اَنَا
اَخُوْكَ فَلَا تَبْتَئِسْ بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿٦٩﴾
فَلَمَّا جَهَّزَهُمْ بِجَهَازِهِمْ جَعَلَ السِّقَايَةَ فِيْ
رَحْلِ اَخِيْهِ ثُمَّ اَذَّنَ مُؤَذِّنٌ اَيَّتُهَا الْعِيْرُ اِنَّكُمْ

71. వారు వెనుకకు తిరిగి ఇలా అడిగారు ''మీదేమయినా
పోయిందా? 72. ఇలా అన్నారు ''రాజుగారి పాత్ర పోయింది
దానిని తెచ్చిన వారికి ఒంటె బరువు ధాన్యం బహుమానంగా
లభిస్తుంది ఆ బాధ్యత నాది''. 73. ఆ సోదరులు ఇలా
అన్నారు ''అల్లాహ్ పై ప్రమాణం! మీకు బాగా తెలుసు. మేము
ఈ దేశంలో సంక్షోభం సృష్టించటానికి రాలేదు మేము
దొంగతనాలు చేసే వాళ్ళము కాము''. 74. వారు ఇలా
అన్నారు ''సరే మీమాట అసత్యమని తేలితే అప్పుడు అతని
శిక్ష ఏమిటి? 75. వారు ఇలా అన్నారు ''వాడి శిక్ష, ఎవడి
సామానులో అది దొరుకుతుందో అతడే తనకు శిక్షగా బానిసై
ఉండాలి. ఈ విధంగానే మేము దుర్మార్గులను శిక్షిస్తాము.
76. అప్పుడు యూసుఫ్ తన సొంత సోదరుని సంచి వెతికే
ముందు ఇతర సోదరుల సంచులను వెతకటం ప్రారంభించాడు
తరువాత తన సోదరుని సంచి నుండి పోయిన వస్తువును
బయటకు తీసాడు. ఈ విధంగా మేము యూసుఫ్‌కు
మాయుక్తి ద్వారా సహాయం చేశాము. రాజధర్మం ప్రకారం
తన సోదరున్ని బంధించటం అతనికి తగదు. ఒక వేళ
అల్లాహ్‌యే అలా కోరితే తప్ప. మేము కోరిన వారికి ఉన్నత
స్థానాలు ప్రసాదిస్తాము. జ్ఞానులందరినీ మించిన జ్ఞాని ఒకడు
ఉన్నాడు. 77. సోదరులు ఇలా అన్నారు. ''ఇతడు ఒక వేళ
దొంగతనం చేస్తే ఇతని సోదరుడు కూడా దొంగతనం చేసి
ఉన్నాడు''. యూసుఫ్ వారి మాటలను విని తన భావాలను
అణచి వేశాడు. నిజాన్ని వారిముందు బహిర్గతం చేయలేదు.
అయితే మనసులో మాత్రం ఇలా అనుకున్నాడు. ''మీరు
చాలా దుర్మార్గులు నాపై మీరు మోపుతున్న అపనిందయొక్క
వాస్తవం అల్లాహ్‌కు బాగా తెలుసు. 78. వారు ఇలా
అన్నారు.''ఓ మహారాజా! ఇతని తండ్రి చాలా ముసలివాడు
ఇతనికి బదులు మీరు మాలో ఒకరిని ఉంచుకోండి మేము
మిమ్మల్ని మంచివారుగా భావిస్తున్నాము. 79. యూసుఫ్
ఇలా అన్నాడు అల్లాహ్ రక్షించుగాక ఎవరివద్ద
సామ్ము దొరికిందో అతని తప్ప ఇంకొకరిని మేము
బంధించలేము. ఒక వేళ అలా చేస్తే మేము
దుర్మార్గులమౌతాము. 80. వారు యూసుఫ్ పట్ల నిరాశ
చెంది ఒక మూలకు పోయి పరస్పరం సంప్రదించుకున్నారు.
వారిలో అందరికంటే పెద్దవాడు ఇలా అన్నాడు ''మీ తండ్రి
అల్లాహ్ పేరు మీద మీచేత ప్రమాణం చేయించుకున్న విషయం
మీకు తెలియదా? లోగడ యూసుఫ్ విషయంలో మీరు

لَسٰرِقُوْنَ ۝ قَالُوْا وَاَقْبَلُوْا عَلَيْهِمْ مَّاذَا تَفْقِدُوْنَ ۝
قَالُوْا نَفْقِدُ صُوَاعَ الْمَلِكِ وَلِمَنْ جَآءَ بِهٖ حِمْلُ بَعِيْرٍ
وَّاَنَا بِهٖ زَعِيْمٌ ۝ قَالُوْا تَاللّٰهِ لَقَدْ عَلِمْتُمْ مَّا جِئْنَا
لِنُفْسِدَ فِى الْاَرْضِ وَمَا كُنَّا سٰرِقِيْنَ ۝ قَالُوْا
فَمَا جَزَآؤُهٗۤ اِنْ كُنْتُمْ كٰذِبِيْنَ ۝ قَالُوْا جَزَآؤُهٗ
مَنْ وُّجِدَ فِىْ رَحْلِهٖ فَهُوَ جَزَآؤُهٗ ؕ كَذٰلِكَ
نَجْزِى الظّٰلِمِيْنَ ۝ فَبَدَاَ بِاَوْعِيَتِهِمْ قَبْلَ وِعَآءِ
اَخِيْهِ ثُمَّ اسْتَخْرَجَهَا مِنْ وِّعَآءِ اَخِيْهِ ؕ كَذٰلِكَ
كِدْنَا لِيُوْسُفَ ؕ مَا كَانَ لِيَاْخُذَ اَخَاهُ فِىْ دِيْنِ
الْمَلِكِ اِلَّاۤ اَنْ يَّشَآءَ اللّٰهُ ؕ نَرْفَعُ دَرَجٰتٍ مَّنْ
نَّشَآءُ ؕ وَفَوْقَ كُلِّ ذِىْ عِلْمٍ عَلِيْمٌ ۝ قَالُوْۤا اِنْ يَّسْرِقْ
فَقَدْ سَرَقَ اَخٌ لَّهٗ مِنْ قَبْلُ ۚ فَاَسَرَّهَا يُوْسُفُ
فِىْ نَفْسِهٖ وَلَمْ يُبْدِهَا لَهُمْ ۚ قَالَ اَنْتُمْ شَرٌّ
مَّكَانًا ۚ وَاللّٰهُ اَعْلَمُ بِمَا تَصِفُوْنَ ۝ قَالُوْا يٰۤاَيُّهَا
الْعَزِيْزُ اِنَّ لَهٗۤ اَبًا شَيْخًا كَبِيْرًا فَخُذْ اَحَدَنَا
مَكَانَهٗ ۚ اِنَّا نَرٰٮكَ مِنَ الْمُحْسِنِيْنَ ۝ قَالَ مَعَاذَ
اللّٰهِ اَنْ نَّاْخُذَ اِلَّا مَنْ وَّجَدْنَا مَتَاعَنَا عِنْدَهٗۤ ۙ
اِنَّاۤ اِذًا لَّظٰلِمُوْنَ ۝ فَلَمَّا اسْتَيْـَٔسُوْا مِنْهُ خَلَصُوْا
نَجِيًّا ؕ قَالَ كَبِيْرُهُمْ اَلَمْ تَعْلَمُوْۤا اَنَّ اَبَاكُمْ
قَدْ اَخَذَ عَلَيْكُمْ مَّوْثِقًا مِّنَ اللّٰهِ وَمِنْ قَبْلُ
مَا فَرَّطْتُّمْ فِىْ يُوْسُفَ ۚ فَلَنْ اَبْرَحَ الْاَرْضَ
حَتّٰى يَاْذَنَ لِىْۤ اَبِىْۤ اَوْ يَحْكُمَ اللّٰهُ لِىْ ۚ وَهُوَ خَيْرُ
الْحٰكِمِيْنَ ۝ اِرْجِعُوْۤا اِلٰٓى اَبِيْكُمْ فَقُوْلُوْا يٰۤاَبَانَاۤ
اِنَّ ابْنَكَ سَرَقَ ۚ وَمَا شَهِدْنَاۤ اِلَّا بِمَا عَلِمْنَا
وَمَا كُنَّا لِلْغَيْبِ حٰفِظِيْنَ ۝ وَسْـَٔلِ الْقَرْيَةَ الَّتِىْ
كُنَّا فِيْهَا وَالْعِيْرَ الَّتِىْۤ اَقْبَلْنَا فِيْهَا ؕ وَاِنَّا

చేసింది కూడా మీకు తెలుసు. ఇప్పుడు నేను మాత్రం ఇక్కడి నుండి వెళ్ళను. నా తండ్రి నాకు అనుమతించనంతవరకు లేదా అల్లాహ్‌యే నా విషయంలో తీర్పు 81. మీరు వెళ్ళి మీతండ్రితో ఇలా అనండి. ''తండ్రీ! మీకుమారుడు దొంగతనం చేశాడు. మేము అతను దొంగతనం చేస్తూ ఉండగా చూడలేదు మాకు తెలిసిన విషయమే మేము చెబుతున్నాము అగోచర విషయాల్ని మేము చూడలేము కదా! 82. మేము బసచేసిన నగరంలోని వారిని అడిగి మీరు తెలుసుకోండి. మేము కలిసి తిరుగు ప్రయాణం చేసిన బిడారును కనుక్కోండి. నిస్సందేహంగా మేము సత్యమే పలుకుతున్నాము. 83. వారి తండ్రి ఈ గాథను విని ఇలా అన్నాడు ''అసలు మీ దుష్టమనుస్సులు మీ చేత మరొక ఘోరకార్యాన్ని చేయించాయి. సరే సహనం వహిస్తాను. అల్లాహ్ వారందరిని తెచ్చి నాతో కలుపుటజరగవచ్చు కదా! ఆయన సర్వమూ తెలిసినవాడు, వివేకవంతుడూను''. 84. తరువాత అతను వారి వైపు నుండి తన ముఖాన్ని త్రిప్పకొని కూర్చుండిపోయాడు. ''అయ్యో! యూసుఫ్'' అంటూ వాపోయాడు. దుఃఖంతో కృంగి పోయాడు అతని నేత్రాలు తెల్లబడ్డాయి. 85. కొడుకులు ఇలా అన్నారు అల్లాహ్ సాక్షి! మీరు ఒక్క యూసఫ్‌నే జ్ఞాపకం చేసుకుంటూ ఉంటారు. చివరకు అతని పట్ల దుఃఖంతోనే కృంగిపోతారు లేదా మీ ప్రాణాన్ని తీసుకొంటారు. 86. అతను ఇలా అన్నాడు ''నేను నా ఆందోళనను గురించి, నా ఆవేదనను గురించి అల్లాహ్‌కే ఫిర్యాదు చేసుకుంటాను. అల్లాహ్ గురించి నాకు తెలిసినట్లు మీకెవరికీ తెలియదు. 87. కుమారులారా! వెళ్ళి యూసుఫ్ గురించీ అతని సోదరుని గురించీ దర్యాప్తుచేయండి. అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశచెందకండి, ఆయన కారుణ్యంపట్ల కేవలం అవిశ్వాసులే నిరాశచెందుతారు. 88. వారు యూసుఫ్ వద్దకు వెళ్ళి ఇలా విన్నవించుకున్నారు. ఓ మహారాజా! మేము మాకుటుంబము పెద్ద ఆపదకు గురిఅయ్యాము. మేము కొద్ది సొమ్మును మాత్రమే తీసుకొని వచ్చాము. దయచేసి మీరు మాకు ధాన్యాన్ని పూర్తిగా యిప్పించండి. మాకు దానం చేయండి. దానం చేసేవారికి అల్లాహ్ ప్రతిఫలం ప్రసాదిస్తాడు. 89. అతను ఇలా అన్నాడు ''అజ్ఞానంగా మీరు యుసుఫ్ పట్ల అతని సోదరుని పట్ల ఎలాప్రవర్తించారో మీకు తెలుసా? 90. వారు ఉలిక్కి పడి ఆ! నీవు యూసుఫ్‌వా?'' అని అన్నారు. అతను ఇలా అన్నాడు ''అవును నేనే యూసుఫ్‌ను, ఇతడు

لَصٰدِقُوْنَ ۝٨٢ قَالَ بَلْ سَوَّلَتْ لَكُمْ اَنْفُسُكُمْ اَمْرًا ؕ
فَصَبْرٌ جَمِيْلٌ ؕ عَسَى اللّٰهُ اَنْ يَّاْتِيَنِيْ بِهِمْ جَمِيْعًا ؕ
اِنَّهٗ هُوَ الْعَلِيْمُ الْحَكِيْمُ ۝٨٣ وَتَوَلّٰى عَنْهُمْ وَقَالَ
يٰاَسَفٰى عَلٰى يُوْسُفَ وَابْيَضَّتْ عَيْنٰهُ مِنَ الْحُزْنِ
فَهُوَ كَظِيْمٌ ۝٨٤ قَالُوْا تَاللّٰهِ تَفْتَؤُا تَذْكُرُ يُوْسُفَ
حَتّٰى تَكُوْنَ حَرَضًا اَوْ تَكُوْنَ مِنَ الْهٰلِكِيْنَ ۝٨٥
قَالَ اِنَّمَآ اَشْكُوْا بَثِّيْ وَحُزْنِيْٓ اِلَى اللّٰهِ وَاَعْلَمُ مِنَ
اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ۝٨٦ يٰبَنِيَّ اذْهَبُوْا فَتَحَسَّسُوْا مِنْ
يُّوْسُفَ وَاَخِيْهِ وَلَا تَايْـَٔسُوْا مِنْ رَّوْحِ اللّٰهِ ؕ اِنَّهٗ
لَا يَايْـَٔسُ مِنْ رَّوْحِ اللّٰهِ اِلَّا الْقَوْمُ الْكٰفِرُوْنَ ۝٨٧ فَلَمَّا
دَخَلُوْا عَلَيْهِ قَالُوْا يٰٓاَيُّهَا الْعَزِيْزُ مَسَّنَا وَاَهْلَنَا
الضُّرُّ وَجِئْنَا بِبِضَاعَةٍ مُّزْجٰىةٍ فَاَوْفِ لَنَا الْكَيْلَ وَ
تَصَدَّقْ عَلَيْنَا ؕ اِنَّ اللّٰهَ يَجْزِي الْمُتَصَدِّقِيْنَ ۝٨٨
قَالَ هَلْ عَلِمْتُمْ مَّا فَعَلْتُمْ بِيُوْسُفَ وَاَخِيْهِ اِذْ اَنْتُمْ
جٰهِلُوْنَ ۝٨٩ قَالُوْٓا ءَاِنَّكَ لَاَنْتَ يُوْسُفُ ؕ قَالَ اَنَا
يُوْسُفُ وَهٰذَآ اَخِيْ ؗ قَدْ مَنَّ اللّٰهُ عَلَيْنَا ؕ اِنَّهٗ مَنْ
يَّتَّقِ وَيَصْبِرْ فَاِنَّ اللّٰهَ لَا يُضِيْعُ اَجْرَ الْمُحْسِنِيْنَ ۝٩٠
قَالُوْا تَاللّٰهِ لَقَدْ اٰثَرَكَ اللّٰهُ عَلَيْنَا وَاِنْ كُنَّا لَخٰطِـِٕيْنَ ۝٩١

قَالَ لَا تَثْرِيْبَ عَلَيْكُمُ الْيَوْمَ ۚ يَغْفِرُ اللّٰهُ لَكُمْ ۫ وَهُوَ اَرْحَمُ الرّٰحِمِيْنَ ﴿٩٢﴾ اِذْهَبُوْا بِقَمِيْصِيْ هٰذَا فَاَلْقُوْهُ عَلٰى وَجْهِ اَبِيْ يَاْتِ بَصِيْرًا ۚ وَاْتُوْنِيْ بِاَهْلِكُمْ اَجْمَعِيْنَ ﴿٩٣﴾

నా సోదరుడు, మాపై అల్లాహ్ దయచూపాడు. వాస్తవం ఏమిటంటే భయభక్తులతో ఓర్పు వహించే వారి ప్రతిఫలాన్ని అల్లాహ్ వృధా కానివ్వడు. 91. వారు ఇలా అన్నారు. ''అల్లాహ్ సాక్షి! అల్లాహ్ మాకంటే నీకు అధికంగా ఔన్నత్యం ప్రసాదించాడు. నిజంగానే మేము దోషులం. 92. అతను ఇలా అన్నాడు ''ఈనాడు మీపై ఎలాంటి ఆరోపణ లేదు. అల్లాహ్ మిమ్మల్ని క్షమించుగాక. ఆయన అందరికంటే అధికంగా కరుణించేవాడు. 93. ఈ నా చొక్కాను వేసుకొని వెళ్ళండి. నా తండ్రి ముఖంపైవేయండి. ఆయనకు తిరిగి చూపు వస్తుంది మీ కుటుంబసభ్యులందరినీ తీసుకొని నావద్దకు రండి.

---

వెనుకటి వాక్యాల్లో యూసుఫ్ (అ) తన తమ్ముణ్ని తన వద్ద ఉంచుకున్నారు. ఇప్పుడు ఈ వాక్యాల్లో యూసుఫ్ తల్లిదండ్రులు ఈజిప్టు వచ్చారు. అప్పుడు యూసుఫ్ (అ) సింహాసనంపై కూర్చొని ఉన్నారు. అప్పుడు తల్లిదండ్రులు, సోదరులు అతనికి సాష్టాంగ ప్రమాణం చేసారు. బాల్యంలో చూసిన స్వప్నం ఇప్పుడు నెరవేరింది. 69. తరువాత యాఖుబ్ (అ) బినియమీన్ పట్ల శ్రద్ధ చూపేవారు ఎంతో ప్రేమగా చూసుకొనే వారు. అందువల్ల అతని సోదరులు అతని పట్ల కూడా ఈర్ష్యకు గురయ్యారు. ప్రయాణంలో కూడా అతన్ని హింసించి ఉంటారు. ఇవన్నీ బిన్‌యమీన్ తెలిపి ఉంటాడు. అందువల్ల యూసుఫ్ అతన్ని అయిందేదో అయింది ఇప్పుడు ఎటువంటి విచారం లేదు అని ఓదార్చారు. 70. యూసుఫ్ (అ) పథకం ప్రకారం అతని సేవకులు లేదా అతనే బిన్ యమీన్ సంచిలో ఆ పాత్రను పెట్టి ఉంచారు.

72. అంటే రత్నాలు, వజ్రాలు పొదిగివున్న నీళ్ళు త్రాగే పాత్ర. వీరు రాజరక్షక భటులు అయి ఉంటారు వీరే ఆ కప్పు పోయిందని దాన్ని తెచ్చి ఇచ్చే వారికి ఒంటె బరువంత ఆహార ధాన్యాలు ఇవ్వటం జరుగుతుందని ప్రకటించారు. 75. రాజభటులు మీ సంచుల్లో ఆపాత్ర దొరికితే ఏ శిక్ష అని ప్రశ్నించారు. అప్పుడు సోదరులు ''ఎవరివద్ద దొరికితే వారిని మీవద్ద ఉంచుకోండి'' యాఖుబ్ (అ) షరీఅత్‌లో ఈ ఆదేశమే ఉండేది. 76. అయితే ఈజిప్టు చట్టం ప్రకారం దొంగను జైల్లో వేసేవారు. అల్లాహ్ (త) సోదరులే శిక్షను నిర్ణయించేటట్లు పథకం వేశాడు. అందువల్ల సంచుల తనిఖీ కూడా సోదరులనుండి ప్రారంభమైంది. ఈ విధంగా బిన్‌యమీన్ తన సొంత సోదరుని వద్ద గౌరవంగా సుఖంగా ఉన్నారు. జరిగినదంతా అల్లాహ్ ఆజ్ఞాను సారమే జరిగింది. ఆ తరువాత అల్లాహ్ (త) యూసుఫ్‌ని గౌరవించిన విధంగానే ఎవరిని కోరితే వారిని ఉన్నతస్థానాలు ప్రసాదిస్తాడని ఇంకా జ్ఞానంలో ఒకర్నిమించినవారు ఒకరు ఉన్నారనీ తెలియజేశాడు. అయితే హసన్ బస్రీ (ర) ఈ పరంపర అల్లాహ్ వద్దకు వెళ్ళి ఆగిపోతుందని ఎందుకంటే అల్లాహ్ అన్నీ తెలిసిన వాడనీ అల్లాహ్ జ్ఞానం అంతులేనిదని వ్యాఖ్యానించారు. (తైసీరుర్రహ్మాన్) 77. బిన్‌యమీన్ సంచినుండి పాత్రదొరికిన తరువాత అతని సోదరులు ఇది మా పనికాదని మేమువాడిని మంచి వాడుగా భావించేవారమని, అతను దొంగతనం చేస్తే ఆశ్చర్యపడనవసరం లేదని, అంతకుముందు వాడి అన్న కూడా దొంగతనం చేసాడని అన్నారు. ఇది యూసుఫ్‌పై ఒక అపనింద వేయబడింది.

అయితే దీన్ని విని యూసుఫ్ (అ) తన మనసులోనే బాధపడ్డారు ఏమాత్రం బహిర్గతం చేయలేదు. నా పై అసత్యపు అభాండాలు వేస్తున్నారు ఇవన్నీ అల్లాహ్‌కు తెలుసు అని బాధ పడ్డారు. 80. అందరికంటే పెద్ద సోదరునికి విషయాలన్నీ గుర్తుకురాసాగాయి. యూసుఫ్‌ని బావిలో విసిరివెయ్యడం. తండ్రిగారు చింతించి దుఃఖానికి గురికావడం, సోదరుల నిర్ణయం, తండ్రి నచ్చచెప్పడం అందువల్ల తిరిగి వెళ్ళటానికి నిరాకరించాడు. పెద్దవాడు తండ్రిని ఎదుర్కొనే శక్తిలేక తండ్రిగారు ఈ విషయం గురించి విచారించి తనకు వచ్చే అనుజ్ఞ ఇచ్చే వరకు లేదా అల్లాహ్ నా విషయంలో తీర్పు చేయనంతవరకు నేను రాను అని అన్నాడు.

81. తండ్రి వద్దకు వెళ్ళమని, అతనికి జరిగినదంతా వివరించమని బిన్‌యమీన్ పై అభియోగం మోపబడిందని ఆ పాత్ర అతని సంచిలోనుండి దొరికిందని అందువల్లే మేము సాక్ష్యం ఇస్తున్నామని, అయితే మేము అగోచరవిషయాల జ్ఞానం లేనివారమని వాస్తవం ఏమిటో మాకు తెలియదని పెద్దవాడు తన సోదరులతో అన్నాడు. 83. బిన్‌యమీన్ గురించి తెలుసుకున్న తరువాత ఇప్పుడు నాకు సహనం వహించడమే సరైనది అని అన్నారు. ఎందుకంటే యాఖూబ్ దైవప్రవక్త ఇదే అతనికి తగినది అనస్‌బిన్ మాలిక్ ఇలా ఉల్లేఖించారు ''ప్రవక్త (స్) ఇలా బోధించారు. సహనం అంటే మొట్టమొదటి దుఃఖాన్ని మౌనంగా భరించాలి (బుఖారీ, ముస్లిమ్)

కష్టాల్లో ఆప్తులను కోల్పోవడంవల్ల , దుఃఖానికి గురికావడం తప్పుకాదని మనిషి ఏడబొబ్బలు పెటట్టం, బట్టలు చింపుకొని, అనవసరంగా పలకటం సహనానికి నిలకడకు వ్యతిరేకం, నిషిద్ధం. ప్రవక్త (స) తనకుమారుడు ఇబ్రాహీం మరణంపై ఇలా అన్నారు. కళ్ళు అశ్రువులు ప్రవహింపచేస్తాయి. మరియు మనస్సు దుఃఖంతో నిండి ఉంది అయితే అల్లాహ్ ఆగ్రహావేశానికి గురిచేసే ఎటువంటి మాటను మనం పలకము. ఇంకా ఓ ఇబ్రాహీమ్! నీవు మానుండి దూరమయినందుకు దుఃఖిస్తున్నాము. వాక్యంచివర్లో వారిమనస్సు దుఃఖంతో నిండి ఉందని, దాన్ని బహిర్గతం చేసేవారు కారని సూచన ఉంది

85-86. యాఖూబ్ (అ) పరిస్థితి చూసి అతని కుమారులు చాలా చింతించే వారు. రోజురోజుకు అతని పరిస్థితి క్షీణించసాగింది. అప్పుడు అతని కుమారులు యాఖూబ్ -(అ) తో మీరు యూసుఫ్ గురించి ఆలోచిస్తూ మిమ్మల్ని మీరు నాశనం చేసుకుంటారనిపిస్తుంది. అప్పుడు నేను నా దుఃఖాన్ని ఇతరులెవ్వరితో కాక కేవలం అల్లాహ్‌కే తెలియజేసుకుంటున్నాను అని, ఆయన సన్నిధిలో ప్రార్థిస్తున్నానని, ఆయననే మొర పెట్టుకుంటున్నాను అని, యాఖూబ్ (అ) అన్నారు. అందువల్ల నా ఈ పరిస్థితిలో నన్ను వదిలెయ్యండి. నాకు తెలిసినవి మీకు తెలియవు. యూసుఫ్ బ్రతికి ఉన్నాడని నాకు తెలుసు, అతని స్వప్నం సత్యమైనది అల్లాహ్(త) తప్పకుడా మీ ఇద్దరినీ కలుపుతాడని ఆశిస్తున్నాను. సాధారణంగా సహనంతో పాటు పెరుగుతూపోతే మంచిరోజులు దగ్గర పడతాయి. 87. ఆయన తన కుమారులతో ఈజిప్టువెళ్లమని, యూసుఫ్, బిన్‌యామీన్‌ల గురించి ఆచూకీ తెలుకోమని అయితే అల్లాహ్ కారుణ్యం నుండి నిరాశచెందవద్దని, ఎందుకంటే విశ్వాసులు అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశచెందరని అన్నారు.

88-93. ఒక వైపు ఇలా ఉంది. రెండవ వైపు కరువు కాటకాలు తీవ్రతరం అవసాగాయి, ఆ తరువాత సోదరులు ఈజిప్టు వచ్చి యూసుఫ్ (అ) కి కరువుకాటకాల తీవ్రతను తెలిపి ఆహార ధాన్యాలు కోరారు. ఈ పరిస్థితులన్నీచూచి తన సోదరులు తన ముందు అర్థిస్తున్నారని భావించి సోదరప్రేమ కట్టలు త్రెంచుకుంది. అప్పుడు తననుతాను బహిర్గతం చేసుకున్నారు. ఇంకా యూసుఫ్‌కి మీరు ఏం చేసారో గుర్తుందా? అని ప్రశ్నించారు. సోదరులు ఒక్క సారి అదిరిపోయి మహారాజు యూసుఫ్ గురించి ఎందుకు ప్రశ్నిస్తున్నారు అని ఆలోచించి యూసుఫ్‌వైపు వింత చూస్తూ నువ్వేనా యూసుఫ్? అని అన్నారు. ఖుర్‌ఆన్ ఈడ్రామా నంతా రెండు వాక్యాల్లో వివరించింది. ఆనాడు యూసుఫ్ మరణ వార్త ఒక చొక్కాద్వారా ఇవ్వబడింది ఇప్పుడు అతడు సజీవంగా ఉన్నాడనే శుభవార్తకూడా చొక్కాద్వారానే ఇవ్వబడుతుంది. (తర్‌జానుల్ ఖుర్‌ఆన్)

---

**94-111 వాక్యాల అనువాదం: -**

94. ఇక్కడ ఆబిడారు బయలుదేరినప్పుడు, అక్కడ వారి తండ్రి ఇలా అన్నారు. ''నేను యూసుఫ్ సవాసన పొందుతున్నాను. ముసలితనం వల్ల నా మతిచెలించిందని మీరు అనుకోవచ్చు'' 95. అతని ఇంటివారు ఇలా అన్నారు ''అల్లాహ్‌తోడు! మీరు ఇంకా మీ పాతపిచ్చిలోనే పడి ఉన్నారు. 96. తరువాత శుభవార్త నిచ్చువాడు వచ్చి యూసుఫ్ చొక్కాను యాఖూబ్ ముఖంపై వేశాడు. అకస్మాత్తుగా ఆయనకు మళ్ళీ దృష్టి వచ్చింది. అప్పుడు అతను ఇలా అన్నాడు ''నేను మీకు చెప్పలేదా? మీకు తెలియంది అల్లాహ్ తరపునుండి నాకు తెలుసు అని'' 97. అందరూ ఇలా అన్నారు: నాన్నా! మా పాపాలను క్షమించవలసిందిగా మీరు అల్లాహ్‌ను ప్రార్థించండి. మేము నిజంగానే దోషులము. 98. అతను ఇలా అన్నాడు ''మిమ్ములను క్షమించమని నేను నా ప్రభువును అర్థిస్తాను. ఆయన అమితంగా క్షమించేవాడూ, కరుణించేవాడూనూ. 99. తరువాత వారు యూసుఫ్ వద్దకు వెళ్ళినపుడు, అతను తన తల్లి దండ్రులను తన వద్ద కూర్చో పెట్టుకున్నాడు ఇలా అన్నాడు ''ఇక పట్టణంలోకి పదండి అల్లాహ్ సంకల్పంతో మీరు సుఖ శాంతులతో జీవిస్తారు. 100. అతను తన తల్లిదండ్రులను తన చేతులతో ఎత్తికొని సింహాసనమీద తనతో కోర్చోబెట్టుకున్నాడు. అందరూ అతని ముందు అప్రయత్నంగా సజ్‌దాలో పడిపోయారు. యూసుఫ్ ఇలా అన్నాడు ''తండ్రీ! నేను పూర్వం కన్న కలకు ఇదీ పరమార్థం. నా ప్రభువు దానిని నిరూపించాడు. అంతే ఆయన దయ! ఆయన నన్ను కారాగారంనుండి బయటకు తీసాడు, మిమ్మల్ని ఎడారినుండి తీసుకొనివచ్చి నాతో

وَلَمَّا فَصَلَتِ الْعِيرُ قَالَ اَبُوهُمْ
اِنِّيْ لَاَجِدُ رِيْحَ يُوْسُفَ لَوْلَآ اَنْ تُفَنِّدُوْنِ ﴿٩٤﴾
قَالُوْا تَاللّٰهِ اِنَّكَ لَفِيْ ضَلٰلِكَ الْقَدِيْمِ ﴿٩٥﴾ فَلَمَّآ اَنْ
جَآءَ الْبَشِيْرُ اَلْقٰىهُ عَلٰى وَجْهِهٖ فَارْتَدَّ بَصِيْرًا ۚ
قَالَ اَلَمْ اَقُلْ لَّكُمْ ۚ اِنِّيْٓ اَعْلَمُ مِنَ اللّٰهِ مَا لَا
تَعْلَمُوْنَ ﴿٩٦﴾ قَالُوْا يٰٓاَبَانَا اسْتَغْفِرْ لَنَا ذُنُوْبَنَآ اِنَّا كُنَّا
خٰطِئِيْنَ ﴿٩٧﴾ قَالَ سَوْفَ اَسْتَغْفِرُ لَكُمْ رَبِّيْ ۭ اِنَّهٗ هُوَ
الْغَفُوْرُ الرَّحِيْمُ ﴿٩٨﴾ فَلَمَّا دَخَلُوْا عَلٰى يُوْسُفَ اٰوٰٓى
اِلَيْهِ اَبَوَيْهِ وَقَالَ ادْخُلُوْا مِصْرَ اِنْ شَآءَ اللّٰهُ
اٰمِنِيْنَ ﴿٩٩﴾ وَرَفَعَ اَبَوَيْهِ عَلَى الْعَرْشِ وَخَرُّوْا لَهٗ
سُجَّدًا ۚ وَقَالَ يٰٓاَبَتِ هٰذَا تَاْوِيْلُ رُءْيَايَ مِنْ
قَبْلُ ۡ قَدْ جَعَلَهَا رَبِّيْ حَقًّا ۭ وَقَدْ اَحْسَنَ بِيْٓ اِذْ
اَخْرَجَنِيْ مِنَ السِّجْنِ وَجَآءَ بِكُمْ مِّنَ الْبَدْوِ مِنْ
بَعْدِ اَنْ نَّزَغَ الشَّيْطٰنُ بَيْنِيْ وَبَيْنَ اِخْوَتِيْ ۭ اِنَّ
رَبِّيْ لَطِيْفٌ لِّمَا يَشَآءُ ۭ اِنَّهٗ هُوَ الْعَلِيْمُ الْحَكِيْمُ ﴿١٠٠﴾

కలిపాడు. వాస్తవానికి షైతాను నాకూ నా సహోదరులకు మధ్య కలహాన్ని సృష్టించాడు. యదార్థం ఏమిటంటే, నా ప్రభువు గ్రహించలేని యుక్తులద్వారా తన సంకల్పాన్ని నెరవేరుస్తాడు ఆయన అన్నీ నిస్సందేహంగా తెలిసినవాడూ, వివేకవంతుడూనూ.
101. నా ప్రభూ! నీవు నాకు అధికారాన్ని ప్రసాధించావు. మాటల పరమార్థాన్నీ నేర్పావు. భూమ్యాకాశాల నిర్మాతా! నీవే ఉభయలోకాల్లో నాకు సంరక్షకుడవు. ముస్లిమ్‌గానే నాకు చావు ప్రసాధించు ఇంకా నన్ను సజ్జనుల్లో చేర్చు.
102. ఓ ప్రవక్తా! ఈ గాథ అగోచర విషయాలలోనిది దానిని మేము నీకు వహీ ద్వారా తెలియజేస్తున్నాము. యూసుఫ్ సోదరులు పరస్పరం సంప్రదించి కుట్ర పన్నినపుడు నీవు వారి వద్ద లేవుకదా!
103. నీవు ఎంత అభిలషించినా వీరిలో చాలా మంది విశ్వసించరు.
104. వాస్తవంగా నీవు ఈ సేవకు వారి నుండి ఏవిధమైన ప్రతిఫలాన్ని కోరటం లేదు. ప్రపంచ ప్రజలందరికీ ఇది ఒక హిత బోధ.
105. భూమ్యాకాశాల్లో ఎన్నో సూచనలు ఉన్నాయి, కాని వారు వాటిని చూస్తూ పోతూ ఉంటారు. ఏ మాత్రం గమనించరు.
106. వారిలో అల్లాహ్‌ను విశ్వసించేవారు చాలా మంది ఉన్నారు. కాని వారు ఆయనతోపాటు ఇతరులను కూడా భాగస్వాములుగా నిలబెడుతూ ఉన్నారు.
107. దైవశిక్షకు సంబంధించిన ఏ ఆపద వారిని చుట్టుముట్టదనీ, వారికి తెలియకుండానే వారిపైకి ప్రళయగడియ అకస్మాత్తుగా వచ్చి పడదనీ వారు నిశ్చితంగా ఉన్నారా?
108. ఇలా పలుకు ''ఇది నా మార్గం నేను అల్లాహ్ వైపునకు పిలుస్తున్నాను. స్వయంగా నేను నా అనుచరులు ఈ మార్గాన్నే స్పష్టంగా చూస్తున్నాము, అల్లాహ్ పరిశుద్ధుడు, సాటి కల్పించే వారితో నాకు ఎటువంటి సంబంధమూ లేదు.
109. ఓ ప్రవక్తా! నీకు పూర్వం మేము పంపిన ప్రవక్తలందరూ మానవులే. పట్టణవాసులే వారి వైపునకే మేము ''వహీ'' ని పంపుతూ వచ్చాము వారు భూమి పై సంచరించలేదా? వారికి ముందుగా గతించిన జాతుల వారి ముగింపును వారు చూడలేదా? నిస్సందేహంగా పరలోక గృహం దైవ భీతి పరులకు ఎంతో మేలైనది మీరు అర్థం చేసుకోరా?
110. చివరకు దైవప్రవక్తలు నిరాశచెందినపుడు, ప్రజలకు కూడా తమకు అసత్యం చెప్పబడిందని భావించినపుడు, అకస్మాత్తుగా

رَبِّ قَدْ اٰتَيْتَنِيْ مِنَ الْمُلْكِ وَعَلَّمْتَنِيْ مِنْ
تَاْوِيْلِ الْاَحَادِيْثِ فَاطِرَ السَّمٰوٰتِ وَالْاَرْضِ
اَنْتَ وَلِيّٖ فِي الدُّنْيَا وَالْاٰخِرَةِ تَوَفَّنِيْ مُسْلِمًا
وَّاَلْحِقْنِيْ بِالصّٰلِحِيْنَ ﴿١٠١﴾ ذٰلِكَ مِنْ اَنْۢبَآءِ الْغَيْبِ
نُوْحِيْهِ اِلَيْكَ وَمَا كُنْتَ لَدَيْهِمْ اِذْ اَجْمَعُوْٓا اَمْرَهُمْ
وَهُمْ يَمْكُرُوْنَ ﴿١٠٢﴾ وَمَآ اَكْثَرُ النَّاسِ وَلَوْ حَرَصْتَ
بِمُؤْمِنِيْنَ ﴿١٠٣﴾ وَمَا تَسْـَٔلُهُمْ عَلَيْهِ مِنْ اَجْرٍ اِنْ
هُوَ اِلَّا ذِكْرٌ لِّلْعٰلَمِيْنَ ﴿١٠٤﴾ وَكَاَيِّنْ مِّنْ اٰيَةٍ فِي
السَّمٰوٰتِ وَالْاَرْضِ يَمُرُّوْنَ عَلَيْهَا وَهُمْ عَنْهَا
مُعْرِضُوْنَ ﴿١٠٥﴾ وَمَا يُؤْمِنُ اَكْثَرُهُمْ بِاللّٰهِ اِلَّا وَهُمْ
مُّشْرِكُوْنَ ﴿١٠٦﴾ اَفَاَمِنُوْٓا اَنْ تَاْتِيَهُمْ غَاشِيَةٌ مِّنْ
عَذَابِ اللّٰهِ اَوْ تَاْتِيَهُمُ السَّاعَةُ بَغْتَةً وَّهُمْ
لَا يَشْعُرُوْنَ ﴿١٠٧﴾ قُلْ هٰذِهٖ سَبِيْلِيْٓ اَدْعُوْٓا اِلَى اللّٰهِ
عَلٰى بَصِيْرَةٍ اَنَا وَمَنِ اتَّبَعَنِيْ وَسُبْحٰنَ اللّٰهِ وَمَآ
اَنَا مِنَ الْمُشْرِكِيْنَ ﴿١٠٨﴾ وَمَآ اَرْسَلْنَا مِنْ قَبْلِكَ اِلَّا
رِجَالًا نُّوْحِيْٓ اِلَيْهِمْ مِّنْ اَهْلِ الْقُرٰى اَفَلَمْ يَسِيْرُوْا
فِي الْاَرْضِ فَيَنْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ الَّذِيْنَ
مِنْ قَبْلِهِمْ وَلَدَارُ الْاٰخِرَةِ خَيْرٌ لِّلَّذِيْنَ اتَّقَوْا
اَفَلَا تَعْقِلُوْنَ ﴿١٠٩﴾ حَتّٰٓى اِذَا اسْتَيْـَٔسَ الرُّسُلُ وَ
ظَنُّوْٓا اَنَّهُمْ قَدْ كُذِبُوْا جَآءَهُمْ نَصْرُنَا فَنُجِّيَ
مَنْ نَّشَآءُ وَلَا يُرَدُّ بَاْسُنَا عَنِ الْقَوْمِ الْمُجْرِمِيْنَ ﴿١١٠﴾

لَقَدْ كَانَ فِيْ قَصَصِهِمْ عِبْرَةٌ لِّاُولِي الْاَلْبَابِ ؕ
مَا كَانَ حَدِيْثًا يُّفْتَرٰى وَلٰكِنْ تَصْدِيْقَ الَّذِىْ
بَيْنَ يَدَيْهِ وَتَفْصِيْلَ كُلِّ شَىْءٍ وَّهُدًى وَّ
رَحْمَةً لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿١١١﴾

మా సహాయం చేరింది మా సాంప్రదాయమేమిటంటే మేము కోరిన వారిని రక్షించుకుంటాము. కాని మా శిక్షను దోషులపై పడకుండా ఆపడం సాధ్యం కాదు. 111. యదార్థంగా ఈ గాథల్లో బుద్ధి, జ్ఞానం ఉన్నవారికి ఒక మంచి గుణపాఠం ఉంది ఈ ఖుర్‌ఆన్ లో కల్పించిన విషయాలేవీ లేవు. ఇవి ఇదివరకు వచ్చిన గ్రంథాలకు ధ్రువీకరణ, ప్రతివిషయానికి వివరణ, ఇంకా విశ్వాసులకు హితబోధ, కారుణ్యమూనూ.

**వాక్యాల సంబధం: –**

94-100. సోదరులందరూ ఈ జిప్టునుండి కన్‌ఆన్ బయలు దేరినపుడు ఇక్కడ యాఖూబ్ (అ) తన ఇంటి వారితో నాకు యూసుఫ్ సువాసన వస్తుందని, కాని మీరు దీన్ని నమ్మరు, ఇంకా నన్ను పిచ్చి పట్టిందని అంటారు. అని అన్నారు. ఆ తరువాత యహూదా యూసుఫ్ చొక్కా తెచ్చి అతని ముఖము పై వేయగానే యాఖూబ్ (అ) కి దృష్టి వచ్చేసింది. అప్పుడతను అందరితో నేను మీకు చెప్పలేదా? అల్లాహ్ నుండి మీకు తెలియనివి నాకు తెలుసునని. అప్పుడు సోదరులందరూ తమ తప్పులను క్షమించమని అల్లాహ్‌ను వేడుకోమని తండ్రితో విన్నవించుకున్నారు. నేను తప్ప కుండా అల్లాహ్‌ను ప్రార్థిస్తానని ఆయన క్షమించే వాడు అమితంగా కరుణించేవాడనీ వాగ్దానం చేసారు యాఖూబ్ (అ) వెంటనే ప్రార్థించలేదు ప్రార్థిస్తానని వాగ్దానం చేసారు అతని ఉద్దేశ్యం రాత్రి చివరి జాము సమయంలో ప్రార్థిస్తే అల్లాహ్ తప్పకుండా స్వీకరిస్తాడు. ప్రార్థన, క్షమాపణకు కొన్ని ప్రత్యేక సమయములు ప్రవక్త సాంప్రదాయంలో ఉన్నాయి. వాటిలో ఉదయం, సమయం, ఫర్‌జ్‌నమాజుల తర్వాత, హజ్ సమయంలో, సజ్దాస్థితిలో అజాన్ సమయంలో, అజాన్ మరియు ఇఖామత్‌ల మధ్య, ఉపవాస వ్రతం విరామ సమయంలో దైవ ప్రసన్నత లభించే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఆ తరువాత యాఖూబ్ (అ) కుటుంబసమేతంగా ఈజిప్టు చేరగా అక్కడ ఘనస్వాగతం లభించింది యూసుఫ్ తనవద్ద కూర్చోబెట్టుకున్నారు వారిని గౌరవించడం జరిగింది. యూసుఫ్ సోదరులు వినయ విధేయతలతో అతని ముందు తలలు దించుకున్నారు అతని ముందు సాష్టాంగ ప్రమాణం చేసారు. ఇది కేవలం వినయవిధేయతలకు మాత్రమే చేయుబడింది. ఆరాధనగా ఎంత మాత్రం కాదు. సజ్దా యాఖూబ్ షరీఅత్‌లో ధర్మ సమ్మతంగా ఉండేది ఇస్లాం దీన్ని కూడా నిషేదించింది. ఇస్లాంలో సజ్దా కేవలం అల్లాహ్‌కు మాత్రమే. అంటే యూసుఫ్ (అ) బాల్యంలో చూసిన స్వప్నం ఇన్ని కష్టాల తరువాత ఫలించింది. అల్లాహ్ యూసుఫ్‌ని సింహాసనం పై కూర్చో బెట్టాడు తల్లిదండ్రులను, సోదరులు అందరు అతనికి సాష్టాంగ ప్రమాణం చేసారు.

101. అల్లాహ్ తన అనుగ్రహాన్ని పూర్తిచేసాడు. తల్లిదండ్రులను, సోదరులను అతని వద్దకు చేర్చాడు. ఇంకా అతనికి దైవదౌత్యం ప్రసాదించాడు. కలలపరమార్థాలను నేర్పాడు ఈజిప్టు రాజ్యపీఠాన్ని అలంకరింపచేసాడు. యూసుఫ్ (అ) అల్లాహ్‌తో ఈ అనుగ్రహాలన్నీ చివరి వరకు ఉంచమని, నామరణం ముస్లింగా ప్రసాదించమని, నన్ను సజ్జనుల్లో చేర్చమని ప్రార్థించారు.

ముస్నద్ అహ్మద్, బుఖారీ, ముస్లింలలో అనస్ బిన్‌మాలిక్ ఇలా ఉల్లేఖిస్తున్నారు ''ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. ''మీలో ఎవరు వ్యాధుల వల్ల , కష్టాల, బాధల వలన చావును కోరుకోరాదు సజ్జనులయితే అతనికి పుణ్యం దక్కుతుంది. చెడ్డవాడైతే అతనికి క్షమాపణ కోరే, మంచిమార్గ భాగ్యం కలుగుతుంది. అయితే ''ఓ అల్లాహ్

నాజీవితం ఎప్పటివరకు లాభదాయకంగా ఉంటే అప్పటి వరకు నన్ను సజీవంగా ఉంచు'' ఒక వేళ చావు నాకు లాభదాయకం అయితే చావు ప్రసాదించు'' అని ప్రార్థించాలి. యాఖూబ్ మరణానంతరం అతన్ని కన్‌ఆన్‌లో ఇబ్రాహీమ్, సారహ్, ఇస్‌హాఖ్‌ల సమాధులవద్ద ఖననం చేయడం జరిగింది. ఆ తరువాత యూసుఫ్ (అ) చాలా కాలం వరకు బ్రతికి ఉన్నారు. అతను 110 సంవత్సరాల వయస్సులో మరణించారు. అతని సంతానం అతన్ని పాలరాతి పెట్టెలో పెట్టి నైలునది ప్రాంతంలో ఖననం చేసారు. 400 సం॥ తర్వాత యూసా (అ) అతని శవపేటిక అక్కడి నుండి తీసి కన్‌ఆన్ తీసుకొని వెళ్ళి వారి పూర్వీకుల సమాధుల వద్ద ఖననం చేసారు.

105- భూమ్యాకాశాలూ, వాటి మధ్య వున్న, సమస్త వస్తువులూ, ఈవిశ్వానికి ఒక ఒక్క సృష్టికర్త ఉన్నాడని ఆయనే వీటిన్నిటినీ సృష్టించాడనీ ఆయనే తన ఇష్టం వచ్చినట్లు ఈ విశ్వాన్ని నడిపిస్తున్నాడని సాక్ష్యం యిస్తున్నాయి. కాని ఇవి పరస్పరం ఢీ కొనడం గాని పరస్పరం ఘర్షణగాని జరగటంలేదు వీటిని చూసికూడా వారు ఏమాత్రం ఆలోచించరు లేదా వాటిద్వారా తమ ప్రభువును గుర్తించరు. 106- సాటి కల్పించేవారు అల్లాహ్‌యే ఈ విశ్వానికి సృష్టికర్త అనీ, పాలకుడనీ, ఆహార ప్రదాత అనీ నమ్ముతూ అల్లాహ్‌తో పాటు ఇతరులను కూడా ఆరాధిస్తున్నారు. ఈ విధంగా చాలా మంది ముస్లిములు సాటి కల్పిస్తారు. అంటే ప్రతియుగంలో అల్లాహ్‌యే మన ప్రభువు అని నమ్మేవారున్నారు. కానీ ఆయనే ప్రార్థనకు అర్హుడని నమ్మటానికి సిద్ధంగా లేరు. ఈ నాడు సమాధులను పూజించేవారు కూడా ఈ కోవకు చెందిన వారే వీరు సమాధుల్లో ఉన్న వారిని ఆరాధనకు అర్హులని వారిని ప్రార్థిస్తున్నారు. ఇంకా అనేక విధాలుగా వారిని ఆరాధిస్తున్నారు. (అహ్‌సనుల్ బయాన్)

107- వీరు అల్లాహ్ శిక్షనుండి ఏమాత్రం భీతిచెందడం లేదా? ఈపాపాత్ములు వారికి తెలియకుండానే వారిని అణచివేస్తాడని, అపరిచితుడని, లేదా వారిని శిక్షించవచ్చని లేదా వారిని నిద్రలోనే పట్టుకుంటాడని ఏమాత్రం భయపడుటలేదా?

ఎందుకంటే వారు అల్లాహ్‌ను ఏమాత్రం నిస్సహాయతకు గురిచేయలేరు. దీనితోపాటు మీప్రభువు దాసులపై అమిత దయాళువు అని, కురుణామయుడని గుర్తుంచుకోండి.

108- కారుణ్యమూర్తి మానవులకూ, జిన్నులకూ ప్రవక్త. అతను కేవలం ఏకత్వం వైపే ఆహ్వానిస్తున్నారు ముస్లిములమైన మనము స్పష్టమైన సాక్ష్యాధారాల ద్వారా పూర్తినమ్మకంతో ప్రపంచానికి సత్యసందేశాన్నిస్తాము. అల్లాహ్ గొప్పతనాన్ని కొనియాడుతాము. ఇంకా అల్లాహ్‌కు సాటి ఎవరూ లేరని, అతనికి భార్యా బిడ్డలు, తల్లిదండ్రులులేరని ఇదేవిధంగా అతనికి సహాయకులు, సలహాదారులు ఎవరూ లేరని ప్రజలకు తెలియజేస్తాము. అల్లాహ్ గొప్పవాడు సమస్తలోకాలకూ పాలకుడు. (44/17) అల్లాహ్ పరిశుద్ధతను భూమ్యాకాశాల్లో ఉన్న సమస్తప్రాణులు కొనియాడుతున్నాయి. ప్రతివస్తువు ఆయన్ను ప్రార్థిస్తుంది. కాని మీరు వాటి ప్రార్థనను గ్రహించలేరు. ఇంకా అల్లాహ్ సూక్ష్మగ్రాహి లోపరహితుడు. (అల్‌ఫజలుల్ కబీర్)

109-మక్కా అవిశ్వాసులు మానవుల మార్గ దర్శకానికి దైవదూతలను అల్లాహ్ ఎందుకు పంపలేదని అనేవారు వారిని ఖండిస్తూ అల్లాహ్ ఇలా ఆదేశించాడు ''ఓ ప్రవక్తా! నీకు ముందు మేము పంపిన ప్రవక్తలందరూ మానవులే వహీ ద్వారా మేమువారికి ఆదేశాలు అందజేసాము ఈ వాక్యం ఆధారంగా ఏస్త్రీ ప్రవక్తగా పంపబడలేదని తెలుస్తుంది. ప్రవక్త (స) దైవదౌత్యాన్ని తిరస్కరిస్తూన్న మక్కా అవిశ్వాసులను ఉద్దేశించి పూర్వపుజాతులు నివసించే ప్రాంతాలకు వెళ్ళి చూచి వారిగతి ఏమయిందో వారు ప్రవక్తలను హాస్యంగా పరిగణించారు. అల్లాహ్ ధర్మాన్ని తిరస్కరించారు.

అప్పుడు వారిని ఏథంగా నాశనం చేయబడిందో ఇంకా విశ్వాసులను ఎలా రక్షించడం జరిగిందో తెలుసుకొని గుణపాఠం ఎందుకు నేర్చుకోరు? ఆ తరువాత అల్లాహ్ (త) ఇలా ఆదేశించాడు '' ఏవిధంగా మేము విశ్వాసులను ప్రాపంచిక శిక్షల నుండి కాపాడామో అదేవిధంగా వారిని తీర్పుదినం నాడు స్వర్గం లోనికి ప్రవేశింపజేస్తాము. ప్రాపంచిక అనుగ్రహాల కంటే స్వర్గం ఎంతో ఉత్తమమైనది . (తైసీరుర్రహ్మాన్)

110- ఉర్వహ్ బిన్ జుబైర్ (ర) ఆయిషహ్ (ర) తో దీని వివరణ అడిగారు. ఇలా సమాధానం ఇవ్వబడింది ''ప్రవక్తలను కొందరు విశ్వసించి, వారిని ధృవీకరించారు చాలాకాలం గడిచిపోయింది వారిపై కష్టాలు, ఆపదలు రాసాగాయి. అల్లాహ్ సహాయం రావడం ఆలస్యమయింది. ప్రవక్తలు అవిశ్వాసుల పట్ల నిరాశచెందారు. విశ్వసించిన వారుకూడా తిరస్కరిస్తారని భయపడ్డారు. ఆ వెంటనే అల్లాహ్ సహాయం వచ్చేసింది. (బుఖారీ) (తైసీరుల్ ఖుర్ఆన్)

111-అంటే ప్రవక్తల గాథల్లో వారి జాతుల సంఘటనలు ఉన్నాయి. విశ్వాసులు రక్షింపబడటంలో తిరస్కారులు హతమార్చబడటంలో బుద్ధిమంతులకు గొప్ప గుణపాఠం ఉంది. ఈ ఖుర్ఆన్‌ని ఎవరూ కల్పించి తీసుకురాలేదు. ఇది అల్లాహ్ గ్రంథం. ఇది వెనుకటి గ్రంథాలన్నింటినీ ధృవీకరిస్తుంది. మంచి చెడును, హలాల్, హరామ్ సత్యాసత్యాలను వేరుచేస్తుంది. కల్పితాన్ని బహిర్గతం చేస్తుంది. రద్దుచేయబడిన ఆదేశాలను వివరిస్తుంది. ప్రతి విషయాన్ని స్పష్టంగా తెలుపుతుంది. ఇందులో ఆదేశాలన్నీ వివరంగా ఉన్నాయి. ఇది విశ్వాసులకు మార్గదర్శకము, కారుణ్యము. దీనివల్ల హృదయాల్లో కాంతి, వెలుగు, వాస్తవ నమ్మకాలు, నిలకడను జనిస్తాయి.. ఓ అల్లాహ్ మా అందరికీ ఉభయలోకాల్లో సాఫల్యం ప్రసాదించు. ఆమీన్! -సూరతుర్రఅద్-

## సూరే రఅద్

అనంత కృపాశీలుడు, అపారకరుణామయుడు అయిన అల్లాహ్‌పేరుతో ప్రారంభిస్తున్నాను.

**సూరేరఅద్ పరిచయం** :- ఈసూరహ్ మదీనాలో అవతరించింది. ఇందులో 43 వాక్యాలు, 6 రు కూలు ఉన్నాయి. దీని ప్రాముఖ్యత గురించి ఇబ్నే అబీ షీబా మారూజీ ''కితాబుల్ జనాయిజ్ ''లో జాబిర్ బిన్ జైద్‌ద్వారా ఇలా ఉల్లేఖించారు. అతను ఎవరినైనా మరణ సమయంలో చూస్తే అతని వద్ద సూరతుర్రఅద్ పఠించటం మంచిదిగా భావించేవారు. ఇంకా ఇలా అనే వారు ''ఈసూరహ్ మరణిస్తున్న వాని బాధను తగ్గిస్తుంది. ఆత్మ అవలీలగా బయటకు పోతుంది. దీనిలో ప్రధానమైన అంశాలు ఖుర్ఆనెకరీమ్, ఇస్లామ్, ప్రవక్త (స) యొక్క దైవదౌత్యం ధృవీకరణ మొదలైనవి ప్రత్యేకించి మక్కీ సూరాల్లా ఇందులో కూడా ఏకత్వం, దైవదౌత్యం, మరణానంతర జీవితం, ప్రతిఫలం, శిక్షల గురించి వివరించబడింది. దీని వల్ల అవిశ్వాసులు పశ్చాత్తాపంచెంది విశ్వసిస్తారని, ఇంకా ప్రవక్తకు, విశ్వాసులకు నిలకడగా ఉండమనీ, ధైర్యంగా ఉండమనీ ఓదార్చబడింది. ఖుర్ఆన్ అవతరించిన తర్వాత సత్యాసత్యాలు పరస్పరం ఎదుర్కొన్నాయి. పోరాడాయి. ఇందులో చివరికి విశ్వాసులే జయిస్తారనీ, అవిశ్వాసులు ఓడిపోతారని పేర్కొనబడింది. ఈ విషయాన్నే సూరేయూసఫ్‌లో ప్రస్తావించడం జరిగింది. యూసుఫ్ సత్యం పక్షం ఉన్నారు. అందువల్ల ఆయన విజయులయ్యారు. అతని సోదరులు ఈర్ష్య, ద్వేషం కలిగి ఉన్నారు. అందువల్లే వారు నష్టపోయారు. అల్లాహ్ ఆరాధనే ఏకత్వం, ఇదే సత్యం, ఇతరులను ఆరాధించుట సాటి కల్పించుట అవుతుంది. ఇది మాహాఅపరాధము, గొప్పనష్టమును. ఈ విశ్వానికి సృష్టికర్త అయిన సర్వశక్తింతుడైన అల్లాహ్‌నే సహాయం కోరాలి. విగ్రహాలను, చనిపోయినవారిని సహాయం కోరటం ఎండమావిని

నీళ్ళుగా భావించడంలాటిదే. ఈకల్పిత చిల్లర దేవుళ్ళు ఎలాంటి సహాయం చేయలేరు. వారిని ప్రార్థించటం, సహాయం కోరటం అంతా వృధా అవుతుంది. అల్లాహ్‌నే ప్రార్థించాలి, సహాయం కోరాలి. భూమ్యాకాశాల్లో ఉన్న దైవదూతలు, జిన్నులు మానవులు కేవలం అల్లాహ్‌నే ప్రార్థిస్తారు. ఇష్టం ఉన్నా ఇష్టం లేకపోయినా సరే. వారినీడలు కూడా ఉదయం సాయంత్రం అల్లాహ్‌నే ప్రార్థిస్తాయి. ఓప్రవక్తా! భూమ్యాకాశాల ప్రభువు ఎవరని వారిని అడగండి మీరే చెప్పండి అల్లాహ్ అని మరిమీరు ఇతరులను సహాయకులుగా ఎందుకు ఎంచుకున్నారు, వారిలాభ నష్టాలే వారిచేతుల్లో లేవు. అంధుడు, కళ్ళు ఉన్నవాడు సమానం కాగలరా! అని అడగండి చీకటి, వెలుగు సమానం కాగలవా? వారు కల్పించుకున్న వారు ఈసృష్టిలో దేన్నయినా పుట్టించారా? అల్లాహ్‌యే విశ్వానికి, విశ్వంలో ఉన్న ప్రతి వస్తువుకు సృష్టికర్త. ఆయన ఒక్కడే అద్వితీయుడు ఈ విశ్వంలో ఎన్నో చూచలున్నాయి. అల్లాహ్ ఆకాశంనుండి వర్షాన్ని కురిపించాడు. నదులన్నీ ప్రవహిస్తాయి. వరదగా మారుతుంది. దాని పై నురగ ఏర్పడుతుంది. భూమిలో ఉన్న పాత్రల్లో ధాతువుల్లోనూ నురగ ఉంటుంది. వాటినుండి ప్రజలు, ఆభరణాలు తయారు చేస్తారు. ఇదే విధంగా సత్యాసత్యాల్లో అసత్యం నురగ లాంటిది. అసలు వస్తువు భూమిపై ఉండి పోతుంది. ఈ విధంగా అల్లాహ్ ఉపమానాలు ఇచ్చి బోధపరుస్తాడు.

---

**1-16 వాక్యాల అనువాదం:-**

అపార కృపాశీలుడు, అనంత కరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

1. అలిఫ్-లామ్-మీమ్-రా. ఇవి దివ్య గ్రంథంలోని వాక్యాలు. నీ ప్రభువు తరుపు నుండి నీపై అవతరింప జేయబడినదంతా సత్యమే. కాని చాలామంది విశ్వసించరు. 2. మీరు చూసే ఆధారాలు లేని ఆకాశాలను నిలిపినవాడు అల్లాహ్‌యే. తరువాత ఆయన తన సిహాసనాన్ని అలంకరించాడు. ఆయన సూర్యున్ని, చంద్రున్ని నియమబద్ధులుగా చేసాడు. ఈ సమస్త వ్యవస్థకు చెందిన ప్రతి వస్తువు ఒక నిర్ణీత కాలం వరకు నడుస్తుంది. అల్లాహ్‌యే ఈ వ్యవహారాన్ని నడుపుతున్నాడు. ఆయన తన సూచనలను స్పష్టంగా వివరిస్తున్నాడు. మీరు మీ ప్రభువును కలుసుకునే విషయాన్ని నమ్ముతారని. 3. ఆయనే భూమిని విశాలంగా పరిచాడు. అందులో పర్వతాలను గుంజలవలే పాతిపెట్టాడు. నదులను ప్రవహింపచేసాడు. అన్ని రకాల పండ్ల జతలను ఆయనే పండించారు. ఆయనే పగటిపై రాత్రిని కప్పుతాడు. వీటన్నింటిలో ఆలోచించే వారి కొరకు ఎన్నోచూచనలు ఉన్నాయి. 4. భూమిలో వేర్వేరు ప్రదేశాలు ఉన్నాయి. అవి పరస్పరం ప్రక్క ప్రక్కన ఉన్నాయి. ద్రాక్షతోటలు ఉన్నాయి. పంటపొలాలున్నాయి. ఖర్జూరపు చెట్లువున్నాయి. వాటిలో కొన్ని ఒక్కొక్కటికి గాను మరికొన్ని జంటలు గాను ఉన్నాయి. వాటన్నింటికీ ఒకే నీరు పారుతుంది.

اٰیَاتُهَا ۴۳ (۱۳) سُوْرَةُ الرَّعْدِ مَدَنِیَّةٌ (۹۶) رُکُوْعَاتُهَا ۶

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِیْمِ

الٓمّٓرٰ تِلْكَ اٰیٰتُ الْكِتٰبِ ؕ وَالَّذِیْٓ اُنْزِلَ اِلَیْكَ
مِنْ رَّبِّكَ الْحَقُّ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا یُؤْمِنُوْنَ ۝١
اَللّٰهُ الَّذِیْ رَفَعَ السَّمٰوٰتِ بِغَیْرِ عَمَدٍ تَرَوْنَهَا ثُمَّ
اسْتَوٰی عَلَی الْعَرْشِ وَسَخَّرَ الشَّمْسَ وَالْقَمَرَ ؕ
كُلٌّ یَّجْرِیْ لِاَجَلٍ مُّسَمًّی ؕ یُدَبِّرُ الْاَمْرَ یُفَصِّلُ
الْاٰیٰتِ لَعَلَّكُمْ بِلِقَآءِ رَبِّكُمْ تُوْقِنُوْنَ ۝٢ وَهُوَ الَّذِیْ
مَدَّ الْاَرْضَ وَجَعَلَ فِیْهَا رَوَاسِیَ وَاَنْهٰرًا ؕ وَمِنْ
كُلِّ الثَّمَرٰتِ جَعَلَ فِیْهَا زَوْجَیْنِ اثْنَیْنِ یُغْشِی
الَّیْلَ النَّهَارَ ؕ اِنَّ فِیْ ذٰلِكَ لَاٰیٰتٍ لِّقَوْمٍ یَّتَفَكَّرُوْنَ ۝٣
وَفِی الْاَرْضِ قِطَعٌ مُّتَجٰوِرٰتٌ وَّجَنّٰتٌ مِّنْ اَعْنَابٍ وَّ
زَرْعٌ وَّنَخِیْلٌ صِنْوَانٌ وَّغَیْرُ صِنْوَانٍ یُّسْقٰی بِمَآءٍ
وَّاحِدٍ ۫ وَنُفَضِّلُ بَعْضَهَا عَلٰی بَعْضٍ فِی الْاُكُلِ ؕ
اِنَّ فِیْ ذٰلِكَ لَاٰیٰتٍ لِّقَوْمٍ یَّعْقِلُوْنَ ۝٤

కాని మేము కొన్నింటిని కొన్నింటిపై ప్రాధాన్యతను ప్రసాదించాము. వాటన్నింటిలోనూ బుద్ధిమంతుల కోరకు ఎన్నో చూచనలు ఉన్నాయి. 5. ఒకవేళ మీరు ఆశ్చర్యపడవలసి ఉంటే ఆశ్చర్యపడదగినది ప్రజలయొక్క ఈ మాట! మేము మరణించి మట్టిగా మారిపోయినప్పుడు మళ్ళీ మేము సరికొత్తగా సృష్టించబడతామా? వారే తమ ప్రభువును తిరస్కరించినవారు వారి మెడలలోనే పట్టాలు ఉండేది. వారు నరక వాసులు కలకాలం నరకంలో ఉంటారు. 6. వారు మేలుకు ముందు కీడుకొరకు తొందరపడుతున్నారు. వాస్తవానికి వారికి పూర్వం గుణపాఠాన్ని నేర్పే సంఘటనలు ఎన్నో జరిగాయి. వాస్తవం ఏమిటంటే ప్రజలు దుర్మార్గాలు చేసిన తరువాత కూడా నీ ప్రభువు క్షమించే గుణం కలవాడు. అయితే నీ ప్రభువు కఠినంగా శిక్షించేవాడనేది కూడావస్తవమే. 7. అవిశ్వాసులు ఇలా అంటారు ''ఈవ్యక్తిపై ఇతని ప్రభువు తరుపునుండి ఏదైనా నిదర్శనం ఎందకు అవతరించ బడలేదు?'' నీవు కేవలం హెచ్చరించే వాడివి మాత్రమే. ప్రతిజాతికి ఒకమార్గదర్శకుడు ఉన్నాడు. 8. ప్రతి స్త్రీ యొక్క గర్భాన్ని గురించి అల్లాహ్‌కు తెలుసు. అందులో జరిగే హెచ్చుతగ్గులను గురించి కూడా ఆయనకు తెలుసు. ఆయన వద్ద ప్రతి వస్తువుకు ఒక పరిమాణం నిర్ణయమై ఉంది. 9. ఆయన గోచర అగోచర విషయాలను గురించి తెలిసినవాడు. ఆయనే గొప్పవాడు. ఆధిక్యం గలవాడు. 10. మీలో ఎవరైనా బిగ్గరగా మాట్లాడినా, మెల్లగా మాట్లాడినా, రాత్రి చీకట్లో దాగిఉన్నా, పగటి వెలుగులో నడుస్తున్నా ఆయనకు ఇవన్నీ సమానమే. 11. ప్రతి మనిషికి ముందు వెనకా ఆయన నియమించిన కావలి వాళ్ళు ఉన్నారు. అల్లాహ్ ఆజ్ఞానుసారం వారు అతన్ని కాపాడుతూ ఉంటారు. యదార్థం ఏమిటంటే ఒకజ్యాతి స్వయంగా తన లక్షణాలను మార్చుకోనంతవరకు అల్లాహ్ దానిస్థితిని మార్చడు. అల్లాహ్ ఒక శిక్షకు గురిచేయదలిస్తే, దానిని ఎవరు తొలగించదలచుకున్నా అది తొలగదు. అల్లాహ్‌కు వ్యతిరేకంగా ఇటువంటి జాతిని రక్షించే వాడు ఎవడూ ఉండడు. 12. ఆయనే మీరు మెరుపులను చూపిస్తున్నాడు. వాటి పట్ల మీరు భయానికీ, ఆశకు గురువుతారు. ఆయనే బరువైన మేఘాలనుపైకి లేపుతున్నాడు. 13. మేఘాల గర్జన ఆయన పవిత్రను కొని యాడుతుంది. దైవదూతలు ఆయన

وَاِنْ تَعْجَبْ
فَعَجَبٌ قَوْلُهُمْ ءَاِذَا كُنَّا تُرٰبًا ءَاِنَّا لَفِيْ خَلْقٍ
جَدِيْدٍ ۬ ۵ اُولٰٓئِكَ الَّذِيْنَ كَفَرُوْا بِرَبِّهِمْ ۚ وَاُولٰٓئِكَ
الْاَغْلٰلُ فِيْٓ اَعْنَاقِهِمْ ۚ وَاُولٰٓئِكَ اَصْحٰبُ النَّارِ ۚ
هُمْ فِيْهَا خٰلِدُوْنَ ۝ وَيَسْتَعْجِلُوْنَكَ بِالسَّيِّئَةِ
قَبْلَ الْحَسَنَةِ وَقَدْ خَلَتْ مِنْ قَبْلِهِمُ الْمَثُلٰتُ ۭ
وَاِنَّ رَبَّكَ لَذُوْ مَغْفِرَةٍ لِّلنَّاسِ عَلٰي ظُلْمِهِمْ ۚ وَ
اِنَّ رَبَّكَ لَشَدِيْدُ الْعِقَابِ ۝ وَيَقُوْلُ الَّذِيْنَ
كَفَرُوْا لَوْلَآ اُنْزِلَ عَلَيْهِ اٰيَةٌ مِّنْ رَّبِّهٖ ۭ اِنَّمَآ
اَنْتَ مُنْذِرٌ وَّلِكُلِّ قَوْمٍ هَادٍ ۝ اَللّٰهُ يَعْلَمُ مَا
تَحْمِلُ كُلُّ اُنْثٰى وَمَا تَغِيْضُ الْاَرْحَامُ وَمَا تَزْدَادُ ۭ
وَكُلُّ شَيْءٍ عِنْدَهٗ بِمِقْدَارٍ ۝ عٰلِمُ الْغَيْبِ وَ
الشَّهَادَةِ الْكَبِيْرُ الْمُتَعَالِ ۝ سَوَاۗءٌ مِّنْكُمْ مَّنْ اَسَرَّ
الْقَوْلَ وَمَنْ جَهَرَ بِهٖ وَمَنْ هُوَ مُسْتَخْفٍ بِالَّيْلِ وَ
سَارِبٌۢ بِالنَّهَارِ ۝ لَهٗ مُعَقِّبٰتٌ مِّنْۢ بَيْنِ يَدَيْهِ وَ
مِنْ خَلْفِهٖ يَحْفَظُوْنَهٗ مِنْ اَمْرِ اللّٰهِ ۭ اِنَّ اللّٰهَ
لَا يُغَيِّرُ مَا بِقَوْمٍ حَتّٰى يُغَيِّرُوْا مَا بِاَنْفُسِهِمْ ۭ وَاِذَآ
اَرَادَ اللّٰهُ بِقَوْمٍ سُوْۗءًا فَلَا مَرَدَّ لَهٗ ۚ وَمَا لَهُمْ
مِّنْ دُوْنِهٖ مِنْ وَّالٍ ۝ هُوَ الَّذِيْ يُرِيْكُمُ الْبَرْقَ خَوْفًا
وَّطَمَعًا وَّيُنْشِئُ السَّحَابَ الثِّقَالَ ۝ وَيُسَبِّحُ الرَّعْدُ
بِحَمْدِهٖ وَالْمَلٰۗئِكَةُ مِنْ خِيْفَتِهٖ ۚ وَيُرْسِلُ
الصَّوَاعِقَ فَيُصِيْبُ بِهَا مَنْ يَّشَاۗءُ وَهُمْ يُجَادِلُوْنَ
فِي اللّٰهِ ۚ وَهُوَ شَدِيْدُ الْمِحَالِ ۝

లَهٗ دَعْوَةُ الْحَقِّ ؕ
وَالَّذِيْنَ يَدْعُوْنَ مِنْ دُوْنِهٖ لَا يَسْتَجِيْبُوْنَ لَهُمْ
بِشَيْءٍ اِلَّا كَبَاسِطِ كَفَّيْهِ اِلَى الْمَآءِ لِيَبْلُغَ فَاهُ وَمَا
هُوَ بِبَالِغِهٖ ؕ وَمَا دُعَآءُ الْكٰفِرِيْنَ اِلَّا فِيْ ضَلٰلٍ ﴿۱۴﴾
وَلِلّٰهِ يَسْجُدُ مَنْ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ طَوْعًا وَّ
كَرْهًا وَّظِلٰلُهُمْ بِالْغُدُوِّ وَالْاٰصَالِ ﴿۱۵﴾ قُلْ مَنْ رَّبُّ
السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ قُلِ اللّٰهُ ؕ قُلْ اَفَاتَّخَذْتُمْ مِّنْ
دُوْنِهٖۤ اَوْلِيَآءَ لَا يَمْلِكُوْنَ لِاَنْفُسِهِمْ نَفْعًا وَّلَا ضَرًّا ؕ
قُلْ هَلْ يَسْتَوِي الْاَعْمٰى وَالْبَصِيْرُ ۙ اَمْ هَلْ تَسْتَوِي
الظُّلُمٰتُ وَالنُّوْرُ ۚ اَمْ جَعَلُوْا لِلّٰهِ شُرَكَآءَ خَلَقُوْا
كَخَلْقِهٖ فَتَشَابَهَ الْخَلْقُ عَلَيْهِمْ ؕ قُلِ اللّٰهُ خَالِقُ
كُلِّ شَيْءٍ وَّهُوَ الْوَاحِدُ الْقَهَّارُ ﴿۱۶﴾

భయం వల్ల స్తోత్రం చేస్తూ ఉంటారు. ఆయనే ఫెళ ఫెళమనే పిడులను పంపుతాడు. వాటిని తాను కోరిన వారిపై సరిగ్గా ప్రజలు అల్లాహ్‌ను గురించి ఘర్షణ పడే సమయంలో పడవేస్తాడు. ఆయన మహాశక్తివంతమైన యుక్తి గలవాడు. 14. ఆయనను వేడుకోవటం మాత్రమే ధర్మం. ఆయన్ని వదలివారు వేడుకుంటున్న ఇతర శక్తులు వారి ప్రార్థనలకు ఎటువంటి సమాధానమూ ఇవ్వలేరు. వాటిని వేడుకోవటం ఒకమనిషి నీళ్ళవైపు చేతులు చాచి అతని నోటిలోనికి రావాలని వేడుకోటం మాదిరిగా ఉంది. వాస్తవంగా నీరు అతని వద్దకు చేరటం జరగదు. ఇదే విధంగా అవిశ్వాసుల ప్రార్థనలు వృధా తప్ప మరేమీ కావు. 15. భూమ్యాకాశాల్లో ఉన్న సమస్తము ఇష్టం ఉన్నాలేకపోయినా ఇంకా వాటి నీడలు ఉదయం, సాయంత్రం అల్లాహ్‌కే సాష్టాంగ ప్రమాణం చేస్తున్నాయి. 16. భూమ్యాకాశాలకు ప్రభువు ఎవరు? అని వారిని అడగు. అల్లాహ్ అని అను. తరువాత వారితో ఇలా పలుకు ''మీరు ఆయన్ని వదిలి స్వయంగా తమ లాభనష్టాల్లో కూడా అధికారం లేని వాళ్ళును సహాయకులుగా ఎన్నుకున్నారా? ఇలా పలుకు ''అంధుడు, కళ్ళు ఉన్నవాడు సమానులు కాగలరా? లేదా చీకటి వెలుగులు సమానం కాగలవా? లేదా వారు నిలబెట్టినా భాగస్వాములు ఆయనలా దేనినయినా సృష్టించారా? దానికారణంగా సృష్టివిషయంలో వారికి అనుమానం కలగటానికి ఇలా పలుకు అల్లాహ్‌యే ప్రతి వస్తువును సృష్టించాడు. ఆయనే అద్వితీయుడు, ఆధిక్యం గలవాడు.

1-16 వాక్యాల వ్యాఖ్యానం:- 1-సురేబఖరహ్‌లో విడి అక్షరాల గురించి వివరించబడింది. ఈ ఖుర్‌ఆన్ అల్లాహ్ గ్రంథం అని, ప్రభువు వద్దనుండి అవతరించబడిందని, ఇందులో ఎటువంటి అనుమానం లేదని నిరూపించబడింది. ఇవి దివ్యగ్రంథమైన ఖుర్‌ఆన్ వాక్యాలని, ఇంకా ఇతర ప్రత్యేకతలను పేర్కొనడం జరిగింది. ప్రవక్తనుద్దేశించి మీపై అవతరించబడిన ఈగ్రంథం వాస్తవం అని, పూర్తిగాసత్యమయినప్పటికీ చాలా మంది దీన్ని విశ్వసించరని పేర్కొనబడింది. మీరు ఎంతప్రయత్నించినా చాలామంది విశ్వసించరు. దీని వాస్తవం విడమరచి ఉన్నా, తిరస్కారం, వ్యతిరేకత, ధిక్కారం, కాపట్యం కారణంగా చాలా మందికి విశ్వసించే భాగ్యం కలుగ లేదు. (అల్ ఫజీలుల్ కబీర్) 2- రెండవ వాక్యంలో అల్లాహ్ సంపూర్ణ శక్తి, ఆధిక్యం, అధికార విస్తరణ గొప్పతనాన్నిగురించి పేర్కొనబడింది. చూడండి అల్లాహ్‌తన శక్తి యుక్తుల వల్ల స్తంభాల సహాయం లేకుండా ఆకాశాన్ని నిర్మించాడు. దాని ఎత్తు ఈనాటి వరకు కనుగొనలేదు సాటిలేని వాడే ఈ కార్యం సాధించగలడు. అయనే తన ఇష్టం వచ్చినట్లు ఈ విశ్వాన్ని నడిపిస్తున్నాడు. ఆయన తనను గుర్తించే సూచనలను ఖుర్‌ఆన్ లో వివరంగా పేర్కొన్నాడు. ఈ

సూచనల ఆధారంగా మనం మన ప్రభువును గుర్తించగలం. ఆయన మరణానంతరం మనందరినీ బ్రతికించి తీర్పుదిన మైదానంలో మన కార్యాల లెక్క తీసుకుంటాడని విశ్వసించగలం. వృక్షాల్లో, మొక్కల్లో, జంతువుల్లో , మానవుల్లో, కీటకాల్లో, ప్రాణులన్నింటిలోనూ అల్లాహ్ (త) స్త్రీ పురుషులను జతలుగా సృష్టించాడు. ఇలాంటి వాటిని ఆలోచిస్తే దైవాన్ని గుర్తించి విశ్వసించవచ్చు. భూమంతా ఒకే ఒక్క భాగం. నీరు కూడా ఒక్కటే. ఎండ కూడా ఒక్కటే వాతావరణాలు వేరుగా ఉన్నాయి. కాని ఒకచెట్టుకు ఖర్జూరం అవుతుంది. ఇంకో చెట్టుకు వేపపండు పండుతుంది. ఫలాల్లో వ్యత్యాసాలు, వివిధ రుచులు ఆకారాలు ఇవన్నీ ఆలోచించవలసిన విషయాలే. (త్రైసీరుల్ ఖుర్ఆన్)

ఈ సూచనలన్నీ అల్లాహ్ ఏకత్వాన్ని ఆయన సార్వభౌమ అధికారాన్ని నిరూపిస్తున్నాయి. బుద్ధిమంతుల్లో ఎవరు ఆలోచించినా విశ్వసిస్తారు. ఒకసారి సృష్టించిన వాడికి రెండవసారి సృష్టించడం ప్రశ్నించడం ఏమాత్రం కష్టం కాదు కదా చాలా తేలిక అని విశ్వసిస్తారు.

11-మార్గదర్శకత్వం, మార్గభ్రష్టత్వం రెండూ అల్లాహ్ చట్టం ప్రకారమే జరుగుతున్నాయి. ఆచారణ, యోగ్యత అన్ని అల్లాహ్‌ప్రసాధించినవే. మానవుని కార్యాలకు భవిష్యత్ కాలంలో ఫలితం దక్కుతుంది. ఏజాతి అయినా సరే తమ గుణగణాలు మార్చుకోనంతవరకు అల్లాహ్ (త) దాని పరిస్థితిని మార్చడు. ఒకజాతిని అల్లాహ్‌నాశనం చేయదలిస్తే దాన్ని ఎవరూ కాపాడలేరు. (తర్జుమానుల్ ఖుర్ఆన్)

13- ఒకసారి ప్రవక్త (స) ఒక పొగరుబోతు అరబ్బును పిలిపించారు. పంపబడిన వ్యక్తి వెళ్ళి ప్రవక్త (స) నిన్ను పిలుస్తున్నారు అని అన్నాడు. అతను అల్లాహ్ ప్రవక్త ఎవరు ఇంకా అల్లాహ్ అంటే ఏమిటి బంగారందా లేక వెండిదా? లేక కాంశ్యందా? అని సమాధానమిచ్చాడు. ఇలా మూడు సార్లు జరిగింది. చివరిసారి పంపబడిన వ్యక్తి వెళ్ళి పిలిస్తే ఇలాంటి సమాధానమే దొరికింది. ఇంకా వాడు సమాధానం ఇస్తూనే ఉన్నాడు ఇంతలో అతనిపై ఒక మేఘం ప్రత్యక్షమయింది. అది మెరిసింది దానినుండి పిడుగు పడింది. ఆవ్యక్తి తునాతునకలు అయ్యాడు (అల్‌ఫజ్‌లుల్ కబీర్)కు అంటే అల్లాహ్‌కు భయపడుతూ, కాంక్షిస్తూ ప్రార్థించడం మంచిదే. ప్రతి ఒక్కరి ప్రార్థనను వినేవాడు స్వీకరించేవాడు అల్లాహ్ మాత్రమే. ఆయన్ని ప్రార్థించడమే వాస్తవం ధర్మం కూడా. ఆయన తప్ప ఇతరులెవ్వరూ ఆరాధనకు అర్హులు కారు ఎందుకంటే విశ్వసృష్టికర్త, ప్రభువు పాలకుడు ఆయనే అందువల్ల ఆయనే ఆరాధననకూ, దాస్యానికి అర్హుడు ఆయన్ని వదిలి ఇతరులను వేడుకొనేవారు నీటివైపు చేతులు చాచి ఆ నీరు వారి నోటిలో పడాలని భావించినట్లే. ఎందుకంటే ఇతరులకు అజ్ఞానం, గానీ ఎవరు పిలుస్తున్నారు, ఎందుకు పిలుస్తున్నారు అనేవి తెలియవు. వాటిలో ఆశక్తికూడా లేదు. విగ్రహాలను పూజించడం, ఆరాధించడం అంతా అర్థంలేని పని (అహ్‌సనుల్‌బయాన్)

---

**17-34 వాక్యాల అనువాదం :-**

17. అల్లాహ్ ఆకాశం నుండి నీళ్ళను కురిపించాడు నదులు, కాలువలు తమ శక్తి కొలది గ్రహించి ప్రవహిస్తాయి. వరదవచ్చినపుడు పైకి నురగలు కూడా వచ్చాయి. అటువంటి నురగులే నగలూ, పాత్రలూ, మొదలైనవి చేయటానికి ప్రజలు కరిగించే లోహాలపై కూడా లేస్తాయి. ఇటువంటి ఉపమానాల ద్వారా అల్లాహ్ సత్యాసత్యాలను స్పష్టం చేస్తాడు. నురగంతా ఎగిరిపోతుంది ఈవిధంగా అల్లాహ్ ఉపమానాలను

أَنزَلَ مِنَ السَّمَاءِ
مَاءً فَسَالَتْ أَوْدِيَةٌ بِقَدَرِهَا فَاحْتَمَلَ السَّيْلُ
زَبَدًا رَّابِيًا ۚ وَمِمَّا يُوقِدُونَ عَلَيْهِ فِي النَّارِ
ابْتِغَاءَ حِلْيَةٍ أَوْ مَتَاعٍ زَبَدٌ مِّثْلُهُ ۚ كَذَٰلِكَ يَضْرِبُ
اللَّهُ الْحَقَّ وَالْبَاطِلَ ۚ فَأَمَّا الزَّبَدُ فَيَذْهَبُ جُفَاءً

వివరిస్తున్నాడు. 18. తమ ప్రభువు సందేశాన్ని స్వీకరించిన వారికి మేలు కలుగుతుంది. ఆయన సందేశాన్ని స్వీకరించని వారు సమస్తభూ సంపద కలిగివున్న వారైనా ఇంకా దానంత సమకూర్చుకున్నా వారు అల్లాహ్ శిక్షనుండి తప్పించుకోవటానికి వాటన్నింటినీ పరిహారంగా ఇవ్వటానికి సిద్ధపడతారు. ఇటువంటి ప్రజలపట్ల కఠినంగా ప్రవర్తించబడుతుంది వారి నివాసం నరకం. అది మహా చెడ్డనివాసం.19. నీ ప్రభువు నీపై అవతరింపజేసిన ఈగ్రంథం సత్యమని గ్రహించిన వ్యక్తి, దీనిపట్ల అంధుడైన వ్యక్తీ సమానులా? వివేకవంతులు మాత్రమే హితబోధను స్వీకరిస్తారు. 20. వారు అల్లాహ్‌తో చేసుకున్న ఒడంబడికను నెరవేరుస్తారు. దానిని ధృడపరిచిన తరువాత భంగపరచరు. 21. స్థిర పరచండి అని అల్లాహ్ ఆదేశించిన సంబంధాలను స్థిరపరుస్తారు. తమ ప్రభువునకు భయపడుతూ ఉంటారు. కఠినంగా ప్రవర్తించడంజరుగుతుందేమోనని భయపడుతూ ఉంటారు. 22. తమ ప్రభువు ప్రసన్నతకోసం సహనంతో వ్యవహరిస్తారు. నమాజును స్థాపిస్తారు. మేము ప్రసాదించిన ఉపాధినుండి బహిరంగంగా ఖర్చుచేస్తారు. చెడును మంచి ద్వారా పారద్రోలుతారు. వారికోసమే పరలోక గృహం ఉంది. 23. శాస్వత ఉద్యాన వనాల్లో వారి పూర్వీకులలో, వారి భార్యల్లో, వారి సంతానంలో సజ్జనులయినవారుకూడా ప్రవేశిస్తారు. ప్రతివైపు నుండి దైవదూతలు వారికి స్వాగతం పలకటానికి వస్తారు. 24. వారితో ఇలా అంటారు ''మీపై శాంతి కురియు గాక! సహనం వహించినందుకు బదులుగా, ఎంత గొప్పది ఈ పరలోక నివాసం. 25. ఇక అల్లాహ్ చేసుకున్న ఒప్పందాన్ని ధృడపరచిన తరువాత భంగపరిచేవారు, అల్లాహ్ కలపమని ఆదేశించిన సంబంధాలను త్రెంచేవారూ, భూమిపై కల్లోలాన్ని వ్యాపింపజేసేవారూ, వీరి పైనే శాపం పడుగాక! వారి కొరకు పరలోకంలో బహు చెడ్డ నివాసం ఉంది. 26. అల్లాహ్ తన ఇష్టప్రకారం కొందరికి అధికంగా జీవనోపాధిని ప్రసాదిస్తాడు. మరికొందరికి అల్పంగా జీవనోపాధిని ప్రసాదిస్తాడు వారు భూలోక జీవితంతో సంతోష పడ్డారు. వాస్తవానికి పరలోకం ముందు ప్రాపంచిక జీవితం ఒక అత్యల్పసంపదతప్ప మరేమీ కాదు. 27. తిరస్కరించిన ఈ ప్రజలు ఇలా అంటారు. ''ఈవ్యక్తిపై ఇతని ప్రభువు తరపునుండి సూచన ఏదైనా ఎందుకు అవతరించలేదు'' ఇలాపలుకు ''అల్లాహ్ తాను కోరిని వారిని మార్గ భ్రష్టులుగా చేస్తాడు. తనవైపు మరలేవారికి మార్గదర్శకత్వం ప్రసాదిస్తాడు.

وَاَمَّا مَا يَنْفَعُ النَّاسَ فَيَمْكُثُ فِي الْاَرْضِ ۚ كَذٰلِكَ
يَضْرِبُ اللّٰهُ الْاَمْثَالَ ۝17 لِلَّذِيْنَ اسْتَجَابُوْا لِرَبِّهِمُ
الْحُسْنٰى ۚ وَالَّذِيْنَ لَمْ يَسْتَجِيْبُوْا لَهٗ لَوْ اَنَّ لَهُمْ مَّا
فِي الْاَرْضِ جَمِيْعًا وَّمِثْلَهٗ مَعَهٗ لَافْتَدَوْا بِهٖ ۚ
اُولٰٓئِكَ لَهُمْ سُوْٓءُ الْحِسَابِ ۙ وَمَاْوٰىهُمْ جَهَنَّمُ ۚ وَ
بِئْسَ الْمِهَادُ ۝18 اَفَمَنْ يَّعْلَمُ اَنَّمَآ اُنْزِلَ اِلَيْكَ
مِنْ رَّبِّكَ الْحَقُّ كَمَنْ هُوَ اَعْمٰى ۚ اِنَّمَا يَتَذَكَّرُ
اُولُوا الْاَلْبَابِ ۝19 الَّذِيْنَ يُوْفُوْنَ بِعَهْدِ اللّٰهِ وَلَا
يَنْقُضُوْنَ الْمِيْثَاقَ ۝20 وَالَّذِيْنَ يَصِلُوْنَ مَآ اَمَرَ اللّٰهُ
بِهٖٓ اَنْ يُّوْصَلَ وَيَخْشَوْنَ رَبَّهُمْ وَيَخَافُوْنَ سُوْٓءَ
الْحِسَابِ ۝21 وَالَّذِيْنَ صَبَرُوا ابْتِغَآءَ وَجْهِ رَبِّهِمْ وَ
اَقَامُوا الصَّلٰوةَ وَاَنْفَقُوْا مِمَّا رَزَقْنٰهُمْ سِرًّا وَّعَلَانِيَةً
وَّيَدْرَءُوْنَ بِالْحَسَنَةِ السَّيِّئَةَ اُولٰٓئِكَ لَهُمْ عُقْبَى
الدَّارِ ۝22 جَنّٰتُ عَدْنٍ يَّدْخُلُوْنَهَا وَمَنْ صَلَحَ مِنْ
اٰبَآئِهِمْ وَاَزْوَاجِهِمْ وَذُرِّيّٰتِهِمْ وَالْمَلٰٓئِكَةُ يَدْخُلُوْنَ
عَلَيْهِمْ مِّنْ كُلِّ بَابٍ ۝23 سَلٰمٌ عَلَيْكُمْ بِمَا صَبَرْتُمْ فَنِعْمَ
عُقْبَى الدَّارِ ۝24 وَالَّذِيْنَ يَنْقُضُوْنَ عَهْدَ اللّٰهِ مِنْ بَعْدِ
مِيْثَاقِهٖ وَيَقْطَعُوْنَ مَآ اَمَرَ اللّٰهُ بِهٖٓ اَنْ يُّوْصَلَ وَ
يُفْسِدُوْنَ فِي الْاَرْضِ ۙ اُولٰٓئِكَ لَهُمُ اللَّعْنَةُ وَلَهُمْ
سُوْٓءُ الدَّارِ ۝25 اَللّٰهُ يَبْسُطُ الرِّزْقَ لِمَنْ يَّشَآءُ وَ
يَقْدِرُ ۚ وَفَرِحُوْا بِالْحَيٰوةِ الدُّنْيَا ۚ وَمَا الْحَيٰوةُ الدُّنْيَا
فِي الْاٰخِرَةِ اِلَّا مَتَاعٌ ۝26 وَيَقُوْلُ الَّذِيْنَ كَفَرُوْا لَوْلَآ
اُنْزِلَ عَلَيْهِ اٰيَةٌ مِّنْ رَّبِّهٖ ۚ قُلْ اِنَّ اللّٰهَ يُضِلُّ مَنْ
يَّشَآءُ وَيَهْدِيْٓ اِلَيْهِ مَنْ اَنَابَ ۝27 الَّذِيْنَ اٰمَنُوْا

28.ఇటువంటి విశ్వసించిన వారి హృదయాలకు అల్లాహ్ జపంవల్ల తృప్తి కలుగుతుంది. గుర్తుంచుకోండి! అల్లాహ్ స్మరణ వల్లే హృదయాలకు తృప్తిపొందే భాగ్యం కలుగుతుంది. 29. విశ్వసించి, సత్కార్యాలు చేసేవారే సౌభాగ్యవంతులు. వారికొరకు గొప్ప నివాసం ఉంది. 30. ఓ ప్రవక్తా! అదేవిధంగా వేంవు నిన్ను ప్రవక్తగా నియుమించి ఒకజాతివద్దకు, పంపాము దానికి పూర్వం ఎన్నో జాతులు గతించాయి. ఆజాతి ప్రజలకు మేము నీపై అవతరింవ జేసిన సందేశాన్ని నీవు వినిపించేందుకు గానూ వారు కరుణామయున్ని తిరస్కరిస్తున్నారు. వారితో ఇలా పలుకు ''ఆయనే నా ప్రభువు. ఆయున తప్ప మరొక ఆరాధ్యుడు లేడు ఆయున్నే నేను నమ్ముకున్నాను. ఆయనే నా ఏకైక ఆశ్రయం. 31. పర్వతాలను నడిపంచే, భూమిని బ్రద్దలు చేసే, మృతులను సమాధుల నుండి బయటికి రప్పించి మాట్లాడించే ఖుర్ఆన్ను అవతరింప జేస్తే ఏమైంది? అధికారమంతా అల్లాహ్ చేతుల్లోనే ఉంది. అల్లాహ్ గనుక కోరితే మానవులందరికీ మార్గం చూపేవాడు అనే విషయాన్ని గురించి విశ్వాసులు ఆశ వదులుకోలేదా? అల్లాహ్ను తిరస్కరించిన వారిపైకి వారి చేష్టలు కారణంగా ఏదో ఒక ఆవద వస్తూనే ఉంటుంది. లేదా వారి ఇళ్ళకు సమీపంలో ఎక్కడైనా దిగుతుంది. అల్లాహ్ వాగ్దానం వచ్చేవరకూ ఈ పరంపర ఈ విధంగానే ఉంటుంది. నిస్సందేహంగా అల్లాహ్ తన వాగ్దానాన్ని భంగపరచడు. 32. నీకు పూర్వంకూడా చాలా మంది ప్రవక్తలను ఎగతాళి చెయ్యటం జరిగింది. కాని నేను ఎల్లప్పుడు తిరస్కారులకు కొంత సడలింపు ఇచ్చాను. చివరకు వారిని పట్టుకున్నాను చూడండి నా శిక్ష ఎంత కఠినంగా ఉంటుందో! 33. ప్రతి మనిషి యొుక్క సంపాదన పై కన్ను వేసి ఉండే వానికి భాగస్వాములుగా నిలబెట్టే ప్రజలు ప్రవక్తా! వారితో ఇలా పలుకు కొంచెం వారెవరో వారి పేర్లేమిటో చెప్పండి. తన భూమిలో ఉన్నట్లు అల్లాహ్కు తెలియని క్రొత్త విషయాన్ని గురించి మీరు ఆయనకు తెలుపుతున్నారా? యదార్థం ఏమిటంటే సత్యతిరస్కారులకు వారి కుట్రలు ఆకర్షకములుగా చెయ్యబడ్డాయి. వారు మార్గ భ్రష్టత్వానికి గురయ్యారు. అల్లాహ్ మార్గభ్రష్టులుగా చేసినవారిని మార్గం చూపే వాడెవడూ లేడు. 34. ఇటువంటి వారికి ఇహలోక జీవితంలోనే శిక్షపడుతుంది. పరలోక శిక్ష దీని కంటే ఎంతో కఠినంగా ఉంటుంది. అల్లాహ్ నుండి వారిని రక్షించేవాడెవడూ ఉండడు.

وَتَطْمَئِنُّ قُلُوبُهُم بِذِكْرِ اللَّهِ ۗ أَلَا بِذِكْرِ اللَّهِ
تَطْمَئِنُّ الْقُلُوبُ ﴿٢٨﴾ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ
طُوبَىٰ لَهُمْ وَحُسْنُ مَآبٍ ﴿٢٩﴾ كَذَٰلِكَ أَرْسَلْنَاكَ فِي
أُمَّةٍ قَدْ خَلَتْ مِن قَبْلِهَا أُمَمٌ لِّتَتْلُوَ عَلَيْهِمُ
الَّذِي أَوْحَيْنَا إِلَيْكَ وَهُمْ يَكْفُرُونَ بِالرَّحْمَٰنِ ۚ قُلْ
هُوَ رَبِّي لَا إِلَٰهَ إِلَّا هُوَ عَلَيْهِ تَوَكَّلْتُ وَإِلَيْهِ
مَتَابِ ﴿٣٠﴾ وَلَوْ أَنَّ قُرْآنًا سُيِّرَتْ بِهِ الْجِبَالُ أَوْ
قُطِّعَتْ بِهِ الْأَرْضُ أَوْ كُلِّمَ بِهِ الْمَوْتَىٰ ۗ بَل لِّلَّهِ
الْأَمْرُ جَمِيعًا ۗ أَفَلَمْ يَيْأَسِ الَّذِينَ آمَنُوا أَن لَّوْ
يَشَاءُ اللَّهُ لَهَدَى النَّاسَ جَمِيعًا ۗ وَلَا يَزَالُ
الَّذِينَ كَفَرُوا تُصِيبُهُم بِمَا صَنَعُوا قَارِعَةٌ أَوْ تَحُلُّ
قَرِيبًا مِّن دَارِهِمْ حَتَّىٰ يَأْتِيَ وَعْدُ اللَّهِ ۚ إِنَّ اللَّهَ لَا
يُخْلِفُ الْمِيعَادَ ﴿٣١﴾ وَلَقَدِ اسْتُهْزِئَ بِرُسُلٍ مِّن
قَبْلِكَ فَأَمْلَيْتُ لِلَّذِينَ كَفَرُوا ثُمَّ أَخَذْتُهُمْ ۖ فَكَيْفَ
كَانَ عِقَابِ ﴿٣٢﴾ أَفَمَنْ هُوَ قَائِمٌ عَلَىٰ كُلِّ نَفْسٍ بِمَا
كَسَبَتْ ۗ وَجَعَلُوا لِلَّهِ شُرَكَاءَ قُلْ سَمُّوهُمْ ۚ أَمْ
تُنَبِّئُونَهُ بِمَا لَا يَعْلَمُ فِي الْأَرْضِ أَم بِظَاهِرٍ مِّنَ
الْقَوْلِ ۗ بَلْ زُيِّنَ لِلَّذِينَ كَفَرُوا مَكْرُهُمْ وَصُدُّوا
عَنِ السَّبِيلِ ۗ وَمَن يُضْلِلِ اللَّهُ فَمَا لَهُ مِنْ هَادٍ ﴿٣٣﴾
لَهُمْ عَذَابٌ فِي الْحَيَاةِ الدُّنْيَا ۖ وَلَعَذَابُ الْآخِرَةِ أَشَقُّ ۖ
وَمَا لَهُم مِّنَ اللَّهِ مِن وَاقٍ ﴿٣٤﴾

**వాక్యాల సంబంధం**

వెనుకటి వాక్యాల్లో రుజుమార్గము వక్ర మార్గాల గురించి ప్రస్తావించబడింది. అల్లాహ్ ఆరాధన వైపు ఆహ్వానించటం వాస్తవం మరియు సరియైనది. అల్లాహ్‌ను వదిలి ఇతరులను ఆరాధించుట మహాపాపము. ఈ విషయానికి రెండు ఉదాహరణలు ఇవ్వబడ్డాయి. నీరు మరియు నురగ. నురగ నీటిని కప్పివేస్తుంది. కాని నీరు వాస్తవం నురగ అవాస్తవం. నురగ తొలగిపోయేది ఇదే విధంగా ఫిర్‌ఔను, నమ్రూద్, అబూజహల్ లాంటి వారు ప్రపంచంలో కనబడతారు కాని వీరందరూ ఓడిపోయే, నాశనం అయ్యేవారే. ప్రపంచంలో విశ్వాసులు బలహీనులుగా కనబడతారు. అయితే సాఫల్యం పొందేవారు, గెలిచే వారు వీరే. అల్లాహ్ (త) ఆకాశాన్నుండి వర్షం కురిపించాడు దానివల్ల నదులు, కాలువలు నిండుగా ప్రవహిస్తాయి. నీరు ప్రజలకు పనికి వస్తుంది. నురగ అదృశ్యమవుతంది. ఈ విధంగా ప్రజలు అర్థంచేసుకోవటానికి అల్లాహ్ (త) ఉపమానాలు వివరిస్తున్నాడు.

**17-34 వాక్యాల వ్యాఖ్యానం**

అంటే ఖుర్‌ఆన్ అవతరణ వర్షంతో పోల్చబడింది. ఎందుకంటే ఖుర్‌ఆన్ వర్షంలా అందరికీ చెందినది ఇంకా హృదయాలు, నదులు, కాలువలతో పోల్చబడ్డాయి. కాలువల్లోనీరు నిలుస్తుంది. అదే విధంగా ఖుర్‌ఆన్, విశ్వాసుల హృదయాల్లో నిలుస్తుంది. నురగ ద్రవపదార్థాల పై ఏర్పడుతుంది. కాని కొద్దిసేపటికే అది అదృశ్యమవుతుంది. అవిశ్వాసం నురగలాంటిది. రెండవ ఉదాహరణ ఆభరణాలు, గిన్నెలు తయారుచేయడానికి ధాతువులను కరిగించడం జరుగుతుంది. అందులోకూడా నురగ వస్తుంది. అంటే మలిన పదార్థాలు, చూస్తూఉండగానే నురగ అదృశ్యమవుతుంది. అంటే సత్యాసత్యాలు పరస్పరం పోరాడుతాయి. అసత్యం నిలకడగా ఉండదు. నురగ అదృశ్యమవుతుంది. అసలు ధాతువు మిగిలిపోతుంది అదేవింధంగా సత్యం మిగిలి ఉంటుంది. అసత్యం తొలగిపోతుంది. అల్లాహ్ ఖుర్‌ఆన్‌లో ప్రజల్ని వివరించటానికి ఉదాహరణలు ఇవ్వటం జరిగింది. సూరే బఖరహ్

ప్రారంభంలో, సూరే నూర్ 39, 40 లో ఉపమానాలు ఇవ్వబడ్డాయి. (అహ్‌సనుల్‌బయాన్)

ఒక హదీసులో ఇలా ఉంది తీర్పుదినం నాడు యూదులను ఏంకావాలని ప్రశ్నించడం జరుగుతుంది. వాళ్ళు ఇలా అంటారు ''ఓప్రభూ చాలా దాహం వేస్తుంది. కొంచెం నీళ్ళు ఇప్పించండి ''వెళ్ళి నీళ్ళు ఎందుకు త్రాగరు'' అని అనటం జరుగుతుంది. అప్పుడు నరకంవారికి నీళ్ళలా కనబడుతుంది. దూరం నుంచి ఇసుక నీళ్ళలా కనబడినట్లు.

ప్రవక్త (స) నాకు ఇచ్చి పంపించబడిన మార్గ దర్శకం, జ్ఞానం వర్షం లాంటిది. ఆకాశంనుండి భూమిపై పడింది. ఒక భాగం దాన్ని పీల్చుకుంది దానిద్వారా పంటలు, పళ్ళు, ఆహారధాన్యాలు బాగాపండాయి. ఇంకో భాగం దాన్ని పీల్చుకోలేక పోయింది. నీరు అక్కడ నిల్చివుంది దాని ద్వారా ప్రజలు లాభం పొందారు. ప్రజలు త్రాగారు అలాగే జంతువులకు త్రాపించారు. వ్యవసాయం కూడా చేసారు ఇంకో భాగం నీటిని పీల్చనూ లేదూ, దాన్ని నిలువ చేయనూ లేదు. మొదటి ఉపమానం ఒక వ్యక్తివంటిది. విద్యను అభ్యసించువాడు తనూ లాభం పొందుతాడు, ఇతరులకూ లాభం చేకూర్చుతాడు. రెండవవాడు దానివల్ల లాభం పొందలేదు. కాని ఇతరులకు లాభం చేకూర్చాడు. మూడోవ్యక్తి తనూ లాభం పొందలేదు. ఇతరులకూ లాభం చేకూర్చలేదు.

ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు నా ఉపమానం ఒక వ్యక్తి వంటిది మంటవెలిగించాడు మంటలు లేస్తున్నాయి కీటకాలు అందులో పడుతున్నాయి ఆ వ్యక్తి వాటిని మంటల్లో పడకుండా ఆపే ప్రయత్నం చేస్తున్నాడు కాని అవిమంటల్లో పడుతున్నాయి. ఇంకా ఇలా అన్నారు మీరు కీటకాల్లాంటి వారు నేను మిమ్మల్ని మంటలో పడకుండా ఆపుతున్నాను. కాని మీరు నా మాట వినటం లేదు నరకంలో పడుతున్నారు. (ఇబ్నెకసీర్)

**24-34 వాక్యాల వ్యాఖ్యానం :**

విశ్వాసుల గుణాలు, వారి ప్రతి ఫలం

1. వీరు అల్లాహ్ మరియు దాసులతో చేసిన ఒప్పందాలను నెరవేర్చుతారు.

2. అల్లాహ్ ఆదేశించిన అల్లాహ్ మరియు దాసుల హక్కులను నెరవేర్చుతారు. దైవప్రవక్తలను, దైవ గ్రంథాలను విశ్వసిస్తారు. బంధువులను ఆదరిస్తారు. ప్రవక్త (స), ముస్లింలతో మంచి సంబంధాలు కలిగి ఉంటారు. విశ్వాసులు పరస్పరం సోదరులు. తమ మిత్రులను, సేవకులను పొరుగువారిని సహ ప్రయాణీకులను ప్రోత్సహిస్తారు. 3. దైవభీతి కలిగి ఉంటారు. అల్లాహ్ ఆజ్ఞా పాలన చేస్తారు. నిషిద్ధాలకు దూరంగా ఉంటారు. 4. తీర్పుదినానికి భయపడతారు. ఎల్లప్పుడు ఆత్మపరిశీలన చేస్తుంటారు. 5. అల్లాహ్ ధర్మాచరణలో వచ్చే ఆపదల పట్ల కష్టనష్టాల్లో ఓర్పు వహిస్తారు. 6. అయిదు పూటలా వినయ విధేయతలతో ప్రవక్తసాంప్రదాయం ప్రకారం నమాజ్ స్థాపిస్తారు. 7. అల్లాహ్ ప్రసాదించిన దానిలో నుంచి అల్లాహ్ మార్గంలో రహస్యంగా బహిరంగంగా ఖర్చు చేస్తారు. 8. చెడుకు మంచి ద్వారా సమాధానం ఇస్తారు. అనుకోకుండా పాపానికి పాల్పడితే పుణ్యం చేస్తారు. తమపై అత్యాచారానికి పాల్పడితే క్షమించి వేస్తారు. సంబంధాలు త్రెంచుకున్నవారితో సంబంధాలు ఏర్పరచుకుంటారు. ఇలాంటి వారికి సాఫల్యం ప్రాప్తిస్తుందని, స్వర్గం వారి నివాసం అవుతుందని, వారితో పాటు సజ్జనులైన వారి పెద్దలు, భార్యా బిడ్డలు అందరూ స్వర్గంలో ప్రవేశిస్తారని అల్లాహ్ ఆదేశించాడు.

అంతే కాక ఎవరి వద్ద విశ్వాసం, సత్కార్యం ఉండవో ఇలాంటి వారు స్వర్గంలో ప్రవేశించరు. వారి బంధువులు స్వర్గంలోకి వెళ్ళినా సరే. ఎందుకంటే స్వర్గప్రవేశానికి అర్హత, విశ్వాసం, సత్కార్యం కాని బంధుత్వం కాదు. ఒక హదీసులో ఇలా ఉంది ''ఎవరి ఖర్మ వారిని నాశనం చేస్తే వారిని వారివంశం ఎటువంటి లాభం చేకూర్చలేదు (ముస్లిము-కితబుజ్జిక్ర్, అద్దు ఆ) ఆ తరువాత అల్లాహ్ (త) పాపాత్ముల పర్యవసానం గురించి పేర్కొన్నాడు. 31. ఈ వాక్యం గురించి ఇమామ్‌షౌని ఇలాఅంటున్నారు. ఇది ''విశ్వాసుల ప్రశ్నకు సమాధానం. అవిశ్వాసులు ప్రవక్త (స) తో మక్కా లో ఉన్న కొండలను తొలగిద్దామని దాని వల్ల మక్కానగరం చాలా విశాలంగా తయారవుతుందని అన్నారు అప్పుడు అల్లాహ్ (త) వారి కల్లోలపూరిత నిర్ణయాన్ని , ఖుర్‌ఆన్ గొప్పతనాన్ని ప్రస్తావిస్తూ ''ఖుర్‌ఆన్ పఠనంవల్ల కొండలు నడిచినా భూమి ముక్కలుగా అయినా, మృతులు మాట్లాడినా అవిశ్వాసులు తమధిక్కార వైఖరిని వదలరని ఇంకా విశ్వసించరని తెలియపర్చాడు. ఒకవేళ అల్లాహ్ కోరితే మానవులందరూ విధేయులుగానే సృష్టించేవారు విశ్వాసం అనేది అల్లాహ్ చేతుల్లో ఉంది. ఒక వేళ అల్లాహ్ (త) కోరితే నిదర్శనాలు చూడకుండానే అవిశ్వాసులు విశ్వసించేవారు. కానిఅల్లాహ్ అలా చేయలేదు పర్వతాలు కదులుట, భూమి ముక్కలగుట, శవాలు మాట్లాడుట ఇంకా ఇతర నిదర్శనాలు వీరి పరిస్థితిని మార్చలేవు.

(తైసీరు ర్రహ్మాన్)

33. అల్లాహ్ ప్రజల మంచి చెడులుతెలిసిన వాడు ఆయనకు అన్నీ తెలుసు. వారితో విగ్రహాల పేర్లు అడగమనీ ఇవన్నీ అవాస్తవాలని తేలిపోతుందని ప్రవక్తకు ఆదేశించటం జరిగింది. లేని విషయాలను గురించి అల్లాహ్‌కు తెలియజేస్తారా? వాటిపేర్లను మీరే కల్పించారు. మీరే వారికి లాభ, నష్టాలు చేకూర్చేవారుగా భావించుకున్నారు. మీరే వారిని ఆరాధిస్తున్నారు. వీటిటన్నింటికీ మీ వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. అల్లాహ్ వారి కోసం మార్గదర్శకాన్ని అవతరింపజేసాడు. కానివారికి అది నచ్చటం లేదు.

(25/41) (36-39) (37-16) (అల్‌ఫజ్‌లుల్ కబీర్)

---

**35-43 వాక్యాల అనువాదం:**

35. భక్తులకు వాగ్దానం చెయ్యబడిన స్వర్గం ఇలా ఉంటుంది. దాని క్రింద కాలువలుప్రవహిస్తూ ఉంటాయి. దాని ఫలాలు, నీడలు శాశ్వతమైనవి. భయభక్తులు కలవారికి లభించే ప్రతిఫలం ఇలా ఉంటుంది. అయితే సత్య తిరస్కారుల ప్రతిఫలం మాత్రం నరకం అవుతుంది. 36. మేము ఇంతకు ముందు గ్రంథాన్ని ఇచ్చిన వారు నీపై అవతరింపజేసిన గ్రంథం పట్ల సంతోషంగా ఉన్నారు. అయితే దాని లోని కొన్ని విషయాలను నమ్మని వారు కూడా వివిధ వర్గాల్లో కొందరున్నారు. ఇలా పలుకు నేను అల్లాహ్‌నే ఆరాధించాలని ఇంకా నేను ఆయనకు భాగస్వాములుగ నిలబెట్టకూడదని మాత్రమే నాకు ఆదేశించబడింది. కనుక నేను ఆయనవైపునకే ఆహ్వానిస్తున్నాను. నేను ఇంకా ఆయనవైపునకే మరులుతాను. 37. ఈవిధంగా మేము ఈ గ్రంథాన్ని అరబీ ఆదేశంగా అవతరింప జేసాము. ఒక వేళ నీవు ఈ జ్ఞానం నీ వద్దకు వచ్చిన తర్వాత కూడా ప్రజల మనో కాంక్షలను అనుసరిస్తే, అల్లాహ్ నుండి నిన్ను రక్షించే వాడుగానీ నీకు సహాయపడే వాడుగానీ ఎవడూ ఉండడు. 38. నీకుపూర్వం కూడా మేము చాలా మంది ప్రవక్తలను పంపాము. మేము వారిని భార్యా బిడ్డలు గల వారుగానే చేసాము. అల్లాహ్ ఆజ్ఞలేకుండా ఏ సూచననూ స్వయంగా తెచ్చి చూపే శక్తి ఏ ప్రవక్తకూ లేదు. ప్రతి యుగానికి ఒక గ్రంథం ఉంది. 39. అల్లాహ్ తాను కోరిన దాన్ని రద్దుచేస్తాడు, తానుకోరిన దాన్ని స్థిరంగా ఉంచుతాడు. అసలు దివ్యగ్రంథం ఆయన వద్దే ఉంది. 40. ఏ చెడు పర్యవసానాన్ని గురించి మేము వారిని బెదిరిస్తామో. అందులో ఒక భాగాన్ని మేము నీ జీవిత కాలంలో చూపించినా లేదా అది సంభవించే ముందే నిన్ను మేము లేపుకున్నా నీ బాధ్యత మాత్రం సందేశాన్ని అందజేయటమే. లెక్క తీసుకోవటం మా బాధ్యత.

مَثَلُ الْجَنَّةِ الَّتِي
وُعِدَ الْمُتَّقُونَ ۖ تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ ۖ أُكُلُهَا
دَائِمٌ وَظِلُّهَا ۚ تِلْكَ عُقْبَى الَّذِينَ اتَّقَوا ۖ وَّعُقْبَى
الْكَافِرِينَ النَّارُ ﴿٣٥﴾ وَالَّذِينَ آتَيْنَاهُمُ الْكِتَابَ يَفْرَحُونَ
بِمَا أُنزِلَ إِلَيْكَ ۖ وَمِنَ الْأَحْزَابِ مَن يُنكِرُ بَعْضَهُ ۚ
قُلْ إِنَّمَا أُمِرْتُ أَنْ أَعْبُدَ اللَّهَ وَلَا أُشْرِكَ بِهِ ۚ
إِلَيْهِ أَدْعُو وَإِلَيْهِ مَآبِ ﴿٣٦﴾ وَكَذَٰلِكَ أَنزَلْنَاهُ
حُكْمًا عَرَبِيًّا ۚ وَلَئِنِ اتَّبَعْتَ أَهْوَاءَهُم بَعْدَ مَا
جَاءَكَ مِنَ الْعِلْمِ مَا لَكَ مِنَ اللَّهِ مِن وَلِيٍّ وَلَا
وَاقٍ ﴿٣٧﴾ وَلَقَدْ أَرْسَلْنَا رُسُلًا مِّن قَبْلِكَ وَجَعَلْنَا
لَهُمْ أَزْوَاجًا وَذُرِّيَّةً ۚ وَمَا كَانَ لِرَسُولٍ أَن
يَأْتِيَ بِآيَةٍ إِلَّا بِإِذْنِ اللَّهِ ۗ لِكُلِّ أَجَلٍ كِتَابٌ ﴿٣٨﴾
يَمْحُو اللَّهُ مَا يَشَاءُ وَيُثْبِتُ ۖ وَعِندَهُ أُمُّ
الْكِتَابِ ﴿٣٩﴾ وَإِن مَّا نُرِيَنَّكَ بَعْضَ الَّذِي نَعِدُهُمْ
أَوْ نَتَوَفَّيَنَّكَ فَإِنَّمَا عَلَيْكَ الْبَلَاغُ وَعَلَيْنَا
الْحِسَابُ ﴿٤٠﴾ أَوَلَمْ يَرَوْا أَنَّا نَأْتِي الْأَرْضَ نَنقُصُهَا
مِنْ أَطْرَافِهَا ۚ وَاللَّهُ يَحْكُمُ لَا مُعَقِّبَ لِحُكْمِهِ ۚ

41. మేము ఈ భూభాగాన్ని అన్ని వైపులనుండి తగ్గిస్తూ వస్తున్నది ఈ ప్రజలు చూడటం లేదా? అల్లాహ్ మాత్రమే ఆజ్ఞాపిస్తున్నాడు. ఆయన ఆజ్ఞను పునఃపరిశీలించగల వాడెవడూ లేడు. ఆయన శరవేగంగా లెక్కతీసుకునేవాడు. 42. వారికి పూర్వం గతించిన ప్రజలు కూడా కుట్రలు పన్నారు పన్నాగం అనేది అల్లాహ్ చేతుల్లోనే ఉంది. ఎవరు ఏమి సంపాదిస్తారో ఆయనకు తెలుసు. పరలోక సుఖాలు ఎవరి కోసమో త్వరలోనే అవిశ్వాసులు తెలుసుకుంటారు. 43. ఈ తిరస్కారులు ''నీవు పంపబడిన వాడవు కావు'' అని అంటున్నారు. ఇలాఅను ''నాకూ మీకూ మధ్య అల్లాహ్ సాక్ష్యం చాలు. ''ఆపై దివ్యగ్రంథ జ్ఞానం కలవాడి సాక్ష్యం చాలు.

وَهُوَ سَرِيعُ الْحِسَابِ ۝٤١ وَقَدْ مَكَرَ الَّذِينَ مِنْ
قَبْلِهِمْ فَلِلَّهِ الْمَكْرُ جَمِيعًا ۖ يَعْلَمُ مَا تَكْسِبُ كُلُّ
نَفْسٍ ۗ وَسَيَعْلَمُ الْكُفَّارُ لِمَنْ عُقْبَى الدَّارِ ۝٤٢ وَيَقُولُ
الَّذِينَ كَفَرُوا لَسْتَ مُرْسَلًا ۚ قُلْ كَفَىٰ بِاللَّهِ شَهِيدًا
بَيْنِي وَبَيْنَكُمْ وَمَنْ عِنْدَهُ عِلْمُ الْكِتَابِ ۝٤٣

---

**వాక్యాల సంబంధం:**

వెనుకటి వాక్యాల్లో సత్యాసత్యాల పోరాటంలోవి జయం సత్యానిదేనని, అపజయం అసత్యానిదేనని, ఇంకా ఈ లోకంలో సాఫల్యం కేవలం విశ్వాసులదేనని, అవిశ్వాసులు సాఫల్యం పొందలేరని పేర్కొనబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో విశ్వాసుల కొరకు పరలోకంలో స్వర్గభోగ భాగ్యాలు ఉన్నాయని అవిశ్వాసుల కొరకు నరకంలో కఠినశిక్ష ఉంది అని పేర్కొనబడింది. విశ్వాసులతో వాగ్దానం చేయబడిన స్వర్గంలో కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి. దాని పళ్ళు నీడలు శాశ్వతమైనవి ఇవి దైవభీతిపరులకు, అయితే నరకం అవిశ్వాసులకు మాత్రమే.

35-43 వాక్యాల వ్యాఖ్యానం:

ఈవాక్యంలో అదృష్టవంతుల, దురదృష్టవంతుల గురించి ప్రస్తావించబడింది. దైవభీతి పరులతో వాగ్దానం చేయబడిన స్వర్గంలో కాలువలు ప్రవహిస్తుంటాయని, (15-47) ఇందులో నీటి కాలువలు, పాలకాలువలు, మధుపానీయాల కాలువలు, తేనె కాలువలు ప్రవహిస్తుంటాయని, అన్ని రకాల పళ్ళు ఉంటాయని ఇవన్నీ దైవభీతి పరులకు వారి ప్రభువు తరుపున కానుకలని వివరించడం జరిగింది. విశ్వసించి సత్కార్యాలు చేసిన వారికి స్వర్గ నివాసం లభిస్తుంది. అందులో కాలువలు ప్రవహిస్తుంటాయి. అక్కడ శాశ్వత జీవితం లభిస్తుంది. వారికొరకు పరిశుద్ధభార్యలు ఉంటారు. ఇంకా మేము వారిని చల్లని నీడల్లో ప్రవేశింపజేస్తాము. (4-57)

ప్రవక్త (స) ఇలాప్రవచించారు ''స్వర్గంలో ఒక వృక్షం ఉంది. దాని నీడ ఎంత విశాలంగా ఉంటుందంటే ఒకవ్యక్తి గుర్రంపై వందసంవత్సరాలు ప్రయాణం చేసినా దాన్ని దాటలేడు'' ఆతరువాత ప్రవక్త (స) ఖుర్‌ఆన్ పఠించి విన్పించారు. (బుఖారీ ముస్లిమ్) ఖుర్‌ఆన్‌లో చాలా చోట్ల స్వర్గ, నరకాల గురించి ప్రస్తావించబడింది. ఈవిధంగా వారిని స్వర్గం పట్ల మనోకాంక్షపెరిగేటట్లు, నరకమంటే ద్వేషం కలిగేటట్లు చేయడం జరిగింది. స్వర్గవాసులు నరక వాసులు సమానం కారని బోధపరచటం జరిగింది. (20/59) 36,37-ఖుర్‌ఆన్ అవతరణ పట్ల యూదుల, క్రైస్తవుల ఉద్దేశాన్ని వివరించిన తరువాత ప్రవక్త (స) అల్లాహ్‌నే ఆరాధిస్తున్నారని, ఇతరులను అల్లాహ్‌కు భాగస్వాములుగా నిలబెట్టటం లేదని ఇంకా ఇదే ప్రధాన నమ్మకమని దీనిపైనే ధర్మాలన్నీ ఆధారపడి ఉన్నాయని అవిశ్వాసులకు తెలియజేయమని ప్రవక్త (స) కి ఆదేశించటం జరిగింది.

ఖుర్‌ఆన్ ప్రత్యేకతలను, దాని వ్యతిరేకతపై హెచ్చరికలను తెలియజేయటం జరిగింది. అల్లాహ్ (త) ఖుర్‌ఆన్‌ని అరబీ భాషలో అవతరింప జేసాడు. ఇంకా ఇందులో ఇస్లాం ధర్మం యొక్క నియమాలన్నీ పేర్కొనడం జరిగింది. ఖుర్‌ఆన్ జ్ఞానం పొందిన తరువాత కూడా యూదుల, క్రైస్తవుల మనోకాంక్షలను అనుసరిస్తే అల్లాహ్ నుండి మిమ్మల్ని ఎవరూ రక్షించలేరని ప్రవక్త (స) ను హెచ్చరించటం జరిగింది. (తైసీరుల్ ఖుర్‌ఆన్)

## సూరే ఇబ్రాహీమ్

పరిచయం:- సూరే ఇబ్రాహీమ్ మక్కాలో అవతరించబడినది. ఇందులో 52 వాక్యాలు, 7 రుకూలు ఉన్నాయి. ఇబ్రాహీమ్ (అ) కాబతుల్లాహ్ నిర్మించిన తరువాత తన ప్రభువును ప్రార్థించారు. ఆ కోరికలన్నీ ఇస్లామీయ సమాజం ఏర్పడిన తర్వాత పూర్తి అయ్యాయి. కాబతుల్లాహ్ దైవగృహం ప్రదక్షిణ కొరకు, ముస్లిముల ఖిబ్లాగా నియమించబడుట మొదలైనవి. ఇబ్రాహీమ్ (అ) మరియు అతని దుఆల కారణంగా ఈసూరాపేరు ''ఇబ్రహీమ్'' అని పెట్టబడింది.

అవతరణ కాలం:- మక్కా చివరిదశలో అవతరించబడిన సూరాల్లా ఉంది. సూరే రఅద్‌కి సమీప కాలంలోనే అవతరించబడినట్లు అనిపిస్తుంది. తిరస్కారులు తమ ప్రవక్తలతో ''మీరు మా ధర్మంలో తిరిగి రావాలి లేదా మేము మిమ్మల్ని మా దేశం నుండిబహిష్కరిస్తాం అని అన్నారు. ఈ సూచన ప్రకారం ఆ సమయంలో మక్కాలో ముస్లిములపై హింసలూ, దౌర్జన్యాలు చివరిస్థాయికి చేరుకున్నాయి. మక్కా విశ్వాసులు వెనుకటి జాతుల్లా తమప్రాంతంలో ఉన్న విశ్వాసులను తమ పట్టణాల నుండి ఏరి వేసేందుకు నిర్ణయించుకున్నారు. అందువల్ల వారికి ఇతర జాతుల్లా హెచ్చరించడం జరిగింది. విశ్వాసులను వెనుకటి వారిని ఓదార్చినట్లు ఓదార్చబడింది. అదేవిధంగా చివరి రుకూద్వారా కూడా ఈసూరామక్కా చివరిదశకు సంబంధించినదని విధితమవుతుంది.

ప్రధానాంశము:- ప్రవక్త (స) సందేశాన్ని తిరస్కరించిన అవిశ్వాసులు ప్రవక్త (స) సందేశాన్ని విఫలం చేయటానికి అనేక రకాలుగా కుట్రలు పన్న సాగారు. అందువల్లే ఈసూరాలో సంబోధించడానికి బదులు వారిని హెచ్చరించడం జరిగింది. ఎందుకంటే అంతకు ముందు వారిని బాధించటం, బోధపరచటం జరిగింది. ఇంత జరిగినా అవిశ్వాసులు తిరస్కారం, ధిక్కారం, శతృత్వం, పెంకితనం, హింసల్లో అధికం కాసాగారు.

సూరేరఅద్‌లో అవిశ్వాసులకు హెచ్చరికలు, విశ్వాసులకు శుభవార్తలు ఇవ్వబడ్డాయి. కాని ఈ సూరాలో బహిరంగంగా హెచ్చరించడం జరిగింది. ఈనాడు మక్కాలో జరుగుతున్న సత్యాసత్యాల సంఘర్షణలో అధర్మంగా వ్యవహరిస్తున్న మీకు మూలం భూమీ కాదు ఆకాశమూ కాదు. వీరి ఉదాహరణ ఒకబలహీనమైన మొక్కలాంటిది.

ఒక స్తైగతోనే దాన్ని పెకిలించవచ్చు. ఇవి ఇప్పటివరకు ఉన్నాయంటే దాన్ని పెకిలించే చేతులు ఉండేవికావు. కానీ ఇప్పుడు ఆచేతులను సృష్టించాడు అతిత్వరగా అల్లాహ్ (త) ఈ వృత్తాంతాన్ని సమాప్తం చేస్తాడు దీనికి విరుద్ధంగా ఇస్లాం సందేశం ఉదాహరణ ఒక మంచి చెట్టును పోలి ఉంది. దాని వేళ్ళు భూమిలో నాటుకొని ఉన్నాయి. దాని కొమ్మలు ఆకాశంవైపు వ్యాపించి ఉన్నాయి. అల్లాహ్ (త) విశ్వాసులను ఇహలోకంలోనూ ధృడత్వాన్ని స్థిరత్వాన్ని ప్రసాదిస్తాడు. తీర్పుదినం నాడు కూడా వారిని సాఫల్యాన్ని ప్రసాదిస్తాడు.

ఈ వాస్తవాన్ని చారిత్రక సారిత్రకు సాక్షాధారాల ద్వారా వివరించానికి మూసా (అ) ఇంకా ఇతర ప్రవక్తల సంఘటనలను పేర్కొనడం జరిగింది. చివరిగా ఇబ్రహీమ్ (అ) గాథను పేర్కొంటూ వారు ఏ ఉద్దేశ్యంతో తన భూమినుండి వలస పోయిరో, అతను ఆభూభాగాన్ని గురించి ఏంప్రార్థించారో అతను తన సంతానాన్ని అతడు స్థిరపరచి మనసులో ఏమికోరుకున్నారో ఇంకా తన ప్రభువుతో ఏమని ప్రార్థించారో ఇవన్నీ అవిశ్వాసుల ముందు ఎట్టినప్పుడు వారు ఎలా ప్రవర్తించాలో అర్థంచేసుకోవాలని వారికి గుర్తుచేయడం జరిగింది.

**1-17 వాక్యాల అనువాదం** **బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీమ్**

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయినా అల్లాహ్ పేరుతో

1. అలిఫ్ లామ్ రా, ఇది ఇక గ్రంథం. మేము దీనిని నీవైపునకు అవతరింపజేసాము. నీవు ప్రజలను వారిప్రభువు అనుమతితో చీకట్ల నుండి వెలికి తీసి వెలుగులోకి తీసుకురావాలని -మహాశక్తి మంతుడు, స్తోత్రాలకు అర్హుడు అయిన దేవుని మార్గం వైపుకు తీసుకురావాలని, 2. ఆ అల్లాహ్ భూమ్యాకాశాల్లో వున్న సమస్తానికీ స్వామి. తిరస్కారులకు కఠినమైన వినాశకరమైన శిక్షపడుగాక. 3. వారు ఇహలోక జీవితాన్ని పరలోక జీవితం కంటే ప్రాధాన్యతనిస్తారు. వారు ప్రజలను అల్లాహ్ మార్గం నుండి వారిస్తారు. వారు ఈ మార్గాన్ని వక్రీకరించాలని కోరుతున్నారు. వారుమార్గ భ్రష్టత్వంలో చాలా దూరం వెళ్ళిపోయారు. 4. మేము ప్రతి ప్రవక్తనూ వారి జాతి భాషలలోనే పంపాము. అతను వారికి స్పష్టంగా తెలియజేయాలని అల్లాహ్ తాను కోరిన వారిని మార్గభ్రష్టులుగా చేస్తాడు. తానుకోరిన వారిని రుజామార్గం చూపుతాడు. మరియు ఆయనే శక్తిగలవాడునూ, వివేకవంతుడూను.5. మేము ఇంతకు ముందు మూసాను మాసూచనలను ఇచ్చి పంపియున్నాము. ఇంకా ఆయనను ''నీజాతి వారిని చీకట్లనుండి వెలుగులోకి తీసుకురా. అల్లాహ్ సంఘటనలను వారికి వినపించి హితబోధ చెయ్యి. నిస్సందేహంగా ఈ సంఘటనల్లో సహనశీలుడు, కృతజ్ఞుడు అయిన ప్రతి మనిషికీ గొప్పసూచనలు ఉన్నాయి. 6. మూసాతన జాతివారితో ఇలా అన్నప్పుడు ''మీకు అల్లాహ్ చేసిన మేలు గుర్తుంచుకోండి. ఆయన మీరు ఫిర్ఔన్ ప్రజల నుండి విముక్తి ప్రసాదించాడు వారుమిమ్మల్ని తీవ్రమైన బాధలకు గురిచేస్తూ ఉండేవారు. మీకువారులను చంపేవారు. మీమార్తైలను విడిచి పెట్టేవారు అయితే ఇందులో మీ ప్రభువు తరువు నుండి ఒక పెద్ద పరీక్ష ఉండేది.

سُوْرَةُ اِبْرٰهِيْمَ مَكِّيَّةٌ

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
الۤرٰ كِتٰبٌ اَنْزَلْنٰهُ اِلَيْكَ لِتُخْرِجَ النَّاسَ مِنَ الظُّلُمٰتِ
اِلَى النُّوْرِ ۙ بِاِذْنِ رَبِّهِمْ اِلٰى صِرَاطِ الْعَزِيْزِ
الْحَمِيْدِ ۙ اللّٰهِ الَّذِيْ لَهٗ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي
الْاَرْضِ ۗ وَوَيْلٌ لِّلْكٰفِرِيْنَ مِنْ عَذَابٍ شَدِيْدِ ۙ
الَّذِيْنَ يَسْتَحِبُّوْنَ الْحَيٰوةَ الدُّنْيَا عَلَى الْاٰخِرَةِ
وَيَصُدُّوْنَ عَنْ سَبِيْلِ اللّٰهِ وَيَبْغُوْنَهَا عِوَجًا ۗ اُولٰۤىِٕكَ
فِيْ ضَلٰلٍۢ بَعِيْدٍ ۝ وَمَاۤ اَرْسَلْنَا مِنْ رَّسُوْلٍ اِلَّا
بِلِسَانِ قَوْمِهٖ لِيُبَيِّنَ لَهُمْ ۗ فَيُضِلُّ اللّٰهُ مَنْ يَّشَاۤءُ
وَيَهْدِيْ مَنْ يَّشَاۤءُ ۗ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ۝ وَلَقَدْ
اَرْسَلْنَا مُوْسٰى بِاٰيٰتِنَاۤ اَنْ اَخْرِجْ قَوْمَكَ مِنَ الظُّلُمٰتِ
اِلَى النُّوْرِ ۙ وَذَكِّرْهُمْ بِاَيّٰىمِ اللّٰهِ ۗ اِنَّ فِيْ ذٰلِكَ
لَاٰيٰتٍ لِّكُلِّ صَبَّارٍ شَكُوْرٍ ۝ وَاِذْ قَالَ مُوْسٰى لِقَوْمِهِ
اذْكُرُوْا نِعْمَةَ اللّٰهِ عَلَيْكُمْ اِذْ اَنْجٰىكُمْ مِّنْ اٰلِ
فِرْعَوْنَ يَسُوْمُوْنَكُمْ سُوْۤءَ الْعَذَابِ وَيُذَبِّحُوْنَ

7. మీప్రభువు ఇలా హెచ్చరించాడు. ''మీరు కృతజ్ఞత చూపితే నేను మిమ్మల్ని ఇంకా అధికంగా ప్రసాదిస్తాను. ఒకవేళ కృతజ్ఞతకు పాల్పడితే నా శిక్ష చాలా కఠినంగా ఉంటుంది. 8. ముసా (అ) ఇలా అన్నాడు. ''మీరూ భూమిపై ఉండే వారందరూ అవిశ్వాసానికి పాల్పడితే, అల్లాహ్ అక్కరలేనివాడు, స్తోత్రాలకు అర్హుడు'' అని తెలుసుకోండి. 9. మీకు పూర్వం గతించిన జాతుల గాధలు మీరు వినలేదా? నూహ్‌జాతి, ఆద్‌జాతి, సమూద్‌జాతి ఇంకా వాటితరువాత వచ్చిన అనేక జాతులూ వాటి గురించి అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. వారి ప్రవక్తలు వారి వద్దకు స్పష్టమైన సూచనలను తీసుకొని వచ్చినప్పుడు వారు తమ చేతులను తమనోటిలో పెట్టుకున్నారు. ఇంకా ఇలా అన్నారు ఏసందేశంతో మీరుపంపబడ్డారో దాన్ని మేము తిరస్కరిస్తున్నాము ఏవిషయంవైపునకు నీవు మమ్మల్ని ఆహ్వానిస్తున్నావో మేముదాన్ని సందేహిస్తున్నాము. 10. వారి ప్రవక్తలు ఇలా అన్నారు భూమ్యాకాశాల కు సృష్టికర్త అయిన అల్లాహ్ పట్ల సందేహమా? ఆయన మీ తప్పులను మన్నించటానికి, మీకు ఒక నిర్ణీత కాలంవరకు వ్యవధి నివ్వటానికి మమ్మల్ని పిలుస్తున్నాడు ''వారిలా అన్నారు'' నీవూ మావంటి ఒక మానవుడవే, మాతాత ముత్తాతల కాలంనుండి ఆరాధించబడుతూ వచ్చిన వాటినుండి నీవు మమ్మల్ని ఆపాలని అనుకుంటున్నావు. అయితే స్పష్టమైన ప్రమాణాన్ని మావద్దకు తీసుకురా''. 11. వారి ప్రవక్తలు వారితో ఇలా అన్నారు. నిస్సందేహంగా మేము మీ వంటి మానవులమే. కాని అల్లాహ్ తన దాసులలో కోరిన వారిని అనుగ్రహిస్తాడు. ఏదైనా సూచన తెచ్చి మీవద్దకు రావటం అనేది మా ఆధీనంలో లేదు. అయితే అల్లాహ్ అనుమతిస్తే తప్ప. విశ్వాసులు అల్లాహ్‌నే నమ్ముకోవాలి. 12. అల్లాహ్ మన జీవన మార్గాలకు దర్శకత్వం వహించినపుడు మనం అల్లాహ్‌ను ఎందుకు నమ్ముకోరాదు. మీరు మమ్మల్ని పెడుతున్న బాధలను ఓర్పుతో సహిస్తాము. నమ్ముకున్నవారు అల్లాహ్‌ను మాత్రమే నమ్ముకోవాలి. 13. చివరకు తిరస్కారులు తమ ప్రవక్తలతో ఇలా అన్నారు. ''మీరు మా మతంలోకి తిరిగి రావాలి లేదా మేము మిమ్మల్ని మాదేశం నుండి బహిష్కరిస్తాము. అప్పుడు వారి ప్రభువు వారికి ఇలా ''వహీ''ని పంపాడు. మేము ఈ దుర్మార్గులను నాశనం చేస్తాము.

أَبْنَآءَكُمْ وَيَسْتَحْيُونَ نِسَآءَكُمْ ۚ وَفِي ذَٰلِكُم بَلَآءٌ مِّن
رَّبِّكُمْ عَظِيمٌ ۝٦ وَإِذْ تَأَذَّنَ رَبُّكُمْ لَئِن شَكَرْتُمْ
لَأَزِيدَنَّكُمْ ۖ وَلَئِن كَفَرْتُمْ إِنَّ عَذَابِي لَشَدِيدٌ ۝٧ وَ
قَالَ مُوسَىٰٓ إِن تَكْفُرُوٓا أَنتُمْ وَمَن فِي ٱلْأَرْضِ
جَمِيعًا فَإِنَّ ٱللَّهَ لَغَنِيٌّ حَمِيدٌ ۝٨ أَلَمْ يَأْتِكُمْ نَبَؤُا
ٱلَّذِينَ مِن قَبْلِكُمْ قَوْمِ نُوحٍ وَعَادٍ وَثَمُودَ ۛ
وَٱلَّذِينَ مِنۢ بَعْدِهِمْ ۛ لَا يَعْلَمُهُمْ إِلَّا ٱللَّهُ ۚ
جَآءَتْهُمْ رُسُلُهُم بِٱلْبَيِّنَٰتِ فَرَدُّوٓا أَيْدِيَهُمْ فِيٓ
أَفْوَٰهِهِمْ وَقَالُوٓا إِنَّا كَفَرْنَا بِمَآ أُرْسِلْتُم بِهِۦ وَإِنَّا
لَفِي شَكٍّ مِّمَّا تَدْعُونَنَآ إِلَيْهِ مُرِيبٍ ۝٩ قَالَتْ
رُسُلُهُمْ أَفِي ٱللَّهِ شَكٌّ فَاطِرِ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ ۖ
يَدْعُوكُمْ لِيَغْفِرَ لَكُم مِّن ذُنُوبِكُمْ وَيُؤَخِّرَكُمْ إِلَىٰٓ
أَجَلٍ مُّسَمًّى ۚ قَالُوٓا إِنْ أَنتُمْ إِلَّا بَشَرٌ مِّثْلُنَا ۖ
تُرِيدُونَ أَن تَصُدُّونَا عَمَّا كَانَ يَعْبُدُ ءَابَآؤُنَا
فَأْتُونَا بِسُلْطَٰنٍ مُّبِينٍ ۝١٠ قَالَتْ لَهُمْ رُسُلُهُمْ إِن
نَّحْنُ إِلَّا بَشَرٌ مِّثْلُكُمْ وَلَٰكِنَّ ٱللَّهَ يَمُنُّ عَلَىٰ مَن يَشَآءُ
مِنْ عِبَادِهِۦ ۖ وَمَا كَانَ لَنَآ أَن نَّأْتِيَكُم بِسُلْطَٰنٍ إِلَّا
بِإِذْنِ ٱللَّهِ ۚ وَعَلَى ٱللَّهِ فَلْيَتَوَكَّلِ ٱلْمُؤْمِنُونَ ۝١١
وَمَا لَنَآ أَلَّا نَتَوَكَّلَ عَلَى ٱللَّهِ وَقَدْ هَدَىٰنَا سُبُلَنَا ۚ
وَلَنَصْبِرَنَّ عَلَىٰ مَآ ءَاذَيْتُمُونَا ۚ وَعَلَى ٱللَّهِ فَلْيَتَوَكَّلِ
ٱلْمُتَوَكِّلُونَ ۝١٢ وَقَالَ ٱلَّذِينَ كَفَرُوا لِرُسُلِهِمْ
لَنُخْرِجَنَّكُم مِّنْ أَرْضِنَآ أَوْ لَتَعُودُنَّ فِي مِلَّتِنَا ۖ فَأَوْحَىٰٓ
إِلَيْهِمْ رَبُّهُمْ لَنُهْلِكَنَّ ٱلظَّٰلِمِينَ ۝١٣ وَلَنُسْكِنَنَّكُمُ
ٱلْأَرْضَ مِنۢ بَعْدِهِمْ ۚ ذَٰلِكَ لِمَنْ خَافَ مَقَامِي وَ
خَافَ وَعِيدِ

14. వారి తరువాత మిమ్మల్ని భూమిపై నివశింపజేస్తాము. నా సాన్నిధ్యానికి భయపడుతూ నా శిక్షకు భయపడే వ్యక్తికే ఈ బహువమానం.15. వారు తీర్పును కోరారు. బలహంకారుడైన ప్రతి సత్యవిరోధి అవమానం పాలయ్యాడు. 16. దాని తరువాత మున్ముందు అతడి కొరకు నరకం ఉంది. అక్కడ అతడికి త్రాగటానికి చీము, నెత్తురు లాంటి చెడునీరు ఇవ్వబడుతుంది. 17. అతడు దానిని బలవంతంగా గొంతులోకి దించడానికి ప్రయత్నిస్తాడు. అతికష్టంగా దించగలగుతాడు. మరణం అతన్ని అన్నీ వైపులనుండి చుట్టుముట్టి ఉంటుంది.కాని అతడు మరణించలేడు. అతని ముందు ఒక కఠినమైన శిక్ష ఉంటుంది.

وَاسْتَفْتَحُوا وَخَابَ كُلُّ جَبَّارٍ
عَنِيدٍ ﴿١٥﴾ مِّن وَرَآئِهِۦ جَهَنَّمُ وَيُسْقَىٰ مِن مَّآءٍ
صَدِيدٍ ﴿١٦﴾ يَتَجَرَّعُهُۥ وَلَا يَكَادُ يُسِيغُهُۥ وَيَأْتِيهِ
الْمَوْتُ مِن كُلِّ مَكَانٍ وَمَا هُوَ بِمَيِّتٍ ۖ وَمِن
وَرَآئِهِۦ عَذَابٌ غَلِيظٌ ﴿١٧﴾

---

వాక్యాల వ్యాఖ్యానం:- ఓప్రవక్తా ఇది నీపై అవతరించడిన గ్రంథం అని సంబోధించబడింది. అంటే ఈ ఖుర్‌ఆన్ దైవగ్రంథాలలోకెల్లా ఉన్నతమైనది. ప్రపంచంలో గొప్ప ప్రవక్తపై అవతరించబడింది. ఈ గ్రంథం ప్రళయం వరకు రాబోయే మానవుల జిన్నుల కొరకు, అవతరించబడింది. అల్లాహ్ (త) ఇలా అదేశించాడు ''ఓ ప్రవక్తా! మేము నిన్ను ప్రవక్తగా ఈగ్రంథం ప్రసాధించి పంపించాము. నువ్వు ప్రజలను తిరస్కారం, విగ్రహారాధన, అంధకారం, మార్గభ్రష్టత్వం నుండి తీసి మార్గ దర్శకత్వం ఇస్లాము, ఏకత్వం, వెలుగువైపు తీసుకురావాలని. అదేవిధంగా ఇంకో చోటకూడా అల్లాహ్ ఇలా ఆదేశించాడు (అల్ హదీద్-9), (అల్ బఖరహ్-257)

అల్లాహ్ విశ్వాసుల మిత్రుడు, ఆయన వారిని చీకట్ల నుండి వెలుగులోనికి తీసుకువస్తాడు. అంటే ప్రవక్తబాధ్యత మార్గదర్వకత్వం చేయడమే. ఒక వేళ ఎవరైనా దాన్నిస్వీకరిస్తే అది కేవలం అల్లాహ్ ప్రసాదించిన భాగ్యం మాత్రమే. ఎందుకంటే అసలు మార్గదర్శకుడు అల్లాహ్‌యే. అల్లాహ్ ఋజు మార్గభాగ్యం ప్రసాధించకపోతే ప్రవక్త (స) ఎంతబోధించినా, ఎంత నచ్చచెప్పినా, ప్రజలు రుజుమార్గాన్ని అవలంభించడానికి సిద్ధంకారు. దీనికి సంబంధించిన ఎన్నో ఉదాహరణలు గతించిన ప్రవక్తలలో ఉన్నాయి. స్వయంగా ప్రవక్త (స) ఎంత ప్రయత్నించినా తన పిన తండ్రి అబూతాలిబ్‌ని విశ్వాసునిగామార్చలేకపోయారు.

కృతజ్ఞత మరియు సహనం ఎంతో మంచి సుగుణాలు. 6. ఈవాక్యంలో మేము నీపై చేసిన అనుగ్రహాలను గుర్తుచేసుకోమని, మా పట్ల కృతజ్ఞతా భావంతో మెలగమని అల్లాహ్ (త) యూసా(అ) బోధించటం జరిగింది. అల్లాహ్ (త) దీని తరువాత వాక్యంలో కృతజ్ఞత చూపితే ఇంకా ప్రసాదిస్తానని కృతఘ్నత చూపితే కఠినంగా శిక్షిస్తానని హెచ్చరించాడు. సహనం అంటే ఆపదల్లో, కష్టాల్లో స్థిరంగా ఉండటం. కృతజ్ఞత అంటే అల్లాహ్ ప్రసాదించబడిన అనుగ్రహాలను మంచి కార్యాల్లో ఉపయోగించాలి. అసహనం, కృతఘ్నతకు దూరంగా ఉండాలి. ప్రసాదించిన అనుగ్రహాలను గుర్తుంచాలి. మంచి మార్గంలో వినియోగించాలి. వాటిని పరిరక్షించాలి. ఇటువంటి జాతి అయినా వ్యక్తి అయినా ఇంకా అధిక అనుగ్రహాలకు అర్హత పొందుతారు. ఇలా చేయని వ్యక్తి అయినా జాతి అయినా కఠిన శిక్షకు గురవుతారు. దీనికి ఒక మంచి ఉదా॥ ఇవ్వగలం.

ముగీరా (ర) ఇలా ఉలేఖిస్తున్నారు. ''ప్రవక్త (స) అధికంగా నమాజు చేసేవారు దాని వల్ల అతని పాదాలు వాచిపోయేవి. ప్రవక్త (స)తో ఇలా ప్రశ్నించబడింది ''ఓప్రవక్తా! మీ భూత, భవిష్యత్ కాలాల పాపాలన్ని క్షమించబడ్డాయి. మరిమీరెందుకు ఇంత అధికంగా నమాజ్‌చేస్తున్నారు''. అప్పుడు ప్రవక్త (స) ఇలా వివరించారు. నేను అల్లాహ్ పట్ల కృతజ్ఞతా పూర్వకంగా మెలిగే దాసున్ని కాకూడదా? (బుఖారీ) అబుసయీద్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. ఎవరుమానవునికి కృతజ్ఞతులు తెలుపలేరో అలాంటివారు అల్లాహ్ (త) కుకూడా కృతజ్ఞతలు తెలుపలేరు''. (తిర్‌మిజి)

**కృతఘ్నత వల్ల స్త్రీలు నరకం పాలౌతారు :** అబ్నే అబ్బాస్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. నాకు నరకం చూపించడం జరిగింది. అందులో స్త్రీలు అధిక సంఖ్యలో ఉన్నారు వారు కృతఘ్నత చూపేవారు. సహాబా ఇలా ప్రశ్నించారు. వారు అల్లాహ్‌ను తిరస్కరించేవారా? ప్రవక్త (స) ఇలా సమాధానమిచ్చారు. కాదు, భర్తపట్ల కృతఘ్నులుగా ప్రవర్తించేవారు. నీవు స్త్రీ పట్ల జీవితాంతం మంచిగా ప్రవర్తించినా నీ నుండి ఏదైనా చెడుకలిగితే వెంటనే నువ్వు నన్ను ఏమాత్రం సుఖపెట్టలేదు అని అనేస్తుంది. (బుఖారీ)

10-తమ జాతులు దైవగ్రంథాలను, సత్యసందేశాలను తిరస్కరించడంపై ప్రవక్తలు ఆశ్చర్యం వ్యక్తం చేసేవారు ఎందుకంటే వారు అల్లాహ్‌ను, దైవగ్రంథాలను, దైవదౌత్యాన్ని అనుమానించేవారు. అయితే భూమ్యాకాశాలు, ఈసృష్టిలో ఉన్న సమస్తమూ అల్లాహ్‌యే సృష్టికర్త అని, ప్రభువని, ఆరాధ్యుడని, చాటిచెబుతున్నాయి. ఆయనే మమ్మల్ని దైవప్రవక్తలుగా మీ వద్దకు పంపాడనీ, మమ్మల్ని విశ్వసించమని మిమ్మల్ని ఆదేశించాడని, మీరు అల్లాహ్‌ను, మమ్మల్ని విశ్వసిస్తే ఆయన మీ పాపాలను క్షమిస్తాడని, ఇహపరలోకాల్లో మీకు సాఫల్యం ప్రసాధిస్తాడని బోధించారు. మీరు మా వంటి వారే అని అన్న పానీయాల్లో, జీవనంలో మాకు సమానంగా ఉన్నారని మీకు మాకు ఎలాంటి బేధం లేదని తిరస్కారులు ప్రవక్తలను తిరస్కరించేవారు. మీరు కేవలం మా తాతముత్తాల ఆరాధ్యదైవాలనుండి మమ్మల్ని ఆపుతున్నారని , అయితే మీరు స్పష్టమైన నిదర్శన ఏదైనా తెస్తేనే మేము మీ మాటను విశ్వసిస్తామని అయితే వారు కేవలం ప్రగల్భాలు పలికే వారు ప్రతిప్రవక్త ఎన్నో స్పష్టమైన సూచనలను చూపించారు. అయినా వారి జాతిని వారిని తిరస్కరించారు.

16-17లో నరక యాతనల గురించి పేర్కొన్నాడు. ఇవన్నీ ప్రవక్తలను తిరస్కరించే వారిని హింసించే, విశ్వసించని వారికొరకు ఉన్నాయి. ఇలాంటి వ రి కొరకు నరకంలో త్రాగటానికి చీములాంటి ద్రవం ఉంటుంది. అబు ఉమామహ్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు. ప్రవక్త (స) ఈ వాక్యం గురించి ఇలా ఉపదేశించారు. ఆ చీములాంటి ద్రవం అతని వద్దకు రాగానే అతను అసహ్యంతో తన ముఖాన్ని ఎత్తుతాడు. దానివల్ల అతని ముఖం మాడిపోతుంది. దాన్ని త్రాగితే అతని ప్రేగులు తెగి వెనుక భాగం నుంచి బయల్పడతాయి. (తిర్‌మిజి)

తీర్పుదినం నాటి శిక్షలు ఎంత కఠినంగా ఉంటాయంటే వాటి ముందు భూలోక శిక్షలు ఏమీకావు. ఆనాడు స్వర్గస్తులయినా, నరకస్తులయినా వారికి చావు రాదు. సూరే నిసాలో ఇలా ఆదేశించబడింది. వారి చర్మం కాలిన వెంటనే మేము వారి చర్మాన్ని మార్చివేస్తాము. (4/56). ఇంకా ఒక హదీసు ద్వారా కూడా ధృవీకరించ బడింది. ఇబ్నె ఉమర్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. స్వర్గస్తులు స్వర్గంలో, నరకస్తులు నరకంలో చేరిపోగానే చావును ఒక గొర్రెపోతు రూపంలో స్వర్గనరకాల మధ్య జబహ్ చేయబడుతుంది. అప్పుడు ఒక ప్రకటించేవాడు ఓ స్వర్గవాసులారా! ఓ నరకవాసులారా! ఇక మీకు చావు లేదు దానికి స్వర్గస్తులు సంతోషిస్తారు. నరకస్తులు విచారిస్తారు. (బుఖారీ, ముస్లిమ్).

18-34 వాక్యాల అనువాదం:-

18. తమ ప్రభువును విశ్వసించని వారి చేష్టలను తుఫాను రోజున వీచే గాలి ఎగురవేసే బూడిదతో పోల్చవచ్చు. వారు తాము చేసిన దానికి ఎటువంటి ప్రతిఫలం పొందలేరు. ఇదే మార్గభ్రష్టత్వానికి పరాకాష్ట. 19. అల్లాహ్ భూమ్యాకాశాల సృష్టిని సత్యంపై సృష్టించడాన్ని నీవు చూడలేదా? ఆయన తలుచుకుంటే మిమ్మల్ని తొలగించి మీస్థానంలో మరొక క్రొత్త సృష్టిని తీసుకురాగలడు. 20. అలా చేయటం అల్లాహ్‌కు ఏమాత్రం కష్టంకాదు. 21. వీరందరూ కలిసి అల్లాహ్ ముందు హాజరౌతారు. అప్పుడు ప్రపంచంలో బలహీనులుగా ఉన్నవారు ప్రపం చంలో పెద్దమనుషులతో ఇలా అంటారు. ''ప్రపంచంలో మేము మిమ్మల్ని అనుసరించాము. ఇప్పుడు అల్లాహ్ శిక్షనుండి మమ్మల్ని కాపాడటానికి మీరేమైనా చేగలరా?''. వారు ఇలా సమాధానమిస్తారు. ''అల్లాహ్ మాకు రుజుమార్గాన్ని ప్రసాదించి ఉంటే మేము తప్పకుండా మీకు చూపి ఉండేవారము. ఇప్పుడు మనము ఎంత మొత్తుకున్నా, ఓర్పువహించినా ఒకటే మనం సాఫల్యం పొందే మార్గం ఏదీ లేదు. 22. తీర్పు అయిపోయిన తరువాత షైతాను ఇలా అంటాడు. ''వాస్తవంగా అల్లాహ్‌చేసిన వాగ్దానాలన్ని సత్యమైనవే. నేను మీతో వాగ్దాన భంగం చేసాను నాకు మీమీద ఎటువంటి అధికారము లేదు. నేను కేవలం మిమ్మల్ని ఆహ్వానించాను. మీరు నా ఆహ్వానాన్ని స్వీకరించారు. నన్ను నిందించకండి. మిమ్మల్ని మీరే నిందించుకోండి. ఇక్కడ మీమొరలను నేను ఆలకించలేను. నా మొరలను మీరు ఆలకించలేరు. ఇంతకు ముందు దైవత్వంలో నన్ను భాగస్వామిగా నిలబెట్టటాన్ని నేను తిరస్కరిస్తున్నాను. నిస్సందేహంగా ఇలాంటి దుర్మార్గులకు వ్యధాభరితమైన శిక్ష ఉంది. 23. ప్రపంచంలో విశ్వసించి సత్కార్యాలు చేసినవారు క్రింద కాలువలు ప్రవహించే ఉద్యానవనాల్లో ప్రవేశింపబడతారు. అక్కడ వారు తమ ప్రభువు అనుమతితో శాశ్వతంగా ఉంటారు. అక్కడ వారికి పరిచయ పదం ''సలామ్''గా ఉంటుంది. 24. అల్లాహ్ పరిశుద్ధ వాక్కును ఏ వస్తువుతో పోల్చాడో మీరు గమనించటంలేదా? అది ఒక మేలు జాతివృక్షాన్ని పోలి ఉంది. దాని వేళ్ళు భూమిలో లోతుగా నాటుకుపోయింది. ఇంకా దాని కొమ్మలు ఆకాశాన్ని అంటాయి. 25. ఎల్లప్పుడూ అది తన ప్రభువు ఆజ్ఞానుసారం తన పండ్లను ఇస్తోంది. అల్లాహ్ ఇటువంటి

مَثَلُ الَّذِينَ كَفَرُوا
بِرَبِّهِمْ أَعْمَالُهُمْ كَرَمَادٍ اشْتَدَّتْ بِهِ الرِّيحُ فِي
يَوْمٍ عَاصِفٍ ۖ لَا يَقْدِرُونَ مِمَّا كَسَبُوا عَلَىٰ شَيْءٍ ۚ
ذَٰلِكَ هُوَ الضَّلَالُ الْبَعِيدُ ﴿١٨﴾ أَلَمْ تَرَ أَنَّ اللَّهَ خَلَقَ
السَّمَاوَاتِ وَالْأَرْضَ بِالْحَقِّ ۚ إِن يَشَأْ يُذْهِبْكُمْ وَ
يَأْتِ بِخَلْقٍ جَدِيدٍ ﴿١٩﴾ وَمَا ذَٰلِكَ عَلَى اللَّهِ
بِعَزِيزٍ ﴿٢٠﴾ وَبَرَزُوا لِلَّهِ جَمِيعًا فَقَالَ الضُّعَفَاءُ لِلَّذِينَ
اسْتَكْبَرُوا إِنَّا كُنَّا لَكُمْ تَبَعًا فَهَلْ أَنتُم مُّغْنُونَ
عَنَّا مِنْ عَذَابِ اللَّهِ مِن شَيْءٍ ۚ قَالُوا لَوْ هَدَانَا
اللَّهُ لَهَدَيْنَاكُمْ ۖ سَوَاءٌ عَلَيْنَا أَجَزِعْنَا أَمْ صَبَرْنَا مَا
لَنَا مِن مَّحِيصٍ ﴿٢١﴾ وَقَالَ الشَّيْطَانُ لَمَّا قُضِيَ
الْأَمْرُ إِنَّ اللَّهَ وَعَدَكُمْ وَعْدَ الْحَقِّ وَوَعَدتُّكُمْ
فَأَخْلَفْتُكُمْ ۖ وَمَا كَانَ لِيَ عَلَيْكُم مِّن سُلْطَانٍ إِلَّا
أَن دَعَوْتُكُمْ فَاسْتَجَبْتُمْ لِي ۖ فَلَا تَلُومُونِي وَلُومُوا
أَنفُسَكُم ۖ مَّا أَنَا بِمُصْرِخِكُمْ وَمَا أَنتُم بِمُصْرِخِيَّ ۖ إِنِّي
كَفَرْتُ بِمَا أَشْرَكْتُمُونِ مِن قَبْلُ ۗ إِنَّ الظَّالِمِينَ
لَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٢٢﴾ وَأُدْخِلَ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا
الصَّالِحَاتِ جَنَّاتٍ تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ
فِيهَا بِإِذْنِ رَبِّهِمْ ۖ تَحِيَّتُهُمْ فِيهَا سَلَامٌ ﴿٢٣﴾ أَلَمْ تَرَ
كَيْفَ ضَرَبَ اللَّهُ مَثَلًا كَلِمَةً طَيِّبَةً كَشَجَرَةٍ
طَيِّبَةٍ أَصْلُهَا ثَابِتٌ وَفَرْعُهَا فِي السَّمَاءِ ﴿٢٤﴾
تُؤْتِي أُكُلَهَا كُلَّ حِينٍ بِإِذْنِ رَبِّهَا ۗ وَيَضْرِبُ اللَّهُ
الْأَمْثَالَ لِلنَّاسِ لَعَلَّهُمْ يَتَذَكَّرُونَ ﴿٢٥﴾ وَمَثَلُ
كَلِمَةٍ خَبِيثَةٍ كَشَجَرَةٍ خَبِيثَةٍ اجْتُثَّتْ مِن

ఉపమానాలను ప్రజలు ఆలోచించాలని ఇస్తున్నాడు.
26.పరిశుద్ధవాక్కును ఒక చెడు జాతి చెట్టుతో పోల్చవచ్చు.
అది భూమి ఉపరితలంనుండి పీకిపారవేయబడింది. దానికి
స్థిరత్వం అనేదే లేదు. 27. అల్లాహ్ ఒక స్థిరమైన
వాక్కుద్వారా విశ్వాసులను ఇహలోకంలోనూ,
పరలోకంలోనూ, నిలకడను ప్రసాదిస్తాడు అల్లాహ్
దుర్మార్గులను మార్గ భ్రష్టులుగా చేస్తాడు. అల్లాహ్ తాను
కోరిందే చేస్తాడు. 28. అల్లాహ్ అనుగ్రహాన్ని పొంది, దానికి
బదులుగా కృతఘ్నుతను చూపిన వారిని నీవు చూడలేదా?
వారు తమజాతిని వినాశ గృహంలోకి త్రోసివేస్తారు. 29.అంటే
నరకం అందులో వారు ప్రవేసిస్తారు. అది నీచమైన నివాసస్థలం.
30. వారు ప్రజలను అల్లాహ్ మార్గం నుండి
తప్పించటానికి కొందరిని అల్లాహ్‌కు సమానులుగా
నిలబెట్టారు. ఇలా అను ''సరే సుఖాలను అనుభవించండి.
చివరకు మీరు మరలిపోయేది నరకానికే. 31. ఓ ప్రవక్తా!
విశ్వసించిన దాసులకు చెప్పు నమాజును స్థాపించండి.
మేమువారికి ప్రసాదించిన దాని నుండి బహిరంగంగా గుప్తంగా
ఖర్చుపెట్టండి క్రయ విక్రయాలు జరగటంగాని, మిత్రసాయం
పొందటం గాని సాధ్యం కాని ఆరోజురాకముందే. 32.
అల్లాహ్‌యే భూమిని, ఆకాశాలను పుట్టించాడు.
ఆకాశంనుండి నీళ్ళను కురిపించాడు. దాని ద్వారా మీ
ఆహారం కొరకు రకరకాల ఫలాలను సృష్టించాడు. తన
ఆజ్ఞానుసారం సముద్రంలో పడవను నడవాలని మీ సేవకై
మీకు లోబరచాడు. నదులను మీసేవకై ఏర్పరచాడు. 33.
నిరంతరం ప్రయాణం చేస్తూపోతున్న సూర్యచంద్రాదులను
మీ సేవకై నియమించాడు. రాత్రినీ పగలునూ మీ సేవకై
ఏర్పాడు చేసాడు. 34. మీరు కోరిన సమస్తాన్ని మీకు
ఇచ్చాడు. ఒకవేళ మీరు అల్లాహ్ అనుగ్రహాలను లెక్కించదలిస్తే
లెక్కించలేరు. నిస్సందేహంగా మానవుడు నీతిలేనివాడూ,
కృతఘ్నుడూను. వాక్యాల సంబంధం:- వెనుకటి వాక్యాల్లో
అవిశ్వాసులు, విగ్రహారాధకులు అల్లాహ్ ప్రవక్తల మార్గాన్ని
విడిచి తమ తాతముత్తాతల మార్గాన్ని అవలంభించారని
పేర్కోనడం జరిగింది. అయితే వారి తాతముత్తాతల మార్గం
సరియైనది కాదు తమపెద్దల ప్రకారం చేసిన ఆచారణలన్ని
తీర్పుదినం నాడు వృధాగా పరిగణింపబడతాయి. గాలి
ఎగరగొట్టిన బూడిదలా ఏ కార్యమైనా అల్లాహ్, ఆయన ప్రవక్త
ప్రకారం ఆచరించాలి.

فَوْقِ الْاَرْضِ مَا لَهَا مِنْ قَرَارٍ ۝٢٦ يُثَبِّتُ اللّٰهُ
الَّذِيْنَ اٰمَنُوْا بِالْقَوْلِ الثَّابِتِ فِي الْحَيٰوةِ الدُّنْيَا وَفِي
الْاٰخِرَةِ ۚ وَيُضِلُّ اللّٰهُ الظّٰلِمِيْنَ ۛ وَيَفْعَلُ اللّٰهُ مَا
يَشَآءُ ۝٢٧ اَلَمْ تَرَ اِلَى الَّذِيْنَ بَدَّلُوْا نِعْمَتَ اللّٰهِ كُفْرًا
وَّاَحَلُّوْا قَوْمَهُمْ دَارَ الْبَوَارِ ۝٢٨ جَهَنَّمَ ۚ يَصْلَوْنَهَا ۚ
وَبِئْسَ الْقَرَارُ ۝٢٩ وَجَعَلُوْا لِلّٰهِ اَنْدَادًا لِّيُضِلُّوْا عَنْ
سَبِيْلِهٖ ۚ قُلْ تَمَتَّعُوْا فَاِنَّ مَصِيْرَكُمْ اِلَى النَّارِ ۝٣٠ قُلْ
لِّعِبَادِيَ الَّذِيْنَ اٰمَنُوْا يُقِيْمُوا الصَّلٰوةَ وَيُنْفِقُوْا
مِمَّا رَزَقْنٰهُمْ سِرًّا وَّعَلَانِيَةً مِّنْ قَبْلِ اَنْ يَّاْتِيَ
يَوْمٌ لَّا بَيْعٌ فِيْهِ وَلَا خِلٰلٌ ۝٣١ اَللّٰهُ الَّذِيْ خَلَقَ
السَّمٰوٰتِ وَالْاَرْضَ وَاَنْزَلَ مِنَ السَّمَآءِ مَآءً فَاَخْرَجَ
بِهٖ مِنَ الثَّمَرٰتِ رِزْقًا لَّكُمْ ۚ وَسَخَّرَ لَكُمُ الْفُلْكَ
لِتَجْرِيَ فِي الْبَحْرِ بِاَمْرِهٖ ۚ وَسَخَّرَ لَكُمُ الْاَنْهٰرَ ۝٣٢
وَسَخَّرَ لَكُمُ الشَّمْسَ وَالْقَمَرَ دَآئِبَيْنِ ۚ وَسَخَّرَ لَكُمُ
الَّيْلَ وَالنَّهَارَ ۝٣٣ وَاٰتٰىكُمْ مِّنْ كُلِّ مَا سَاَلْتُمُوْهُ ۗ وَاِنْ
تَعُدُّوْا نِعْمَتَ اللّٰهِ لَا تُحْصُوْهَا ۗ اِنَّ الْاِنْسَانَ لَظَلُوْمٌ
كَفَّارٌ ۝٣٤

18-34 వాక్యాల వ్యాఖ్యానం:-

**అవిశ్వాసుల కార్యాల విలువ**

18- ఈవాక్యంలో అల్లాహ్ అవిశ్వాసుల కార్యాలను చెడువాక్కుతో, చెడు వృక్షంతో పోల్చడం జరిగింది. అవిశ్వాసులు సృష్టితాలను పూజిస్తారు అల్లాహ్ ప్రవక్తలను తిరస్కరిస్తారు. తీర్పుదినంనాడు వారు ఎలాంటి ఫలితాన్ని పొందరు. వారి ఆచరణలు బూడిదలా ఉంటాయి. దాన్ని గాలి ఎగరవేసుకుపోతుంది. ఇదే విధంగా వారి ఆచరణలన్నీ వృధా అవుతాయి. దీన్ని గురించి 25:23, 3:115 లలో వివరించబడింది.

(అల్‌ఫజ్‌లుల్ కబీర్)

అనస్ బిన్ మాలిక్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు. ప్రవక్త (స), ఇలా ఉపదేశించారు. ''అల్లాహ్ (త) ప్రతిఫలం విషయంలో విశ్వాసిపట్ల ఏ మాత్రం అధర్మంగా ప్రవర్తించడు. అతనికి ఉభయలోకాల్లోనూ ప్రతిఫలం లభిస్తుంది. అయితే అవిశ్వాసి చేసిన సత్కార్యాలకు ప్రతిఫలం ఇక్కడే ఇవ్వడం జరుగుతుంది. పరలోకంలో అతనికి ఎంతమాత్రం ప్రతిఫలం ఇవ్వడం జరుగదు. (ముస్లిమ్) (తైసీరుల్ ఖుర్‌ఆన్)

22-అంటే నరకంలో షైతాను ప్రసంగం పుణ్యాత్ములు స్వర్గంలో, పాపాత్ములు నరకంలో ప్రవేశించిన తరువాత నరకంలో షైతాను నరకవాసులను ఉద్దేశించి ఇలా ప్రసంగిస్తాడు ''అల్లాహ్ (త) తన ప్రవక్తల ద్వారా చేసిన వాగ్దానాలు నెరవేర్చాడు. మరి నేను నా వాగ్దానాలు నెరవేర్చలేదు నావాగ్దానాలన్ని అసత్యాలే దాన్ని గురించి 4-120 లో చూడండి. నా వాగ్దానాలకు ఎటువంటి సూచనలు, నిదర్శనాలు ఉండేవికావు. నేను మిమ్మల్ని బలవంతం చేయలేదు నేను కేవలం మిమ్మల్ని పిలిచాను మీరు నా పిలుపును స్వీకరించారు. సూచనలతో, నిదర్శనాలతో కూడిన ప్రవక్తల పిలుపును మీరు తిరస్కరించారు. తప్పంతా మీదే. మీరు అల్లాహ్ ప్రసాధించిన బుద్ధి బలాన్ని ఏమాత్రం ఉపయోగించలేదు. స్పష్టమైన సాక్షాలను మీరు తిరస్కరించారు. అసత్యాలను నమ్మారు ఇప్పుడు నేను మిమ్మల్ని కానీ, మీరు నన్నుకాని, రక్షించలేము నేను అల్లాహ్‌కు సాటిననే దాన్ని నేను తిరస్కరిస్తున్నాను. అల్లాహ్‌కు సమానంగా ఇతరులను భాగస్వాములుగానిలబెట్టటం ఘోరఅపరాధం. అల్లాహ్‌యే ఈ సృష్టికి ప్రభువు, సృష్టికర్త, పాలకుడూనూ అతనికి ఎవరు సమానులు కాగలరు?

(అహ్‌సనుల్ బయాన్)

24-26 ఈ వాక్యంలో ముఖ్యాంశాలను పేర్కొనడంజరిగింది. మనం రెండు విధాలుగా చూస్తుంటాము. ఒకటి నిలకడగా ఉంటుంది. ఇంకొకటి నిలకడగా ఉండదు. ఒకటి స్థిరంగా ఉంటుంది ఇంకొకటి స్థిరంగా ఉండదు. మొదటిది పరిశుద్ధవాక్కు, ఇది మంచిది, లాభకరమైనదీనూ.రెండవది అపరిశుద్ధవాక్కు, ఇది చెడ్డది, హానికరమైనదీను.

మొదటి ఉదా:- ఒక మంచి వృక్షంలాంటిది. దృఢంగా స్థిరంగా ఉంటుంది. దాని కొమ్మలు ఆకాశంలో వ్యాపించి ఉంటాయి. రెండవ ఉదా:- ఒక పనికి రాని చెట్టు. స్థిరంగా లేదు కొమ్మలు బలహీనంగా ఉన్నాయి. ఎలాంటి పండ్లు ఇవ్వదు పెకిలిస్తే వేళ్ళతో సహావచ్చేస్తుంది.

28- అంటే విశ్వాసులు స్థిరంగా, నిలకడగా ఉంటారు. అవిశ్వాసులు అస్థిరత్వానికి గురవుతారు వారి ప్రత్యేకత ఉభయలోకాల్లోనూ బహిర్గతమౌతుంది. విశ్వాసుల ప్రతికార్యం సరియైనదిగా ఉంటుంది. వీరి నమ్మకాలు, ఆచరణలు, పద్ధతులు, ఆధారాలు, పరిశుద్ధంగా ఉంటాయి. అవిశ్వాసుల ఏ కార్యం అయినా బలమైన పునాదులపై ఉండదు నిలకడ ఉండదు. (తర్‌జుమానుల్ ఖుర్‌ఆన్)

31–వెనుకటి వాక్యాల్లో దైవానుగ్రహాల పట్ల కృతఘ్నత చూపేవారు, ఇతరులను అల్లాహ్‌కు భాగస్వాములుగా నిలబెట్టేవారు నరకంలో ప్రవేశిస్తారని తెలియజేయమని ప్రవక్త (స) కు ఆదేశించబడింది. అదేవిధంగా ఇక్కడ విశ్వాసులను నమాజ్ స్థాపించమని, ఇంకా మేము ఇచ్చిన దాంట్లో నుంచి రహస్యంగానూ, బహిరంగంగాను, ఖర్చుచేయమని, బంధువులను, ఇతరులను ఆదుకోమని, పరిహారం స్వీకరించబడని, స్నేహం, పనికిరాని, సిఫారసు చెల్లనేరని ఆదినం రాకముందు వీటిని ఆచరించమని ఆదేశించబడింది. (తైసీరు ర్రహ్మాన్)

---

**35–52 వాక్యాల అనువాదం:**

35. అప్పుడు ఇబ్రాహీం ఇలా ప్రార్థించాడు ''ప్రభూ! ఈనగరాన్ని శాంతినిలయంగా చెయ్యి. నన్నూ, నా సంతానాన్ని విగ్రహారాధన నుండి కాపాడు. 36. ప్రభూ! ఈ విగ్రహాలు చాలా మందిని మార్గం తప్పించాయి. నా విధానంపై నడిచేవాడు ఎవరైనా నాకు వ్యతిరేకంగా అనుసరిస్తే నిస్సందేహంగా నీవు క్షమించేవాడవు కరుణామయుడవు. 37. ప్రభూ! నేను నా సంతానాన్ని బంజరు ప్రదేశంలో నీ పవిత్ర గృహం వద్ద స్థిరపరిచాను. మా ప్రభూ! ఇక్కడ వారు నమాజ్‌ను స్థాపించాలని, నీవు ప్రజల హృదయములను వారి వైపు మొగ్గేలా చెయ్యి. వారికి పండ్లు ఆహారంగా ప్రసాదించు. వారు కృతజ్ఞులయ్యేందుకు. 38. ఓ మా ప్రభూ! నీవే మేము దాచేవీ, బహిరంగపరిచేవీ, తెలిసినవాడవు. ''నిస్సందేహంగా అల్లాహ్‌కు భూమ్యాకాశాల్లో గుప్తంగా ఉన్నది ఏదీ లేదు. 39. నాకు ఈ వృద్ధాప్యంలో ఇస్మాయీలు, ఇస్‌హాఖ్‌లను ప్రసాదించిన అల్లాహ్‌కు కృతజ్ఞతలు. నిస్సందేహంగా నా ప్రభువు ప్రార్థనను ఆలకించేవాడు. 40. నా ప్రభూ! నన్నూ నా సంతానాన్ని నమాజ్ స్థాపించేవారుగా చెయ్యి. మా ప్రభూ! నా ప్రార్థనను స్వీకరించు. 41. మా ప్రభూ! నా తల్లిదండ్రులను, విశ్వాసులను తీర్పుదినం నాడు క్షమించు. 42. ఈ దుర్మార్గులు చేస్తున్న వాటిని అల్లాహ్ పట్టించుకోవటంలేదని నీవు భావించకు అల్లాహ్‌వారి విషయాన్ని విచ్చుకున్నా నేత్రాలు విచ్చుకున్నట్లే ఉండిపోయే దినానికి వాయిదా వేస్తున్నాడు 43. వారు తలపైకెత్తి పారిపోతూ ఉంటారు. పైనే వారిదృష్టి నిలిచిఉంటుంది. వారు శూన్యహృదయులై ఉంటారు. 44. ప్రవక్తా! శిక్షవచ్చి పట్టుకునే రోజును గురించి నీవు వారిని భయపెట్టు. అప్పుడు ఈ దుర్మార్గులు ''మా ప్రభూ! మాకు మరికొంత వ్యవధి ఇవ్వు. మేము నీ సందేశాన్ని స్వీకరిస్తాము. ప్రవక్తలను అనుసరిస్తాము'' అని అంటారు. క్షీణ దశ మాకు ఏనాటికీ రాదు అని ఇంతకు ముందు ప్రమాణాలు చేసిన వారు మీరే

وَاِذْ قَالَ اِبْرٰهِيْمُ رَبِّ اجْعَلْ هٰذَا الْبَلَدَ
اٰمِنًا وَّاجْنُبْنِيْ وَبَنِيَّ اَنْ نَّعْبُدَ الْاَصْنَامَ ۝ رَبِّ
اِنَّهُنَّ اَضْلَلْنَ كَثِيْرًا مِّنَ النَّاسِ ۚ فَمَنْ تَبِعَنِيْ
فَاِنَّهٗ مِنِّيْ ۚ وَمَنْ عَصَانِيْ فَاِنَّكَ غَفُوْرٌ رَّحِيْمٌ ۝
رَبَّنَآ اِنِّيْٓ اَسْكَنْتُ مِنْ ذُرِّيَّتِيْ بِوَادٍ غَيْرِ ذِيْ
زَرْعٍ عِنْدَ بَيْتِكَ الْمُحَرَّمِ ۙ رَبَّنَا لِيُقِيْمُوا الصَّلٰوةَ
فَاجْعَلْ اَفْـِٕدَةً مِّنَ النَّاسِ تَهْوِيْٓ اِلَيْهِمْ وَارْزُقْهُمْ
مِّنَ الثَّمَرٰتِ لَعَلَّهُمْ يَشْكُرُوْنَ ۝ رَبَّنَآ اِنَّكَ تَعْلَمُ مَا
نُخْفِيْ وَمَا نُعْلِنُ ۗ وَمَا يَخْفٰى عَلَى اللّٰهِ مِنْ شَيْءٍ
فِي الْاَرْضِ وَلَا فِي السَّمَاۤءِ ۝ اَلْحَمْدُ لِلّٰهِ الَّذِيْ
وَهَبَ لِيْ عَلَى الْكِبَرِ اِسْمٰعِيْلَ وَاِسْحٰقَ ۗ اِنَّ رَبِّيْ
لَسَمِيْعُ الدُّعَاۤءِ ۝ رَبِّ اجْعَلْنِيْ مُقِيْمَ الصَّلٰوةِ وَمِنْ
ذُرِّيَّتِيْ ۖ رَبَّنَا وَتَقَبَّلْ دُعَاۤءِ ۝ رَبَّنَا اغْفِرْ لِيْ وَ
لِوَالِدَيَّ وَلِلْمُؤْمِنِيْنَ يَوْمَ يَقُوْمُ الْحِسَابُ ۝ وَلَا
تَحْسَبَنَّ اللّٰهَ غَافِلًا عَمَّا يَعْمَلُ الظّٰلِمُوْنَ ۗ اِنَّمَا
يُؤَخِّرُهُمْ لِيَوْمٍ تَشْخَصُ فِيْهِ الْاَبْصَارُ ۝ مُهْطِعِيْنَ
مُقْنِعِيْ رُءُوْسِهِمْ لَا يَرْتَدُّ اِلَيْهِمْ طَرْفُهُمْ ۚ وَ
اَفْـِٕدَتُهُمْ هَوَاۤءٌ ۝ وَاَنْذِرِ النَّاسَ يَوْمَ يَأْتِيْهِمُ
الْعَذَابُ فَيَقُوْلُ الَّذِيْنَ ظَلَمُوْا رَبَّنَآ اَخِّرْنَآ اِلٰٓى اَجَلٍ
قَرِيْبٍ ۙ نُّجِبْ دَعْوَتَكَ وَنَتَّبِعِ الرُّسُلَ ۗ اَوَلَمْ تَكُوْنُوْٓا
اَقْسَمْتُمْ مِّنْ قَبْلُ مَا لَكُمْ مِّنْ زَوَالٍ ۝ وَّسَكَنْتُمْ فِيْ

కదా? 45. వాస్తవానికి తమకు తాము అన్యాయం చేసుకున్న జాతుల పట్టణాలలో మీరు నివసించారు. మేము వారిపట్ల ఎలా వ్యవహరించాము అనేది కూడా మీరు చూసారు. మీ కొరకు ఎన్నో ఉపమానాలను ఇచ్చి బోధించాము. 46. వారు భయంకరమైన కుట్రలు పన్నారు. అయితే అల్లాహ్ వారి కుట్రలను భగ్నం చేశాడు. యదార్థం ఏమిటంటే వారి కుట్రలు కొండలను సైతం కదిలించేటంతటి భయంకరంగా ఉండేవి. 47. ప్రవక్తా! అల్లాహ్ తన ప్రవక్తలకు చేసిన వాగ్దానాలకు భిన్నంగా వ్యవహరిస్తాడని ఎంతమాత్రం సందేహించకు. నిస్సందేహంగా అల్లాహ్ శక్తి సామర్థ్యాలు కలవాడు. ప్రతీకారం తీర్చుకోగలవాడు. 48. భూమ్యాకాశాలను మార్చటం జరిగే రోజును గురించి నీవు వారిని భయపెట్టు. అద్వితీయుడూ, ఒక్కడూ అయిన అల్లాహ్ ముందు అందరూ హాజరౌతారు. 49. ఆరోజు నీవు దోషులను బేడీలతో బంధించబడి ఉండటం చూస్తావు. 50. వారు తారు వస్త్రాలను ధరించి ఉంటారు. అగ్ని జ్వాలలు వారి ముఖాలను క్రమ్ముకొని ఉంటాయి. 51. అల్లాహ్ ప్రతి వ్యక్తికి అతను చేసిన దానికి ప్రతిఫలం ఇచ్చేందుకు, లెక్కతీసుకోవటం అల్లాహ్‌కు ఎంతోసేపు పట్టదు. 52. సర్వమానవులకు ఇదొక సందేశం. కేవలం ఆయనే ఒకే ఒక్క ఆరాధ్యుడు అనే విషయాన్నితెలుసుకోవాలని 52. సర్వమానవుల కొరకు ఇదొక సందేశం. దీని ద్వారా వారు హెచ్చరించబడాలని, కేవలం ఆయన ఒక్కడే ఆరాధ్యుడనే విషయాన్ని వారు తెలుసుకోవాలని, ఇంకా బుద్ధిమంతులు మంచి గుణపాఠం నేర్చుకోవాలని.

مَسٰكِنِ الَّذِيْنَ ظَلَمُوْٓا اَنْفُسَهُمْ وَتَبَيَّنَ لَكُمْ كَيْفَ
فَعَلْنَا بِهِمْ وَضَرَبْنَا لَكُمُ الْاَمْثَالَ ﴿٤٥﴾ وَقَدْ مَكَرُوْا
مَكْرَهُمْ وَعِنْدَ اللّٰهِ مَكْرُهُمْ ؕ وَاِنْ كَانَ مَكْرُهُمْ
لِتَزُوْلَ مِنْهُ الْجِبَالُ ﴿٤٦﴾ فَلَا تَحْسَبَنَّ اللّٰهَ مُخْلِفَ
وَعْدِهٖ رُسُلَهٗ ؕ اِنَّ اللّٰهَ عَزِيْزٌ ذُو انْتِقَامٍ ﴿٤٧﴾ يَوْمَ
تُبَدَّلُ الْاَرْضُ غَيْرَ الْاَرْضِ وَالسَّمٰوٰتُ وَبَرَزُوْا
لِلّٰهِ الْوَاحِدِ الْقَهَّارِ ﴿٤٨﴾ وَتَرَى الْمُجْرِمِيْنَ يَوْمَئِذٍ
مُّقَرَّنِيْنَ فِى الْاَصْفَادِ ﴿٤٩﴾ سَرَابِيْلُهُمْ مِّنْ قَطِرَانٍ
وَّتَغْشٰى وُجُوْهَهُمُ النَّارُ ﴿٥٠﴾ لِيَجْزِىَ اللّٰهُ كُلَّ
نَفْسٍ مَّا كَسَبَتْ ؕ اِنَّ اللّٰهَ سَرِيْعُ الْحِسَابِ ﴿٥١﴾
هٰذَا بَلٰغٌ لِّلنَّاسِ وَلِيُنْذَرُوْا بِهٖ وَلِيَعْلَمُوْٓا اَنَّمَا
هُوَ اِلٰهٌ وَّاحِدٌ وَّلِيَذَّكَّرَ اُولُوا الْاَلْبَابِ ﴿٥٢﴾ ع

---

**వాక్యాల సంబంధం:-** తౌహీద్ (ఏకత్వం) వాస్తవమని, సాటికల్పించుట అసత్యమని, అవాస్తవమని వెనుకటి వాక్యాల్లో పేర్కొనబడింది. ఏకత్వాన్ని అల్లాహ్ ఒక మహా ఫలవృక్షంలా పోల్చడం జరిగింది. దానివ్రేళ్ళు భూమిలో పాతుకొని ఉన్నాయి. దాని కొమ్మలు ఆకాశంలో వ్యాపించి ఉన్నాయి. ఇంకా సాటికల్పించటాన్ని ఒకబలహీనమైన గడ్డిపోచలా పోల్చడం జరిగింది. దాన్ని పీకి పారవేయడం చాలా సులభం. ఇప్పుడు ఈ వాక్యాల్లో ఏకత్వం ప్రచారకుడు ఇబ్రాహీమ్ (అ) గురించి పేర్కొనబడింది. అతను ఏకత్వ కేంద్రాన్ని కాబతుల్లాహ్ నిర్మించాడు. జీవితమంతా ప్రజలను అల్లాహ్ ఆరాధనవైపు ఆహ్వానిస్తూ ఉన్నాడు.

35-52 వాక్యాల వ్యాఖ్యానం:-

35. మక్కా అవిశ్వాసులకు సమాధానంగా పవిత్రమైన ఈ మక్కానగరం మొదటినుండి అల్లాహ్ ఏకత్వం కేంద్రంగా ఉండిందని, ఎవరూసాటిలేని అల్లాహ్ ఆరాధన కొరకు నిర్మించడం జరిగిందని అల్లాహ్ ఆదేశించాడు. అల్లాహ్ మిత్రులు ఇబ్రహీమ్ (అ) దీన్ని నిర్మించారు. అల్లాహ్‌కు సాటికల్పించే వారంటే విసుగు చెందేవారు. ఈయనే శాంతిభద్రతల కొరకు ప్రార్థించాడు. (2-/26) ఇంకా ఇలా ప్రార్థించాడు ''నన్ను నా సంతానాన్ని విగ్రహారాధన నుండి కాపాడు దీని ద్వారా తెలిసిందేమిటంటే అల్లాహ్‌ను ప్రార్థించేవారు తన గురించి, తన తల్లిదండ్రుల గురించి, తన సంతానం గురించి ప్రార్థించాలి.

36-విగ్రహారాధనలో మునిగి ఉన్న ఈ ప్రపంచం నుండి నేను విసుగుచెందాను. ఈ విషయాన్ని అల్లాహ్ పై వదలివేస్తున్నాను. అల్లాహ్ కోరితే వారిని శిక్షిస్తాడు లేదా క్షమిస్తాడు. ఈ సా(అ) కూడా తనజాతిపట్ల ఇదేవిధంగా ప్రార్థించారు. (మాయిదహ్, 5-118). ఈవాక్యాల్లో అవిశ్వాసుల శిక్ష గురించి, క్షమాపణ గురించి అల్లాహ్ పై వదిలివేయబడింది. ఒకసారి ప్రవక్త(స) ఈ వాక్యాలను గుర్తుచేసి ఏడుస్తూ ఓ అల్లాహ్! నా ఉమ్మత్ నా ఉమ్మత్ నా ఉమ్మత్ అన్నారు. అల్లాహ్ (త) జిబ్రయీల్ పంపికారణం తెలుసుకోమన్నాడు. జిబ్రయీల్ వచ్చి కారణం అడిగారు. ప్రవక్త (స) ఇలా సమాధానమిచ్చారు. ''నాకు ఉమ్మత్ గుర్తుకు వచ్చింది. అప్పుడు అల్లాహ్ జిబ్రాయిల్‌ని ఇలా ఆదేశించి పంపాడు. ఓప్రవక్తా! ''మేము మీ అనుచర సంఘం విషయంలో మిమ్మల్ని సంతోషపరుస్తాము. విచారానికి గురిచేయము. (అల్‌ఫజ్‌లుల్ కబీర్)

38- ఈప్రార్థన దేనికొరకో నీకు తెలుసు. భూమ్యాకాశాల్లో ఉన్న సమస్తవిషయాల వాస్తవాలు తెలిసినవాడవు. తనతోపాటు తన సంతానంగురించి కూడా ప్రార్థించారు. ధార్మికప్రచారకులు, తమ ఇంటిపై కూడా దృష్టిని ఉంచాలని అదేవిధంగా అల్లాహ్ తన ప్రవక్తను కూడా ఆదేశించారు. (అషురా 214) (అహ్‌సనుల్ బయాన్)

52- ఈ సూరాలో ఎన్నో మంచి బోధనలు, గుణపాఠాలు, ఉపదేశాలు ఉన్నాయి. ఈ వాక్యాలను అనుసరించేవారు ఉభయలోకాల్లో సాఫల్యం పొందుతారు. ఇందులో ఏకత్వానికి సంబంధించిన సాక్ష్యాధారాలు, సూచనలు, ఉన్నాయి. వీటిద్వారా అల్లాహ్ ఒక్కడే అని, అతనికి ఎవరూ సాటిలేరని స్పష్టమవుతుంది. ఖుర్ఆన్ అంతా మార్గ దర్శకత్వంతో నిండి ఉంది. ఇందులో ఎన్నో స్పష్టమైన సూచనలు ఉన్నాయి.

## సూరే అల్ హిజ్ర్

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

1. అలిఫ్ లామ్ రా. ఇవి దైవగ్రంథమైనటు వంటి స్పష్టమైన ఖుర్ఆన్‌లోని వాక్యాలు.




★ ★ ★ ★ ★